ఈనాడు
హైదరాబాద్
HMDA
సోమవారం అక్టోబరు 14, 2024



షేక్‌పేటలో రావణ దహన కార్యక్రమానికి తరలివచ్చిన జనం

దశకంఠుడి దహనం..
దశదిశలా సంబరం

దసరా వేడుకలు శనివారం నగరవ్యాప్తంగా సందడిగా జరిగాయి. పలుచోట్ల రావణ దహన కార్యక్రమాలు నిర్వహించగా.. వేలాది మంది జనం తరలివచ్చి తిలకించారు. శరన్నవరాత్రులు ముగియడంతో అమ్మవారి ప్రతిమలను నిమజ్జనం చేశారు. శోభాయాత్రలు నిర్వహించారు.



సికింద్రాబాద్‌లో బెంగాలీ మహిళల సందడి



షేక్‌పేట పోచమ్మ ఆలయం వద్ద బాణసంచా వెలుగులు





షేక్‌పేట: శోభాయాత్రలో సీతారామలక్ష్మణుల వేషధారణలో చిన్నారులు



పీపుల్స్‌ప్లాజా వద్ద దుర్గామాత విగ్రహ నిమజ్జనం



జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయంలో..





దంచి కొట్టారు.. కప్పు పట్టారు



దసరా రోజు ఉప్పల్ క్రికెట్ స్టేడియం ఉగ్రూతలూగింది. భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన టీ-20 మ్యాచ్‌లో ఇండియా పరుగుల వరద పారించింది. క్రికెట్ అభిమానులకు అటు దసరా.. ఇటు క్రికెట్ పండగ అన్నట్లు జరిగింది. భారత్ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.



స్టేడియంలో అభిమానుల సందడి

ఆత్మీయత పెంచి.. స్నేహభావం పంచి

దసరా పండగ సందర్భంగా హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన 'అలయ్ బలయ్' కార్యక్రమం సందడిగా సాగింది. పార్టీలకతీతంగా పలువురు నాయకులు హాజరయ్యారు. కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ కులవృత్తులను ప్రదర్శించారు. – న్యూస్‌టుడే, నారాయణగూడ





డప్పుకొడుతున్న తెలంగాణ, హరియాణా గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, బండారు దత్తాత్రేయ



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



గోరటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ గీతాలాపన

అల్లికలతో లంబాడీ మహిళ

చుడీదార్ వేసుకోవద్దని గొడవ.. భార్య హత్య

పొడిచి చంపిన భర్త

నాగోలు, న్యూస్‌టుడే: భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన సరూర్‌నగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా కొంజేడుకు చెందిన గుంజి వెంకటేశ్-సోనీ (32) దంపతులు.. కొత్తపేట సరస్వతీనగర్‌లో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. వెంకటేశ్ భవన నిర్మాణ మేస్త్రీగా, సోని ఇళ్లలో పని చేస్తోంది. కొంతకాలంగా భర్త.. భార్యను అనుమానిస్తుండటంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల సోనీ చుడీదార్ వేసుకోవడంతో భర్త మండిపడ్డాడు. ఆదివారం మధ్యాహ్నం ఓ ఇంట్లో పనికి వెళ్లిన భార్యను ఇంటికి తీసుకురాగా.. గొడవ జరగడంతో, ఆమె పంజాబీ డ్రెస్ చింపేశాడు. కూరగాయలు కోసే కత్తితో హత్య చేశాడు. వెంకటేశ్ చేతికి సైతం గాయాలయ్యాయి. పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. వెంకటేశ్ తన గాయాలను చూపుతూ భార్యే కత్తితో పొడుచుకొని చనిపోయిందని బుకాయించాడు. మృతురాలి వీపులో సైతం కత్తి పోట్లు ఉండటంతో, భర్త చేసిన హత్యేగా పోలీసులు నిర్ధారించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

జీహెచ్ఎంసీ మేయర్‌పై కేసు

జూబ్లీహిల్స్: నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగం ద్వారా శబ్ద కాలుష్యానికి కారణమైన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం రాత్రి 10 గంటల తరువాత బంజారాహిల్స్ ఎన్‌బీటీనగర్‌లో బతుకమ్మ ఊరేగింపులో మితిమీరిన శబ్దంతో డీజే వినియోగిస్తున్నట్లు గస్తీ పోలీసులు గుర్తించి అడ్డుకోబోయారు. జోక్యం చేసుకోవద్దని మేయర్ పోలీసులను నిలువరించారు. కానిస్టేబుల్ ఫిర్యాదుతో.. ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మురుగుకు మంగళం
చెరువులకు అందలం

- తటాకం ఎగువన వడపోసే కుంటలు
- బెంగళూరు తరహాలో అభివృద్ధి



చెరువు ఎగువన మురుగు శుద్ధి కోసం ఏర్పాటు చేసిన కుంటలు

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని చెరువులకు మహర్దశ పట్టనుంది. సహజ పద్ధతుల్లోనే మురుగుతో నిండిన చెరువులను మంచినీటి జలవనరులుగా తీర్చిదిద్దేందుకు హైడ్రా త్వరలో పనులు ప్రారంభించనుంది. బెంగళూరులో కలుషిత నీటితో కాలుష్య కాసారంలా మారిన తటాకాలు, ఆక్రమణలతో కనుమరుగైన చెరువులకు అక్కడి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కొన్నేళ్లుగా ప్రాణం పోస్తున్నాయి. ఇంజినీర్ ఉద్యోగాన్ని వదిలేసి చెరువులను కాపాడటమే లక్ష్యంగా 2017 నుంచి ఆనంద్ మల్లిగవాడ్ ఒక్కరే 35 తటాకాలకు పూర్వ వైభవం తీసుకొచ్చారు. అలాంటి పరిస్థితిని నగరంలో సాకారం చేసేందుకు హైడ్రా చర్యలు చేపట్టనుంది.

సహజ పద్ధతిలో మురుగుశుద్ధి

చెరువుల వద్ద కోట్ల రూపాయలు ఖర్చు చేసి మురుగు శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం, చుట్టూ కాలిబాటల అభివృద్ధికి రూ.కోట్లలో వెచ్చిస్తున్నారు. దుర్గం చెరువు అభివృద్ధికి ఓ కార్పొరేట్ సంస్థతో రూ.60 కోట్లకుపైగా జీహెచ్ఎంసీ ఖర్చు చేయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో.. బెంగళూరులో నామమాత్రపు ఖర్చుతో జలవనరులు మెరుగుపడుతుండటం ఆసక్తి రేకెత్తిస్తోంది.

దశలవారీగా వడపోత..

చెరువులకు వరద నీటితోపాటు, మురుగు నీటి నాలాలు ఉంటాయి. విస్తీర్ణం ఆధారంగా ఆయా చెరువులను ఆనంద్ పూర్తిగా తవ్వేవారు. పూడిక తొలగించి, క్రమపద్ధతిలో చెరువు అడుగు భాగాన్ని చదును చేసి, చుట్టూ కట్ట నిర్మించడం మొదటి దశ.

- కట్ట నిర్మాణం పూర్తయ్యాక చెరువు మధ్యలో మరో కట్ట కడతారు. ఓ వైపున వరదనీరు, మరోవైపు మురుగునీరు నిల్వ ఉండేలా ఏర్పాటు చేస్తారు. చెరువులోకి మురుగు వ్యర్థాలను తీసుకొచ్చే అన్ని పైపులైన్లను ఓ ప్రాంతంలో అనుసంధానిస్తారు. ఆ ప్రాంతం తటాకం కంటే ఎత్తులో ఉంటుంది. ఆ క్రమంలో మరో మూడు వడపోత కుంటలను నిర్మిస్తారు. మొదటి కుంటలో చెట్లు, రెండో కుంటలో పెద్ద రాళ్లు, మూడో కుంటలో కంకర, ఇసుక మిశ్రమాన్ని భారీగా ఉంచుతారు. దీంతో మురుగునీరు చెట్ల మధ్య నుంచి ప్రవహిస్తూ.. రాళ్లు, కంకర, ఇసుక, వేర్వేరు మొక్కలను దాటుకుంటూ పరిశుభ్రంగా మారుతుంది.
- అదే పద్ధతిలో మొదటి దశ కింద మాదాపూర్ సున్నం చెరువు, గగన్‌పహాడ్ అప్పా చెరువు, ప్రగతినగర్ ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్లచెరువులను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఏం చేద్దాం.. ఎలా అధిగమిద్దాం..?

- మెట్రో రెండోదశలో 2 ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లకు సవాళ్లు
- పలుచోట్ల ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు



ఈనాడు, హైదరాబాద్: మెట్రో రైలు రెండో దశలో చాంద్రాయణగుట్టలో ఒకటి, ఎల్బీనగర్‌లో మరోటి ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లు రాబోతున్నాయి. ఈ రెండుచోట్ల ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు ఉండటం పెద్ద సవాలుగా మారుతోంది. మెట్రోరైలు తొలిదశలో అమీర్‌పేట అతిపెద్ద జంక్షన్‌గా ఉంది. ఈ స్టేషన్ నిత్యం ప్రయాణికుల రాకపోకలతో కిటకిటలాడుతోంది. కారిడార్-1, 3 ఇక్కడ కలుస్తుంటాయి. ఎంజీబీఎస్‌లో మరో జంక్షన్ ఉంది. ఇక్కడ దిగి కారిడార్-1, 2లోకి మారిపోవచ్చు. పరేడ్ గ్రౌండ్ వద్ద మరో జంక్షన్ ఉంది. ఇక్కడ వేర్వేరు మార్గాలు రెండు వేర్వేరు స్టేషన్లు ఉన్నాయి. మొత్తం మూడు కారిడార్లలో మూడు ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లు నిర్మించారు. ఇదే విధంగా ప్రతిపాదిత రెండోదశలో రెండు ఉండబోతున్నాయి.

ఎల్బీనగర్‌లో... నాగోల్ నుంచి విమానాశ్రయం వెళ్లే మార్గం, ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ కారిడార్‌కు సంబంధించి ఎల్బీనగర్‌లో ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ ఉంటుంది. ఇప్పటికే ఎల్బీనగర్‌లో స్టేషన్ ఉన్నందుకు విమానాశ్రయ మార్గంలో మరో స్టేషన్‌ను నిర్మించి రెండింటికి అనుసంధానం చేసే అవకాశం ఉంది. ఇందుకోసం ఎస్కలేటర్ మాదిరి వాకలేటర్ వంటి సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ కూడలిలో ఫ్లైఓవర్, అండర్‌పాస్‌లు ఉండటంతో అధికారులు ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నారు.

గుట్టలో భారీగా..

ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు, నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వెళ్లే మార్గం చాంద్రాయణగుట్ట వద్ద కలుసుకోనున్నాయి. ఇక్కడే అమీర్‌పేట మాదిరి భారీ ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ నిర్మిస్తారు. ఇక్కడ సైతం కూడలిలో ఫ్లైఓవర్ ఉంది. మెట్రో అలైన్‌మెంట్‌కు ఇది సవాల్‌గా ఉంది. తొలిదశ మెట్రో మార్గంలో పరేడ్ గ్రౌండ్ వద్ద ఈ తరహా సవాళ్లు ఎదురయ్యాయి. అందుకోసం అక్కడ వేర్వేరు స్టేషన్లు నిర్మించి మెట్రో మార్గాలను అనుసంధానం చేశారు. రెండోదశలో ఎలా చేస్తారనేది మున్ముందు స్పష్టత రానుంది.

పండగ వేళ విషాదం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

ఆనందంగా పండగ చేసుకోవాల్సిన ఆ ఇళ్లలో విషాదం నెలకొంది. ఆ కుటుంబాలకు తీరని దుఃఖం మిగిలింది. శని, ఆదివారాల్లో నగరంలో వేర్వేరు చోట్ల జరిగిన రహదారి ప్రమాదాల్లో ఆరుగురు చనిపోయారు.

ఆదిభట్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు అదుపుతప్పి రోడ్డు పక్కన కాలువలో పడడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయలైన సంఘటన ఆదిభట్ల ఠాణా పరిధిలో జరిగింది. సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన డానీసింగ్(40), నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన పెరుమాళ్ల హరీష్ గౌడ్(28), పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రకాశ్.. ఆదిభట్ల టీసీఎస్ ఎదురుగా ఉన్న ఇళ్లలో నివాసం ఉంటున్నారు. వేర్వేరు పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ ముగ్గురూ బైక్‌పై బొంగుళూరు వైపు ఆదివారం మధ్యాహ్నం వెళ్తున్నారు. శ్రీరామ ధర్మ కాంటా సమీపంలో సర్వీస్ రోడ్డులో స్తంభాన్ని ఢీకొన్నారు. డానీ, హరీష్‌గౌడ్ అక్కడే మృతి చెందగా.. ప్రకాశ్‌కి తీవ్ర గాయాలుకాగా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎదురెదురు ద్విచక్ర వాహనాలు..

మంచాల: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ్‌పూర్ మండలం కొర్రవాణితండాకు చెందిన కొర్ర రవీందర్(38) బైక్‌పై అంబోత్‌తండాలోని బంధువుల ఇంటికి వెళ్తున్నాడు. రంగాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ వచ్చి ఢీకొంది. రవీందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఉస్మానియాకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సీఐ తెలిపారు. అతనికి 10 ఏళ్ల లోపు ముగ్గురు పిల్లలున్నారు.

రహదారి దాటుతుండగా..

మహేశ్వరం: చంపాపేట మారుతీనగర్‌కు చెందిన మనీషా(18) ఆటోమొబైల్‌షాపులో పనిచేస్తున్నాడు. దసరా సందర్భంగా తన చెల్లి మౌనికను చంపాపేట నుంచి తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో వదిలి తిరిగి బైక్‌పై వస్తున్నాడు. తుమ్మలూరు గేటు సమీపంలో వాహనం ఆగిపోగా.. పెట్రోల్ కోసం రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం మహేశ్వరం ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతిచెందాడు.

మలుపులో ప్రమాదం..



సైదాబాద్: దసరా పండగ రోజు విషాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన కారు.. ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన మలక్‌పేట ఠాణా పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సెక్టార్ ఎస్సై నవీన్ పోతుల కథనం ప్రకారం.. సైదాబాద్ రెవెన్యూ బోర్డు కాలనీ నివాసి సీహెచ్ విష్ణుకిరణ్ (28) మాసబ్‌ట్యాంక్ సమీపాన ఓ ఫార్మా సంస్థలో పనిచేస్తున్నారు. అదే సంస్థలో పని చేసే విజయవాడకు చెందిన దత్త భరద్వాజ్ దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు వసతిగృహంలో ఉంటున్నారు. శనివారం తెల్లవారుజామున ఇరువురు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. కోణార్క్ డయాగ్నోస్టిక్ వద్ద మలుపు తీసుకునే క్రమంలో దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి అతివేగం, అజాగ్రత్తగా వచ్చిన కారు.. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనం వెనక కూర్చున్న విష్ణుకిరణ్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన భరద్వాజ్‌ను చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ పరిధిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్లంబర్ దుర్మరణం



ఆదిభట్ల: తుర్కయాంజాల్ పరిధి రాగన్నగూడ సప్తగిరి కాలనీకి నర్రా శివారెడ్డి(35).. ప్లంబర్‌గా జీవనం సాగిస్తున్నాడు. శనివారం సాయంత్రం బొంగుళూరు మెట్రోసిటీలో ఉండే తన అన్న ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. బొంగుళూరు పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న డివైడర్‌ను ఢీకొని అక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆదిభట్ల ఎస్సై వెంకటేష్ తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్నిరకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు 99635 22257
అమీర్‌పేట్ డివిజన్ 80085 97633
ఎల్.బి.నగర్ డివిజన్ 90000 15736
కూకట్‌పల్లి డివిజన్ 80085 15142
క్లాసిఫైడ్స్ యాడ్స్ కొరకు : 9908016959
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008012478, 8008611167

(c) eenadu

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

తార్నాక విజయపురి కాలనీలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నవ్య భారతి కూచిపూడి నృత్యాలయం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూచిపూడి నృత్య గురువులు పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.రుద్రవరం సుధాకర్, డా.రత్నశ్రీ హాజరయ్యారు. నవ్యశ్రీసాయిలక్ష్మి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.

– న్యూస్‌టుడే, లాలాపేట



సికింద్రాబాద్

•సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

కంఠాభరణం అందజేత

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: న్యూబోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం దసరా పండగ సందర్భంగా పలువురు భక్తులు విరాళాలను సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. యుగంధర్‌రెడ్డి, శైలజ, శృతి, అజిత్, ప్రవీణ్‌కుమార్, సంధ్యారాణిలు 750గ్రాముల వెండితో ప్రత్యేకంగా తయారుచేయించిన కంఠాభరణాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సమక్షంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.


కమిటీ ప్రతినిధులకు కంఠాభరణాన్ని అందజేస్తున్న భక్తులు


అమీర్‌పేటలో రాజరాజేశ్వరీ అలంకారంలో..


స్వర్ణ కిరీటాలంకృత దేవీగా అమీర్‌పేట కనకదుర్గమ్మ


సనత్‌నగర్ మల్లికార్జున ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకారం


సికింద్రాబాద్‌లో జైభవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..


జీకేగూడ దాసారం బస్తీ దేవాలయంలో


మధురానగర్ కాలనీలో కలశాలతో ప్రదక్షిణలు


బేగంపేట కట్టమైసమ్మ ఆలయాన్ని సందర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహ


కట్టమైసమ్మ మహాలక్ష్మీ ఆలయంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ పూజలు


రామ్‌లీలా మైదానంలో రావణ దహన కార్యక్రమానికి హాజరైన జనం


కంటోన్మెంట్ బోర్డు సీఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్ శ్రీనివాస్

అంబరాన్నంటిన దసరా సంబరాలు

కంటోన్మెంట్, అడ్డగుట్ట, సికింద్రాబాద్, సంజీవరెడ్డినగర్, అమీర్‌పేట, సనత్‌నగర్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో శనివారం దసరా సంబరాలు అంబరాన్నంటాయి. పలువురు ఉదయాన్నే ఇళ్ల వద్ద వాహన పూజలు చేసుకొని, కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్లి దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం వివిధ ప్రాంతాల్లో రావణ దహనం, జమ్మి పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలు ముగిసిన అనంతరం పాలపిట్టను దర్శించుకొని ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.● సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌లను శనివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ నారాయణన్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలను తెలిపారు. ● న్యూబోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ మైదానంలో జరిగిన జమ్మిపూజ, రావణ దహనం తదితర కార్యక్రమాలలో కంటోన్మెంట్, మేడ్చల్ ఎమ్మెల్యేలు శ్రీగణేశ్ నారాయణన్, మల్లారెడ్డిలతోపాటు ఎంఎల్ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, సామల రాఘవరెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల అమ్మవారికి పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.


దహనమవుతున్న రావణుడి బొమ్మ


బల్కంపేట ఎల్లమ్మ ఊరేగింపులో పాల్గొన్న ఈఓ బి.కృష్ణ, ఛైర్మన్ కె.సాయిబాబాగౌడ్


రామ్‌లీలా మైదానంలో శమీపూజ నిర్వహిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్


కరీంనగర్‌లోని అమ్మవారి ఆలయంలో బండి సంజయ్‌ని కలిసిన మేకల సారంగపాణి


రామ్‌లీలా మైదానంలో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి

ప్రజల సందర్శనార్థం అయోధ్య రాముడి ధనుస్సు, విల్లు



బేగంపేట, న్యూస్‌టుడే: దేశంలోని అన్ని ఆలయాలను చుట్టి వస్తున్న అయోధ్య రాముడి ధనుస్సు, విల్లు బేగంపేటలోని భూలక్ష్మీ ఆలయానికి శనివారం చేరుకుంది. ప్రజల సందర్శనార్థం వాటిని ఉంచడంతో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. 13 కిలోల వెండి, ఒక కిలో బంగారంతో భక్తుడు చల్లా శ్రీనివాస్ శాస్త్రి తయారు చేయించిన ధనుస్సు, విల్లు టీఎంసీ బ్యాంకు ఛైర్మన్ నంగనూరి చంద్రశేఖర సహకారంతో భూలక్ష్మీ ఆలయానికి చేరినట్టు ఆలయ నిర్వాహకులు విశాల్ సూదం తెలిపారు. సినీ నటుడు సుమన్, బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సత్యం తదితరులతో పాటు 1500 మంది భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రావణ దహనం, దసరా మిలాప్ కార్యక్రమాలను నిర్వహించారు.

సైకిల్‌పై వెళ్తూ.. ఆదర్శంగా నిలుస్తూ

24 కి.మీలు ప్రయాణించి విధులకు హాజరవుతున్న ట్రాఫిక్ ఎస్సై

బేగంపేట, న్యూస్‌టుడే: రోజూ రాను పోను సుమారు 24 కిలోమీటర్లు సైకిల్‌పైనే ప్రయాణిస్తూ విధులకు హాజరవుతున్న బేగంపేట ట్రాఫిక్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌ను ఆదివారం అధికారులు అభినందించారు. సుచిత్రలో ఉండే ఆనంద్ ప్రతీరోజు రాను 12కి.మీ, పోను 12 కిలోమీటర్లు సైకిల్‌పైనే ప్రయాణిస్తుంటారు. విషయం తెలుసుకున్న నార్త్‌జోన్ ఏసీపీ శంకర్‌రాజు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఆనంద్ సైకిల్‌పై ప్రయాణిస్తున్నప్పటికీ హెల్మెట్ ధరిస్తూ భద్రతకు ప్రాధాన్యతనిస్తున్నారని, పర్యావరణాన్ని పరిరక్షించడానికి సైకిల్‌నే తన ప్రయాణ సాధనంగా ఉపయోగిస్తున్నారని కొనియాడారు. తోటి సిబ్బంది ఆనంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.


ఆనంద్‌ను సన్మానిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన డా.కోట నీలిమ

సనత్‌నగర్, న్యూస్‌టుడే: విజయ దశమి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి డా.కోట నీలిమ కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



మేమున్నాం..మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

సికింద్రాబాద్	:	8008573368
కంటోన్మెంట్	:	8008573361
సనత్‌నగర్	:	8008573356

అడ్డగుట్ట, మారేడుపల్లి, న్యూస్‌టుడే:

? అడ్డగుట్ట ఏబీసీడీ సెక్షన్స్ తదితర ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లు గుంతలు పడి అధ్వానంగా తయారయ్యాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

– సుబ్రహ్మణ్యం, అడ్డగుట్ట

✓ గుంతలు పడిన ప్రాంతాల రహదారులను గుర్తించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

–వేణు, జీహెచ్ఎంసీ ఏఈ

? మహేంద్రహిల్స్‌లో రోడ్లపై కుక్కలు గుంపులుగా చేరి వాహనదారుల వెంట పడుతుండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. –కేఆర్‌కే మూర్తి, మహేంద్ర హిల్స్

✓ సమస్య మా దృష్టికి వచ్చింది. అధికారులతో చర్చించి పరిష్కారాన్ని కృషి చేస్తాం.

– రామకృష్ణ, బోర్డు నామినేటెడ్ సభ్యుడు

ఆచార్య కేసరి హనుమాన్ శతజయంతోత్సవాలు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ఆచార్య కేసరి హనుమాన్ శతజయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని హరియాణా భవన్‌లో చిన్మయ స్పిర్చువల్ సైన్స్ అకాడమీ, గాంధీయన్ స్కూల్ ఆధ్వర్యంలో కార్యక్రమం కనుల పండువగా జరిగింది. చిన్మయ స్పిర్చువల్ సైన్స్ అకాడమీ అధ్యక్షుడు బీపీ సింఘాల్, డైరెక్టర్ ఆచార్య సత్యమూర్తి, ప్రధాన కార్యదర్శి ఆనంద ప్రభు, ఇందిరారాణి, గానకోకిల, కన్యాకుమారి సత్సంగ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాన కోకిల బృందం ఆచార్య కేసరి హనుమాన్ జీవిత చరిత్ర ఆధారంగా ప్రదర్శించిన బుర్రకథ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆచార్య కేసరి హనుమాన్ రాసి గానం చేసిన కొన్ని పాటలను గాంధీయాన్ స్కూల్ విద్యార్థులు పాడారు. అమెరికాలో తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి పదేళ్ల క్రితం కేసరి సత్సంగం మొదలు పెట్టానని చిన్మయ చిన్న కుమార్తె ప్రశాంతలక్ష్మి తెలిపారు. ఐఎఫ్ఎస్ రిటైర్డ్ అధికారి శ్రీరామ ప్రసాద్ ఆచార్య కేసరి హనుమాన్ సేవలను వివరించారు. సత్సంగ్ సభ్యులకు ధ్రువపత్రాలు అందజేసి సన్మానించారు.


ధ్రువపత్రాలతో అతిథులు, సత్సంగ్ సభ్యులు

‘త్రిలింగ’ లఘుచిత్రం విడుదల

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఉస్మానియా ఫిలిమ్ క్లబ్ నిర్మించిన ‘త్రిలింగ’ లఘుచిత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ విడుదల చేశారు. ఈ చిత్రంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల కష్టాలు, ఇబ్బందులను కళ్లకుకట్టినట్లు చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు ప్రణయ్‌కుమార్ తెలిపారు. ఈ చిత్రం ఆదివారం నుంచి యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

లాలాపేట: లాలాపేటలోని లోగోస్ గాస్పల్ చర్చి ఆధ్వర్యంలో న్యూబర్గ్ డయాగ్నోసిస్ సహకారంతో రొమ్ము క్యాన్సర్‌పై ఆదివారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డా.స్రవంతి గాధిరాజు హాజరై మాట్లాడారు. రొమ్ము కాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రొమ్ము క్యాన్సర్ ఆడవారిలో సాధారణంగా కనిపించే క్యాన్సర్ అన్నారు. దీన్ని మొదట్లో గుర్తిస్తే చికిత్సకు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి ఆహారాన్ని తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడంతో ప్రమాదాన్ని కొంతమేరకు తగ్గించొచ్చని తెలిపారు. డా.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మో.. ముంగీస

హడలిపోతున్న గురుద్వారా ప్రాంతవాసులు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: ఎక్కడైనా కుక్కల బెడద, కోతుల బెడద ఉంటుంది. శివారు ప్రాంతాలు, గ్రామాల్లోనైతే పాముల సమస్య ఎదుర్కొంటుంటాం. కాని దానికి భిన్నంగా అమీర్‌పేటలోని గురుద్వారా ప్రాంతవాసులు ముంగీసల బెడదతో ఇబ్బంది పడుతున్నారు. ఇంట్లో ముంగీసలు కనిపించగానే హడలిపోతున్నారు. సాధారణంగా అడవులు, పొదల్లో పాములతో పోరాడే ముంగీసలు జనావాస ప్రాంతంలోకి ఎలా వచ్చాయో తెలియడం లేదని స్థానికులు వాపోతున్నారు.


ఇంట్లోని సామగ్రిపై..

చర్యలు తీసుకోవాలి..

అమీర్‌పేట గురుద్వారా ప్రాంతంలో నెల రోజుల కిందట రెండు ముంగీసలు కనిపించాయి. స్థానిక నాయకులు సర్దార్ టిల్లూభాయ్ ఇంట్లో ముంగీసలు కనిపించడంతో కుటుంబ సభ్యులు పరుగులు తీశారు. అవి ఇంట్లోని సామగ్రిని చిందరవందర చేశాయి. అప్పటి నుంచి ఆ ప్రాంతంలోని అన్ని ఇళ్లలోకి వెళుతూ నివాసితులను హడలెత్తిస్తున్నాయి. ఈ ప్రాంతంలో హాస్టళ్లు ఎక్కువగా ఉండటంతో ముంగీసలను చూసి యువతులు భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రిళ్లు గురుద్వారా ప్రాంతంలోని పలు ఇళ్లవారికి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఎప్పుడు దాడి చేస్తాయోనని భయపడుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: **(ఇవి ఆదివారం నాటివి.. కిలో రూపాయల్లో)** టమాట 51, నల్ల వంకాయ 35, పొడుగు వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 55, క్యాప్సికం 60, పచ్చకాకర 38, పందిరిబీర 45, క్యాబేజి 23, క్యారెట్ 35, దొండ 28, గుండుబీన్స్ 95, గింజ చిక్కుడు 55, గోకరకాయ 28, కీర 18, దోస 40, బీట్‌రూట్ 38, ఉల్లి 45, ఆలు 36, చామ 35, మొరంగడ్డ 23, కంద 50, గోబీ 23, సొర 15, పొట్లకాయ 18, అరటి 9, మునగ 5, మామిడి 75, ఉల్లిపొరక 85, వేరుశనగ 50, నిమ్మకాయలు(డజన్) 45, అల్లం(కొహిర్) 160, అల్లం(తెల్లది) 160, వెల్లుల్లి 320.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client Chilukuri Lakshmi Sarada, W/o. CH.V. SaiBaba, R/o. H.No. 12-11-1364, Boudha Nagar, Warasiguda, Secunderabad lost her original document bearing sale deed No. 1166 of 1966 Dt: 02-06-1966 in respect of House Bearing No.12-10-590/74/3/1/A, & No. 12-10-590/74/3/1, on Plot Nos. 30/A & 31/A in survey No. 168 admeasuring 206 Sq. Yards situated at Seetharam nagar, Warasiguda, Secunderabad Hyderabad. The general public is hereby cautioned not to deal in respect of the above said property with any third parties.

Sd/- **Mayabrahma Narasimha,** Advocate
D.No. 12-11-330/A, Warasiguda
Secunderabad-61. Ph: 98498-75912.

దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలని వినతి

సనత్‌నగర్, న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ పలువురు దళిత క్రైస్తవ సంఘం ప్రతినిధులు జాతీయ మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ జస్టిస్ కె.జి.బాలకృష్ణన్‌ను శనివారం కలిశారు. సనత్‌నగర్‌కు చెందిన సీనియర్ హైకోర్టు న్యాయవాది సి.హెచ్.సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఫాదర్ జోస్ డానియల్, విశ్రాంత అదనపు డీజీపీ కె.బాబురావు, బిషప్ వీరాజి, జి.సొలమన్, ప్రభాకర్, మధు తదితరులు దిల్లీలో జస్టిస్ కె.జి.బాలకృష్ణన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

PUBLIC NOTICE

The Public in General are hereby informed that my clients **Sri Athikem Bhoomesh** and his wife **Smt. Deepthi** R/o Sikh Village, Sec'bad entered into an Agreement of sale with Sri. Sunil Sharma S/o Radhey Shyam Sharma R/o 117, Gunrock Enclave, Secunderabad for purchase of building constructed in Plots No.3 & 4, total admeasuring 432 Sq.yds, forming part of Sy.Nos.106 & 107, situated at "SONALI CO-OP HOUSING SOCIETY LTD, Thokatta Village, Sec'bad Cantonment. My clients also paid substantial amount as advance and now contemplating to complete the sale transaction.

If anybody got any right or claim of whatsoever over the said plot may contact the under signed within Seven days from the date of this notice failing which my clients shall proceed with the sale transaction and any objection raised thereafter shall deemed to be waived.

M/s **M.GOVERDHAN REDDY, G.CHANDRASHEKAR REDDY, R.SAI RAJ REDDY, S.CHANDRAKANTH,** Advocates
Address: Plot No.6, Sri Malani Colony, Tarbund, Secunderabad-9,
Ph. No.9866118803

రైలు పట్టాల పక్కన ఒకరి దారుణ హత్య

రెజిమెంటల్‌బజార్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలోని రైలు పట్టాల పక్కన గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతదేహం కుళ్లిపోయి దుర్గంధం వస్తుండటంతో పోలీసులు గుర్తించారు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు తెలిపిన ప్రకారం.. ఆదివారం ఉదయం సికింద్రాబాద్- జేమ్స్ స్ట్రీట్ రైల్వేస్టేషన్ల మధ్య బోయిగూడ సాయిబాబా ఆలయ సమీపంలోని రైలు పట్టాల పక్కన కుళ్లిపోయిన స్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి(35) మృతదేహాన్ని రైల్వే కీమ్యాన్ గుర్తించి జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వెళ్లిన జీఆర్పీ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్సై మాజీద్, డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ సిబ్బంది పరిశీలించి ఆధారాలను సేకరించారు. మృతుడి తలపై గాయం ఉండటం, అక్కడ మద్యం బాటిళ్లు పగలగొట్టి ఉండడంతో.. తాగిన మత్తులో గుర్తుతెలియని వ్యక్తులు అతడి తలపై కొట్టి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు వివరాలు లభ్యం కాకపోవడంతో మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు. రైల్వే ఎస్పీ చందనాదీప్తి, డీఎస్పీ జావీద్‌ల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన దర్యాప్తు చేపట్టారు.


హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్సై మాజీద్‌లు


గుర్తుతెలియని మృతదేహం లభ్యం

రెజిమెంటల్‌బజార్: రైల్వేస్టేషన్ బుకింగ్ కౌంటర్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గోపాలపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సుబ్బారావు కథనం ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ బుకింగ్ కౌంటర్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి(50) అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లుగా ప్రయాణికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి పరిశీలించి ఆ వ్యక్తి అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. మృతుడి వివరాలు లభ్యం కాకపోవడంతో పోలీసులు మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8715569117 నంబరు ద్వారా సమాచారం అందించాలన్నారు.

సామాజిక అవసరాలకు చోటేది..?

ఏడాదిగా నిలిచిన ఎస్సార్‌నగర్ కమ్యూనిటీహాల్ నిర్మాణం

అమీర్‌పేట, న్యూస్‌టుడే: బస్తీలు, కాలనీల్లో ప్రజలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీహాల్ అందుబాటులో ఉంటుంది. కానీ సనత్‌నగర్ నియోజకవర్గంలోనే పెద్ద కాలనీగా, వ్యాపార, వాణిజ్య ప్రాంతాలు, విద్యాసంస్థలకు ప్రసిద్ధి చెందిన ఎస్సార్‌నగర్‌కు మాత్రం ఆ యోగం లేకుండా పోయింది. ఇది వరకు ఉన్న హౌసింగ్ బోర్డుకు చెందిన కమ్యూనిటీహాల్ శిథిలావస్థకు చేరింది. దీంతో అక్కడే మరో భవనం నిర్మించాలని కాలనీవాసులు స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన చొరవతో పాత భవనాన్ని కూల్చి ఆధునిక భవన నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఆధునిక వాణిజ్య సముదాయం, కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం అయిదేళ్ల కిందట ప్రారంభించిన పనులు నత్తనడకన సాగి ఏడాదిగా నిలిచిపోయాయి. రూ.15 కోట్లతో నిర్మిస్తున్న ఎస్సార్‌నగర్ కమ్యూనిటీహాల్ 90 శాతం పనులు పూర్తైనప్పటికీ ప్రస్తుతం నిధుల లేమితో అందుబాటులోకి రాకుండానే అలంకారప్రాయంగా మిగిలింది. గత ఏడాది ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తి చేస్తామని హౌసింగ్ బోర్డు అధికారులు హామీ ఇచ్చినా ఆచరణకు నోచుకోలేదు.


నిలిచిన ఆధునిక వాణిజ్య, సామాజిక భవన సముదాయ పనులు

నిధులు లేకపోవడంతో...

ఎస్సార్ నగర్ హౌసింగ్ బోర్డు సామాజిక భవనాన్ని డబుల్ సెల్లార్, జి+1 విధానంలో బహుళ ప్రయోజనాలు కల్పించేలా నిర్మాణాలు మొదలు పెట్టారు. మొత్తం 3184.9 చదరపు గజాల స్థలంలో భవనం నిర్మించి, ఒక్కొక్కటీ 17.022 చదరపు అడుగుల చొప్పున రెండు సెల్లార్‌లను పార్కింగ్‌కు కేటాయించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 10,160 చదరపు అడుగుల స్థలంలో మ్యారేజ్ హాల్, మొదటి అంతస్తులో 11,422 చదరపు అడుగుల్లో డైనింగ్ హాల్ కోసం కేటాయించారు. స్థానిక కాలనీవాసులకు ఉపయోగపడేలా అసోసియేషన్‌కు ఓ హాల్‌నూ కేటాయించేలా ఏర్పాట్లు చేశారు. జి+1 పద్ధతిన 90 శాతం భవనం నిర్మించినప్పటికీ మిగిలి ఉన్న ఎలక్ట్రికల్, శానిటేషన్, పెయింటింగ్ పనుల కోసం నిధులు లేకపోవడంతో పనులు నిలిపివేశారు.

మందుబాబులకు అడ్డాగా..

నిర్మాణంలో ఉన్న ఎస్సార్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో సాయంత్రం అయిందంటే మందుబాబులు తిష్ఠ వేస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని కాలనీవాసులు తెలిపారు. అయిదేళ్లుగా కమ్యూనిటీహాల్ అందుబాటులోకి రాకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్తున్నామని, లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ఫంక్షన్‌హాళ్లలో శుభకార్యాలు చేసుకోవాల్సి వస్తోందని వాపోయారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వానికి గతంలోనే లేఖ రాశామని, సంబంధిత శాఖ నుంచి నిధులు అందగానే పనులు ప్రారంభిస్తామని హౌసింగ్ బోర్డు ఈఈ కె.అంకమ్మరావు తెలిపారు.

AUCTION NOTICE

It is hereby notified that the under mentioned land/property will be sold by publication for arrears of revenue under the provisions of Section-36 of Telangana Revenue Recovery Act II of 1864 unless the defaulter or other person acting on his behalf, or claiming an interest in the land/ property tenders the full amount of the arrears of revenue, with interest and other charges, before sunset on the day 22.10.2024 to that appointed for the sale i.e., 23.10.2024.

Taluk	Secunderabad
Village	Bholakpur
Survey number	Part of T.S.No.48, 'L' Block, '102' Ward
Sub-Division	
Description of the land/property (whether Nanja, Punja or garden) and of any building on it belonging to the defaulter	(Revised estimate) 2,119.98 Sft & 550.02 Sft put together 2,670 Sft plinth area along with 61.65 Sq.yards and 15.95 sq.yards together 77.60 Sq.yards of undivided share of land in Unit No.3, Fist Floor, Building known as 'Dr. Pandit Rao Patnekar's Mythri Arcade' with the following schedule:- North: 40' Wide Road, South: 18' width passage East: Common staircase Unit No.1&2, West: Unit No.4
Estimated extent	2,670 Sft
Amount of arrears due (upset price)	Rs. 2,24,46,319/- (Two Crores Twenty Four lakhs Forty six thousand three hundred nineteen rupees only)
Upset price	Rs.1,54,86,000/- (One Crore Fifty Four Lakhs Eighty six thousands rupees only)
Name of the defaulter	Vasavi Co-op Urban Bank ltd, M.G. Road Branch
Date of sale	23-10-2024 At 11.00 AM
Place of sale	Unit No.3, Dr.Pandit Rao Patnekar Mythri Arcade, M.G. Road, Secunderabad
Terms of sale	1. A demand draft from any Nationalized bank for an amount of Rs.2,00,000/- to be drawn in the name of Tahsildar, Secunderabad and shall be presented before the undersigned authority as a condition to participate in the public auction. The Demand drafts of Rs. 2 Lakhs will be returned to unsuccessful bidders. 2. The successful bidder shall also deposit 15% of the sale amount on the date of sale and the remaining within 30 days from the date of sale failing which the 15% of sale amount shall be forfeited. 3. The defaulter is entitled to deposit the arrears of revenue namely Rs.2,24,46,319/- before the date of auction namely 22.10.2024 (before the expiry of working hours). 4. The defaulter can deposit the arrears amount one day before the date of auction till end of the working day.

Station:
Dated 30-9-2024.

Sd/- **TAHSILDAR**
SECUNDERABAD MANDAL, HYDERABAD DISTRICT

(c) eenadu

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజారులో కూరగాయల ధరలు

అల్వాల్: (ఆదివారం నాటివి.. కిలో రూ.లో) టమాట 51, వంగ 35, బెండ 40, పచ్చిమిర్చి 45, కాలిఫ్లవర్ 23, క్యాబేజీ 23, క్యారెట్ 40, దొండ 35, ఆలు 36, ఉల్లి 34, సొర 15, పొట్ల 18, బీన్స్ 95, గోరుచిక్కుడు 28, చిక్కుడు 55, దోస 40, బీర 45, కాకర 38, చామగడ్డ 57, కీర 35, క్యాప్సికం 55, బీట్‌రూట్ 28, కందగడ్డ 55, మునగ 75, ముల్లంగి 6 (ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: టమాట కిలో రూ.51, వంగ 35, బెండ 40, పచ్చిమిర్చి 45, కాకర 38, బీర 45, క్యాబేజీ 23, బీన్స్ 95, క్యారెట్ 40, దొండ 35, చిక్కుడు 55, క్యాప్సికం 60, ఆలు 36, కీర 18, దోస 40, చామగడ్డ 35, ఆరటి 9, బీట్‌రూట్ 28, సొర 15, గోకర 28.

వైభవంగా స్వామివారి కల్యాణం

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి డివిజన్ ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారికి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతినెల రెండో ఆదివారం ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



కోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: జవహర్‌నగర్ బాలాజీనగర్‌లో శ్రీకోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేందర్‌యాదవ్, శంకర్, వెంకటేష్, మీనాక్షి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణం

ఎన్ఎస్‌రావునగర్, న్యూస్‌టుడే: కుషాయిగూడలోని పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ పద్మావతివెంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శనివారం దసరా పండుగ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, జమ్మిచెట్టుకు శమీ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఈవో, ఆలయ అర్చకులు లక్ష్మణాచార్య, కె.వి.రమణాచార్య, వేణుగోపాలచార్య,శేషాచార్య, రాఘవచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కాగితం.. ఆమె చేతిలో కళారూపం

★ అంతర్జాలం సహకారంతో రాణిస్తున్న భవాని ★ స్వయం ఉపాధి బాటగా అడుగులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: కళానైపుణ్యంపై ఉన్న తృష్ణకు అంతర్జాలం తోడవడంతో ఇంటి పట్టున ఉండే మహిళలు అద్భుత రూపాలు సృష్టిస్తున్నారు. తమ మేధస్సుకు పదును పెట్టి వినూత్న కళాఖండాలు తయారుచేస్తున్నారు. ఈ కోవలోనే గౌతంనగర్ డివిజన్ పరిధిలోని దయానందనగర్‌లో నివాసం ఉంటున్న భవాని తన ఇంట్లోనే కళానైపుణ్యం ఉట్టిపడే వస్తువులను తయారు చేస్తూ కళాప్రియులకు అందుబాటులోకి తెస్తున్నారు. సృజనాత్మకత జోడించి ఎన్నో రూపాలతో బొమ్మలు, మహిళలు ధరించే ఆభరణాలు తయారు చేస్తున్నారు. దయానంద్‌నగర్ ప్రధాన మార్గంలో నివాసం ఉంటున్న భవాని ఎమ్మెస్సీ (ఐటీ) ఉత్తీర్ణత సాధించారు. www.craftgully.com వెబ్‌సైట్ ద్వారా కొంత శిక్షణ పొందారు. భర్త రాజేంద్రన్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఆయన ప్రోత్సాహంతో భవాని అనేక కళాకృతులు రూపొందిస్తున్నారు. వాటి తయారీకి కావల్సిన ముడి పదార్థాలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు.





తయారు చేసిన జుంకీలు

ఇంట్లో ఎన్నెన్నో రూపాలు..

రంగురంగుల కుల్లింగ్ కాగితాలతో తయారుచేసిన ఎన్నో రకాల బొమ్మలు, ఆభరణాలు.. గోడలపై అందంగా కనిపించే ఎన్నో రకాల చిత్రకళారూపాలు, పిల్లలను అమితంగా ఆకట్టుకుంటున్న డోరేమాన్, యాంగ్రీబర్డ్స్, పడవలు, నెమళ్లు ఇలా ఎన్నో కళాకృతులను రూపొందిస్తున్నారు. పాట్ పెయింటింగ్, ఫ్లవర్ వాజ్‌లు, వాల్‌పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, తక్కువ బరువుతో ఉండే లాంగ్ హియర్ రింగ్‌లు, జుంకీలు, టూటోన్, డబుల్‌కలర్, మల్టీకలర్ హియర్ రింగులు, ఫ్లోరల్, క్లాత్ డిజైన్లు, బ్రష్‌లు వాడకుండా ఎంబోజ్ పెయింటింగ్ వంటివి తయారు చేస్తున్నారు. ఇప్పటికే తెలుసున్న వారికి తయారు చేసి ఇస్తూ స్వయం ఉపాధి బాటగా అడుగులు వేస్తున్నారు.

నలుగురికి ఉపాధి కల్పించే దిశగా యోచన: భవాని



ఇంట్లో ఖాళీ సమయాల్లో అంతర్జాల సహాయంతో కుల్లింగ్ కాగితాలు, ఇతర పనికిరాని వస్తువులతో వీటిని తయారుచేస్తున్నా. ఈ కళను నలుగురికీ తెలియజేయాలన్న తలంపుతో దేవాలయాలు, విద్యాలయాలు, ఇతర ఆధ్యాత్మిక ప్రాంతాల్లో ప్రదర్శిస్తున్నా. ప్రస్తుతం హాబీగా చేస్తున్నా.. భవిష్యత్తులో మరికొందరికి శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి చూపుతూ పెద్దఎత్తున తయారు చేసి విక్రయాలు ప్రారంభించే ప్రణాళిక ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

డిఫెన్స్‌కాలనీ, మల్కాజిగిరి, న్యూస్‌టుడే:

? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి యాప్రాల్ కిందిబస్తి పోచమ్మ ఆలయం సమీపంలో చెత్తాచెదారం పేరుకుపోయింది. అపరిశుభ్రతతో ఇబ్బందులు పడుతున్నాం. – రమణ, కిందిబస్తి

✓ పరిశీలించి చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్‌కు తరలిస్తాం. – నాగరాజు, పారిశుద్ధ్య అధికారి

? మధుసూదన్‌నగర్‌లోని టైమ్‌కిడ్స్ స్కూల్ ఎదుట ఉన్న విద్యుత్ స్తంభం, వైర్లకు తీగమొక్కలు పాకి ప్రమాదకరంగా మారుతున్నాయి. – మల్లికార్జున్‌రావు, కాలనీవాసి.

✓ సమస్యను పరిశీలించి తీగలను తొలగిస్తాం? – నాగేశ్వరరావు, ఏఈ. ఆనంద్‌బాగ్ విద్యుత్ ఉపకేంద్రం

సంప్రదాయాల పరిరక్షణకు యువత కృషి చేయాలి

విద్యానగర్, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు సేవాభావాన్నీ యువత అలవర్చుకోవాలని బిహార్ రాష్ట్ర మాజీ చీఫ్ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కోరారు. దసరా పండగను పురస్కరించుకుని బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీలోని అహోబిల మఠంలో శనివారం జరిగిన జమ్మి పూజలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీ నృసింహస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

★ జమ్మి పూజలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పద్మ దంపతులతోపాటు కార్పొరేటర్ బి.పద్మ, మాజీ కార్పొరేటర్లు వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, కె.పద్మావతి, నేతలు పి.గోవర్ధన్‌రెడ్డి, పాండురంగయ్య, రమేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చంద్రమోహన్, రమేశ్‌నాయక్, ఆర్.రాంరెడ్డి, మల్కిరెడ్డి మల్లారెడ్డి, అచ్చిని రమేశ్‌లు కూడా పాల్గొన్నారు.

దారి ఛిద్రం.. ప్రయాణం ఆగమాగం



నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీలో రహదారులు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లు కోతకు గురై వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. యాప్రాల్ బస్టాండ్ - ఎంప్లాయిస్ కాలనీ- క్లాత్ మార్కెట్ వెళ్లే దారులు కోతకు గురయ్యాయి. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

–న్యూస్‌టుడే, డిఫెన్స్‌కాలనీ

ఫౌంటెయిన్ పెట్టారు.. నిర్వహణ మరిచారు

అల్వాల్ చౌరస్తాలో కొన్నేళ్ల క్రితం రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దానికి ముందు రూ.లక్షలు వ్యయం చేసి ఫౌంటెయిన్ ఏర్పాటు చేశారు. కొంతకాలంగా దాన్ని పట్టించుకోకపోవడంతో సామగ్రి పాడైంది. ఖర్చు చేసిన నిధులు వృథా అయ్యాయి. కాంగ్రెస్ పాలనలో అయినా తిరిగి పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.



ఉపాయం ఉంటే.. వృథా కాదు

అల్వాల్ మున్సిపల్ పరిధిలో అల్వాల్ చెరువు నుంచి పోలీస్ స్టేషన్‌కు వెళ్లే మార్గంలో పాత టైర్లకు రంగులు వేసి రోడ్డు మార్జిన్‌కు గుర్తుగా ఏర్పాటుచేశారు. జీహెచ్ఎంసీ వారి ఆలోచనను పలువురు మెచ్చుకుంటున్నారు.



చిల్లర లేదా?.. ఫోన్ పే ఉందిగా



నగదు రహిత లావాదేవీలు దేశంలో భారీగా పెరుగుతున్నాయి. 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంలో మేమూ భాగస్వాములం అవుతున్నామని గంగిరెద్దులతో జీవనం సాగించే వారు సైతం నిరూపిస్తున్నారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్‌బాగ్‌లో గంగిరెద్దుతో జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి చిల్లర లేకుంటే ఫోన్ పే ద్వారా సాయం చేయొచ్చని స్థానికులకు చెబుతున్నారు. కొంతమంది స్థానికులు ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరపడం విశేషం. –న్యూస్‌టుడే, గౌతంనగర్

'త్రిలింగ' లఘుచిత్రం విడుదల

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఉస్మానియా ఫిలిమ్ క్లబ్ నిర్మించిన 'త్రిలింగ' లఘు చిత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ విడుదల చేశారు. ఈ చిత్రంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల కష్టాలు, ఇబ్బందులను కళ్లకుకట్టినట్లు చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు ప్రణయ్‌కుమార్ తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చేలా నిర్మించిన ఈ చిత్రం ఆదివారం నుంచి యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కథ, సహ దర్శకుడిగా అశ్విని పల్లికొండ, డీఓపీగా విజయ్ తలపతి వ్యవహరించగా కిరణ్ సంగీతం అందించారు.



పోస్టర్ చూపుతున్న శంకరమ్మ. చిత్రంలో ప్రణయ్‌కుమార్, అశ్విని పల్లికొండ తదితరులు

వంశీ కూర్పు, భీంవడాయ్ పాటలు, సుశోభన్ సౌండ్ డిజైన్ చేశారు. గాయకులు ఉజ్వల, సిరి, కిరణ్‌లు పాటలు పాడారు.

భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

మల్కాజిగిరి, అల్వాల్, బొల్లారం, డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో దసరా, దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చివరిరోజు శనివారం అమ్మవారు ఆయా ఆలయాల్లో రాజరాజేశ్వరీ దేవీ అలంకరణలో పూజలు అందుకున్నారు. సామూహిక కుంకుమార్చన.. హోమం, అభిషేకం తదితర పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శమీ వృక్ష పూజ నిర్వహించారు. జమ్మి చెట్టు ఆకులతో ప్రజలు ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఆయా ప్రాంతాల్లో రావణ విగ్రహాలను దహనం చేశారు. ఆలయాల్లో ప్రతిష్ఠించిన, ప్రత్యేక మండపాల నిర్వాహకులు ఆదివారం అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు.



పాత మల్కాజిగిరిలోని ఉజ్జయిని మహంకాళి



ఆనంద్‌బాగ్‌లోని లలితాపరమేశ్వరి



తూర్పుఆనంద్‌బాగ్‌లోని కాశీవిశాలాక్షి



శృంగేరి శంకరమఠంలో రాజరాజేశ్వరి



నేరేడ్‌మెట్‌లో దహనం అవుతున్న ప్రతిమ



నేరేడ్‌మెట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



బొల్లారంలో రావణ దహనంలో స్థానికులు



సాంస్కృతిక కార్యక్రమంలో కళాకారులు

విమానాశ్రయంలో కదులుతున్న క్యాబ్‌లో మంటలు

శంషాబాద్, న్యూస్‌టుడే: నడుస్తున్న ఓ క్యాబ్‌లో మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన ఆదివారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలోని ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. అప్రమత్తమైన భద్రతాసిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం.. కె.మల్లికార్జున క్యాబ్ డ్రైవర్. తన వాహనంలో ప్రయాణించిన వారిని ఎయిర్‌పోర్ట్ పీటీబీ వద్ద వదిలేశాడు. తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా ఎయిర్‌పోర్ట్ సోలార్ పవర్ ప్రాజెక్టు వద్దకు రాగానే కారు ఇంజిన్‌లో పొగలను గమనించిన మల్లికార్జున వెంటనే వాహనాన్ని నిలిపాడు. కారులో నుంచి డ్రైవర్ దిగిన నిమిషాల్లోనే మంటలు ఎగిసిపడడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ఏఆర్ఎఫ్ఎఫ్, ట్రాఫిక్, ఆర్జీఐఏ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పద్య నాటకోత్సవాలు 14 నుంచి

గాంధీనగర్: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్య నాటకోత్సవాలను జరుపుతున్నామని నిర్వాహకులు లోకం కృష్ణయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలోభాగంగా ఈ నెల 14న ద్వారక మయసభల ఘట్టం, 15న చింతామణి భవానీశంకరుల ప్రణయ సన్నివేశం, 16న యుద్ధం తథ్యం నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు. సంబంధిత కార్యక్రమాలు ఆయా రోజుల్లో సాయంత్రం 5 గంటల నుంచి త్యాగరాయ గానసభలో ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపికచేసిన పలువురు ప్రముఖులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని వివరించారు.

బలహీనతలను జయించాలి

హబ్సిగూడ, న్యూస్‌టుడే: రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్‌లోని శ్రీరమా సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో చైతన్యదేవి జానకి పేరుతో నవరాత్రి వేడుకను వైభవంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల విశిష్టతను తెలియజేస్తూ. యువతులు అమ్మవారి రూపాలను ప్రదర్శించారు. దసరా పండుగా సారాంశం వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దూరదర్శన్ కేంద్రం డైరెక్టర్ నర్సయ్య మాట్లాడుతూ.. మన బలహీనతలను జయించే దిశగా ప్రతిఒక్కరూ అడుగులు వేయాలని కోరారు. ప్రతిభ చూపిన యువతులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ నర్సింహారెడ్డి, బ్రహ్మకుమారీస్ సంచాలిక కవిత పాల్గొన్నారు.

ఏఐఎస్‌సీసీ రాష్ట్ర కమిటీ నియామకం



నూతన కమిటీతో జాతీయ నాయకులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏర్పాటైంది. లక్డీకాపూల్‌లోని హోటల్ సాయి ప్రతాప్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు హిదాయత్ మిర్జా పాల్గొని రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ముస్తాక్ హుస్సేన్, మహిళా అధ్యక్షురాలిగా నిఘత్ ఫాతిమా అలీ వారిలో ఉన్నారు. అనంతరం హిదాయత్ మాట్లాడుతూ కౌన్సిల్ దేశంలోని షియా ముస్లిం మైనార్టీల సామాజిక న్యాయం కోసం కృషిచేస్తోందన్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ కమిటీలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ షబ్బీర్ అలీ మిర్జా, జాతీయ కన్వీనర్ సయ్యద్ హైదర్ రజా నఖ్వి, జాతీయ ఉపాధ్యక్షుడు ఆబిద్ హుస్సేన్ సయ్యద్, జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ హైదర్, జాతీయ కార్యదర్శి సయ్యద్ షకీల్ హైదర్, జాతీయ మీడియా ఇన్‌ఛార్జి అక్బర్ అలీ మిర్జా, సంయుక్త కార్యదర్శులు సయ్యద్ అహ్మద్ హుస్సేని, అక్సారీ హుస్సేన్ పాల్గొన్నారు.

మూలవిరాట్టు ప్రతిష్ఠకు శంకుస్థాపన

ఉప్పల్, హబ్సిగూడ, న్యూస్‌టుడే: చిలుకానగర్ శివాలయంలో శ్రీచిలుకేశ్వర స్వామి మూల విరాట్టు ప్రతిష్ఠకు శంకుస్థాపన కార్యక్రమం శనివారం జరిగింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శివారెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని మినీశిల్పారామంలో దసరా ఉత్సవాలను నిర్వహించారు. ఆదివారం రాగరస తరంగిణి నాట్యగురువులు ఉమామహేశ్వరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.

అలంకారప్రాయం.. దొంగలపరం

● చోరులపాలవుతున్న చేతి పంపుల భాగాలు
● విద్యుత్తు బోర్లదీ అదే పరిస్థితి

అల్వాల్, న్యూస్‌టుడే: ప్రజల నీటి అవసరాలను తీర్చిన చేతిపంపులు(బోర్లు), విద్యుత్తు బోర్లు అలంకార ప్రాయంగా మారాయి. లక్షలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన పంపులు చాలా ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్నాయి. విద్యుత్తుబోర్లది అదే పరిస్థితి. కానాజిగూడలోని కొన్ని బస్తీలు, ఓల్డ్‌అల్వాల్, మచ్చబొల్లారం, కౌకూర్, తుర్కపల్లి ప్రాంతాల్లో పలువురు వాటిని ఉపయోగిస్తున్నారు.



అల్వాల్ సర్కిల్ కార్యాలయం వెనుక ..



మచ్చబొల్లారం సెలెక్ట్‌టాకీస్ వెనుక బస్తీలో హ్యాండిల్ విరిగి..

తవ్వకాల నిలిపివేత..

మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీరు పథకం అమల్లోకి వచ్చిన నాటి నుంచి బోర్ల తవ్వకాలను సర్కిల్ పరిధిలో నిలిపివేశారు. కేవలం ఉద్యానవనాల్లో మాత్రమే ప్రస్తుతం చేతిపంపులు ఏర్పాటు చేస్తున్నారు. ఐదు సంవత్సరాల క్రితం వరకు జీహెచ్ఎంసీ అంతకు ముందు జలమండలి చేతిపంపుల నిర్వహణను చూసుకునేవి. కొన్ని నెలల పాటు ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షించింది. బోర్ల నిర్వహణ బాధ్యత నుంచి ఆ విభాగం తప్పుకోవడంతో అనంతరం పట్టించుకున్న నాథుడే లేడు. దీంతో విద్యుత్తు బోర్లు ఉన్న ప్రాంతాల్లో మోటార్లు, పైపులు దొంగలపాలవుతున్నాయి. చేతిపంపుల సామగ్రిని ఎత్తుకెళ్తున్నారు. మరికొన్ని నేలలోకి కూరుకుపోతున్నాయి. ప్రస్తుతం 20 శాతం వరకు బోర్లు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయి.

గత రికార్డుల ప్రకారం బోర్ల వివరాలు

మొత్తం చేతిపంపులు	:	350
ఉపయోగంలో ఉన్నవి	:	65
విద్యుత్తు బోర్లు	:	25
ఉపయోగంలో ఉన్నవి	:	7

నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి ఆదేశాలు లేవు: –అరుణ్, ఏఈ

చేతిపంపులు, విద్యుత్తు బోర్ల నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి ఆదేశాలు లేవు. ఐదు సంవత్సరాల నుంచి నిర్వహణ చూడటం లేదు. ఉపయోగంలో ఉన్న ప్రాంతాల్లో బస్తీ, కాలనీ వాసులే నిర్వహణ బాధ్యత చేపడుతున్నారు. రాజకీయ నేతలు వారికి ఆర్థిక సహకారం ఇస్తున్నారు. దొంగలపాలవుతున్న బోర్ల సామగ్రి అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

ఆన్‌లైన్‌లో నగదు బదిలీ పేరుతో మోసం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఏటీఎం వద్ద నగదు జమ చేయడానికి వచ్చిన ఓ యువకుడిని తనకు డబ్బులు ఇస్తే ఆన్‌లైనులో నగదు బదిలీ చేస్తానంటూ నమ్మించి మోసానికి పాల్పడిన ఘటన ఇది. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నెంబరు 12 ఎన్‌బీటీనగర్‌లో నివసించే కమల్‌నాయుడు ఎస్‌బీఐ ఏటీఎంలో డబ్బు జమ చేసేందుకు వెళ్లారు. అదే సమయంలో ఏటీఎం వద్దకు వచ్చిన ఓ వ్యక్తి తనకు నగదు అవసరమని, నోట్లు ఇస్తే తాను ఆన్‌లైనులో బదిలీ చేస్తానంటూ నమ్మించాడు. రూ.18 వేలు తీసుకొని ఆ మొత్తం బదిలీ చేసినట్లు అతనికి నకిలీ సందేశాన్ని చూపించాడు. అనంతరం అక్కడి నుంచి జారుకున్నాడు. తనకు ఎంతకీ డబ్బులు రాకపోవడంతో అనుమానించిన కమల్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu


పోస్టర్ చూపుతున్న శంకరమ్మ. చిత్రంలో ప్రణయ్‌కుమార్, అశ్విని పల్లికొండ తదితరులు

'త్రిలింగ' లఘుచిత్రం విడుదల

నారాయణగూడ: ఉస్మానియా ఫిలిమ్ క్లబ్ నిర్మించిన 'త్రిలింగ' లఘుచిత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ విడుదల చేశారు. ఈ చిత్రంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల కష్టాలు, ఇబ్బందులను కళ్లకుకట్టేలా చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు ప్రణయ్‌కుమార్ తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చేలా నిర్మించిన ఈ చిత్రం ఆదివారం నుంచి యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కథ, సహ దర్శకురాలిగా అశ్విని పల్లికొండ, డీవోపీగా విజయ్ తలపతి వ్యవహరించగా కిరణ్ సంగీతం అందించారు. వంశీ కూర్మి, భీంరెడ్డి పాటలు, సుశోభన్ సౌండ్ డిజైన్ చేశారు. గాయకులు ఉజ్వల, సిరి, కిరణ్‌లు పాటలు పాడారు.

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

విమానాశ్రయంలో నడుస్తున్న క్యాబ్‌లో మంటలు

శంషాబాద్, న్యూస్‌టుడే: నడుస్తున్న ఓ క్యాబ్‌లో మంటలు చెలరేగిన ఘటన ఆదివారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలోని ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం.. కె.మల్లికార్జున్ క్యాబ్ డ్రైవర్. తన వాహనంలో ప్రయాణించిన వారిని ఎయిర్‌పోర్ట్ పీటీబీ వద్ద వదిలేశాడు. తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా ఎయిర్‌పోర్ట్ సోలార్ పవర్ ప్రాజెక్టు వద్దకు రాగానే కారు ఇంజిన్‌లో పొగలను గమనించిన మల్లికార్జున వెంటనే వాహనాన్ని నిలిపాడు. కారులో నుంచి డ్రైవర్ దిగిన నిమిషాల్లోనే మంటలు ఎగిసిపడటంతో వాహనదారులు భయాందోళనలకు గురయ్యారు. ఎయిర్‌పోర్ట్, ట్రాఫిక్, ఆర్జీఐఏ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

శమీ పూజలు.. ఆత్మీయ ఆలింగనాలు

ముషీరాబాద్, అంబర్‌పేట పరిధిలో ఘనంగా విజయదశమి వేడుకలు


భోలక్‌పూర్‌లోని సాయిబాబా ఆలయంలో కుటుంబ సభ్యులతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో భాజపా నేతలు గౌతంరావు, పి.గోవర్ధన్‌రెడ్డి


అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


మహంకాళి ఆలయంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు


సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్‌యాదవ్‌తో భారాస నేతలు అక్లక్‌హుస్సేన్ తదితరులు


భోలక్‌పూర్ భవానీశంకరాలయంలో జమ్మిచెట్టు వద్ద పూజలు


రావణుడి బొమ్మ వద్ద బాకారం ధర్మాచరణ సమితి ప్రతినిధులు

ముషీరాబాద్, గాంధీనగర్, రాంనగర్, విద్యానగర్, అంబర్‌పేట, న్యూస్‌టుడే: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే దసరా పర్వదినాన్ని ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలోని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. పలు ప్రాంతాల్లో జమ్మి చెట్లకు ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం సంప్రదాయబద్ధంగా జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకొని.. శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఆలింగనాలు చేసుకొంటూ ఆత్మీయతనూ పంచుకున్నారు. మరోవైపు, శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాప్రతినిధులతోపాటు రాజకీయ ప్రముఖులు సైతం అమ్మవార్లను దర్శించుకున్నారు. రాత్రి వేళ పలుప్రాంతాల్లో రావణదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ★ ముషీరాబాద్‌లోని మహంకాళి ఆలయం, గౌరీ శంకరాలయం, హనుమాన్ ఆలయాల్లో శమీ పూజలను భక్తిశ్రద్ధలతో చేశారు. మహంకాళి దేవాలయం నుంచి పద్మారావునగర్‌లోని పోల్‌బాల్ హనుమాన్ ఆలయం వరకు భక్తులంతా ఊరేగింపుగా తరలివెళ్లి జమ్మి చెట్టుకు పూజలు చేసి సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ శివాలయం చౌరస్తా వద్ద కాషాయ జెండాను ఆవిష్కరించారు. ★ భోలక్‌పూర్ డివిజన్‌కు చెందిన భారాస నేత అక్లక్‌హుస్సేన్‌తోపాటు పలువురు నేతలు రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్‌యాదవ్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ★ ధర్మాచరణ సమితి అధ్యక్షుడు పాశం అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో.. బాకారం పోచమ్మ ఆలయ ప్రాంగణంలోని దేవతామూర్తులకు తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక చౌరస్తాలో కాషాయజెండా ఎగురవేశారు. ఆ తర్వాత రావణాసుర దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు.


ముషీరాబాద్ శివాలయం చౌరస్తాలో కాషాయ జెండా ఆవిష్కరణలో భక్తులు


బతుకమ్మకుంట మైసమ్మ దేవాలయంలో కార్పొరేటర్ బి.పద్మ, వెంకట్‌రెడ్డి దంపతులను సత్కరిస్తూ..


గాంధీనగర్ ఎస్సార్టీ క్వార్టర్స్‌లోని నల్లపోచమ్మ దేవాలయం వద్ద రావణ దహనం

రావణ దహనం.. పోటెత్తిన భక్తజనం


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీహెచ్. చిత్రంలో కాలేరు వెంకటేష్, కిషన్‌రెడ్డి తదితరులు




రావణాసురుడి దహనాన్ని తిలకిస్తున్న ప్రజలు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: దసరా పండగను పురస్కరించుకుని అంబర్‌పేటలో రావణ దహనం కార్యక్రమాన్ని శనివారం రాత్రి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు నగరం నలుమూలల నుంచి వేలమంది ప్రజలు తరలివచ్చారు. అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ మైదానంలో జరిగిన కార్యక్రమానికి హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి, కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మ, ఉమారాణి, మాజీ కార్పొరేటర్ పద్మావతి తదితరులు హాజరయ్యారు. అనంతరం వారంతా మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండగను జరుపుకొంటారని తెలిపారు. సమితి ప్రతినిధులు దుర్గాప్రసాద్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, శంకర్‌గౌడ్, రంగంపల్లి రాజు, మల్లికార్జున్‌గౌడ్, సుధాకర్, కిషోర్, శ్రీధర్‌గౌడ్, గిరిధర్‌గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ★ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ మైదానంలో నిర్వహించిన రావణ దహనం కార్యక్రమానికి హాజరైన వేలమంది జనం 'జై శ్రీరాం... మహంకాళికి జై' అంటూ నినదించారు. తొలుత ఆలయం నుంచి అమ్మవారిని పల్లకీలో ఊరేగింపుగా అక్కడికి తీసుకొచ్చారు. రావణ దహనం సందర్భంగా కాల్చిన బాణాసంచా ఆకాశంలో రంగులను వెదజల్లుతూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


మహంకాళి అమ్మవారిని పల్లకీలో తీసుకొస్తూ..

'అలయ్-బలయ్'కు తరలిన నేతలు


కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణిని సన్మానించిన బండారు దత్తాత్రేయ


కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌తో గీతామూర్తి

కాచిగూడ, న్యూస్‌టుడే: దసరా పండగను పురస్కరించుకుని హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన 'అలయ్-బలయ్' కార్యక్రమానికి అంబర్‌పేట నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. వారిలో భాజపా మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి, కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణి, భాజపా నేతలు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, కెంచె చంద్రశేఖర్, ఎడెల్లి అజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు. అనంతరం వారిని దత్తాత్రేయ సన్మానించారు.

విద్యానగర్, న్యూస్‌టుడే: 'అలయ్-బలయ్' వేడుకలకు బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన భాజపా నాయకులు పి.గోవర్ధన్‌రెడ్డి, అడపా చంద్రమౌళి, అచ్చిని రమేశ్, జగన్, నారన్‌దత్తు ముదిరాజ్, ఆర్.రాంరెడ్డి, జి.మల్లేష్, సురేశ్, నాయిని బుచ్చిరెడ్డి కూడా హాజరయ్యారు.



భాజపా నేతలు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, చంద్రశేఖర్, అజయ్‌కుమార్

ప్రజాప్రతినిధులు, నేతలకు శుభాకాంక్షలు

రాంనగర్, గోల్నాక, అంబర్‌పేట, కాచిగూడ, న్యూస్‌టుడే: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజాప్రతినిధులతోపాటు వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలను మర్యాదపూర్వకంగా కలిసి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువాలతోనూ సత్కరించారు. ★ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్‌ను ముషీరాబాద్ నియోజకవర్గ భాజపా నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సాయికృష్ణ యాదవ్, శేషసాయి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ★ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావును ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణాగౌడ్, నేతలు చందు పటేల్, నరేష్‌గౌడ్‌లు సన్మానించారు.


ఎంపీ కె.లక్ష్మణ్‌ను శాలువాతో సత్కరిస్తున్న సాయికృష్ణ యాదవ్ తదితరులు


మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన భారాస నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


వీహెచ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణాగౌడ్. చిత్రంలో చందుపటేల్, నరేష్‌గౌడ్


ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నేత రఘురాం

సంప్రదాయాల పరిరక్షణకు యువత కృషి చేయాలి


అహోబిల మఠంలో జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి దంపతులు

విద్యానగర్, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు సేవాభావాన్నీ యువత అలవర్చుకోవాలని బిహార్ రాష్ట్ర మాజీ చీఫ్ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కోరారు. దసరా పండగను పురస్కరించుకుని బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీలోని అహోబిల మఠంలో శనివారం జరిగిన జమ్మి పూజలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

★ జమ్మి పూజలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పద్మ దంపతులతోపాటు బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ, మాజీ కార్పొరేటర్లు వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, కె.పద్మావతి, నేతలు పి.గోవర్ధన్‌రెడ్డి, పాండురంగయ్య, రమేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చంద్రమోహన్, రమేశ్‌నాయక్, ఆర్.రాంరెడ్డి, మల్కిరెడ్డి మల్లారెడ్డి, అచ్చిని రమేశ్ కూడా పాల్గొన్నారు.

పద్య నాటకోత్సవాలు నేటి నుంచి

గాంధీనగర్: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్య నాటకోత్సవాలను జరుపుతున్నామని నిర్వాహకులు లోకం కృష్ణయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలోభాగంగా ఈ నెల 14న ద్వారక మయసభల ఘట్టం, 15న చింతామణి భవానీశంకరుల ప్రణయ సన్నివేశం, 16న యుద్ధం తథ్యం నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు. సంబంధిత కార్యక్రమాలు ఆయా రోజుల్లో సాయంత్రం 5 గంటల నుంచి త్యాగరాయ గానసభలో ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపికచేసిన పలువురు ప్రముఖులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని వివరించారు.

పూజలు ముగిసి.. నిమజ్జనాలకు తరలి

ముషీరాబాద్, నల్లకుంట, విద్యానగర్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలో వివిధచోట్ల ఏర్పాటుచేసిన మాతా మండపాల్లోని అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. చారిత్రక ముషీరాబాద్ మహంకాళి ఆలయంలోని అమ్మవారు శనివారం దుర్గాదేవిగా.. భోలక్‌పూర్ భవానీశంకరాలయంలోని అమ్మవారు భవానీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు, ప్రముఖులతోపాటు భక్తులూ తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మరోవైపు, నవరాత్రులపాటు పూజలందుకున్న అమ్మవారి విగ్రహాలను శనివారం రాత్రి నుంచే భక్తిశ్రద్ధల మధ్య నిమజ్జనానికి హుస్సేన్‌సాగర్ తీరానికి తరలించారు. నిమజ్జనాలు ఆదివారం కూడా కొనసాగాయి. ★ నల్లకుంటలోని శంకరమఠంలో శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజుల పాటు ప్రత్యేక అలంకరణల్లో దర్శనమిచ్చిన అమ్మవారిని వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.


రాజరాజేశ్వరిగా అంబర్‌పేట మహంకాళి


బతుకమ్మకుంటలోని మైసమ్మ అమ్మవారు


కామధేను రూపంలో శంకరమఠంలోని శారదాంబ


ముషీరాబాద్‌లో మాతా విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు


గంగపుత్రకాలనీలో అమ్మవారిని దర్శించుకున్న వారాసిగూడ సీఐ సైదులు, ఎస్సై సుధాకర్


బాపూనగర్‌లో భాజపా నేతలు నాగభూషణం, యాదగిరి, వెంకటస్వామిగౌడ్


కాచిగూడలో బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు, నేతలు

రోడ్లు అధ్వానం.. ప్రయాణం కష్టం


ఇళ్ల ముందు రోడ్డు దుస్థితి

నల్లకుంట, న్యూస్‌టుడే: నల్లకుంట డివిజన్‌లోని బస్తీలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలకు ద్విచక్రవాహనదారులు, పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని వారంతా కోరుతున్నారు.

ఏడాది క్రితం పైపులైన్ల ఏర్పాటు

డివిజన్ పరిధిలోని నర్సింహబస్తీలో అంతర్గత రోడ్లపై కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. న్యూనల్లకుంట ప్రధాన రహదారి నుంచి బస్తీలోకి వెళ్లే మార్గం మంచిగా ఉంటుంది. కానీ గల్లీల్లోని దారులు గుంతలమయంగా మారాయి. ఏడాది క్రితం జలమండలి విభాగం అధికారులు కొత్తగా డ్రైనేజీ పైపులైన్లు ఏర్పాటు చేశారు. అనంతరం తవ్విన చోట మరమ్మతులు చేపట్టలేదు. అప్పటి నుంచి బస్తీలో నాలుగు లేన్లు గుంతలుగా మారాయి. వర్షమొస్తే వరద నీరు వాటిల్లో నిలుస్తోంది. గుంతల వల్ల ఇళ్ల ముందు ముగ్గులు కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే గల్లీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కూడా ఉంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడా మ్యాన్‌హోళ్లు కూడా అధ్వానంగా తయారయ్యాయి. రాత్రి వేళల్లో చిన్నారులు ఆడుకుంటూ గాయపడుతున్నారని స్థానికులు తెలిపారు. సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఏడాది క్రితం తవ్విన రోడ్డుకు ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడం విచారకరమని పేర్కొన్నారు.


నర్సింహబస్తీలోని గల్లీలో మార్గం దుస్థితి

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి


బల్దియా కార్మికురాలికి చీర అందజేస్తున్న పావని

గాంధీనగర్, న్యూస్‌టుడే: రహదారులను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని గాంధీనగర్ కార్పొరేటర్ పావని అన్నారు. విజయదశమి సందర్భంగా శనివారం జవహర్‌నగర్ సామాజిక భవనంలో.. వారందరికీ నూతన దుస్తులు, చీరలు ఆమె ముఖ్య అతిథిగా అందజేసి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. వారికి మరిన్ని సదుపాయాలూ కల్పించేలా ప్రభుత్వం కూడా దృష్టిసారించాలని కోరారు. కార్యక్రమంలో భాజపా సికింద్రాబాద్ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ వినయ్ కుమార్, నేతలు రత్నసాయిచంద్, శ్రీకాంత్, ఉమేష్, సత్తిరెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

ముషీరాబాద్, గాంధీనగర్, నల్లకుంట, న్యూస్‌టుడే:

? రాంనగర్ చౌరస్తాలో నిత్యం సాయంత్రం వేళ ట్రాఫిక్ స్తంభిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలిబాటలను అక్కడి వ్యాపారులు ఆక్రమించడం సమస్యకు కారణమవుతోంది. –జయకుమార్, స్థానికుడు

✓ నివారణ చర్యలు చేపడతాం. –వీరేశం, చిక్కడపల్లి ట్రాఫిక్ సీఐ

? అశోక్‌నగర్ చౌరస్తా నుంచి వాహనదారులు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రతిరోజూ ట్రాఫిక్ జాం సమస్యతోపాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. –శ్రీలత, గాంధీనగర్

✓ ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారిస్తాం. –వీరేశం, ట్రాఫిక్ సీఐ

? డ్రైనేజీ సమస్యలతో గోల్నాక మార్కెట్ రోడ్డును తవ్వి మరమ్మతులు చేపట్టారు. అనంతరం రోడ్డుకు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టకపోవడంతో స్థానికంగా ఏర్పడిన గుంతతో రాకపోకల సమయంలో తీవ్ర అవస్థలు పడుతున్నాం. –ధర్మేందర్, గోల్నాక

✓ రోడ్డుకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటాను. –రోహిత్, జలమండలి మేనేజరు

గ్రిల్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

ముషీరాబాద్, న్యూస్‌టుడే: వీఎస్టీ జంక్షన్ సమీపంలో రోడ్డుపై వృథాగా ఉన్న గ్రిల్‌కు జీహెచ్ఎంసీ ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టింది. ఇటీవల 'మేమున్నాం.. మీకు తోడుగా'కు పాఠకుడు పంపిన సమస్యపై జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. ఇనుపగ్రిల్‌ను రోడ్డుమధ్యలో డివైడర్‌గా ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ డీఈ సన్నీ పర్యవేక్షణలో పనులు కొనసాగాయి.

గోల్నాక మార్కెట్‌లో కూరగాయల ధరలు

తిలక్‌నగర్: (ఆదివారం నాటివి.. కిలోకు రూపాయల్లో) టమాట-60, ఆలుగడ్డ-40, వంకాయ-45, దొండ-50, బెండ-70, దోస-50, క్యాబేజీ-40, కాకర-70, బీర-70, సొర-40, చామగడ్డ-50, బీట్‌రూట్-45, క్యాప్సికం-60, బీన్స్-90, చిక్కుడు-70, క్యారెట్-45, ఉల్లిగడ్డ-50, వెల్లుల్లి-350, అల్లం-80.

వేర్వేరు ఘటనల్లో రైళ్లు ఢీకొని.. ముగ్గురి మృతి

కాచిగూడ, న్యూస్‌టుడే: కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో రైళ్లు ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్‌కానిస్టేబుళ్లు లక్ష్మణాచారి, సమ్మయ్యలు తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేటకు చెందిన రాములు(75)ను శనివారం మలక్‌పేట-డబీర్‌పుర స్టేషన్ల మధ్య రైలు ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ★ ఫలక్‌నుమా పరిధిలోని ఫారూక్‌నగర్‌కు చెందిన చిరువ్యాపారి ఎం.సైదులు(33)ను ఫలక్‌నుమా-శివరాంపల్లి స్టేషన్ల మధ్య రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. ★ 55-60 ఏళ్ల మధ్య వయసు కలిగిన గుర్తుతెలియని మహిళను జామై ఉస్మానియా-ఆర్ట్స్ కాలేజీ స్టేషన్ల మధ్య రైలు ఢీకొట్టింది. దీంతో ఘటనాస్థలంలోనే ఆమె మృతి చెందింది. మృతురాలి వివరాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

(c) eenadu

ఉప్పల్
•ఉప్పల్ •మేడ్చల్

మేమున్నాం.. మీకు తోడుగా..

(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాచారం).

న్యూస్‌టుడే: మేడ్చల్, నాగారం, కాప్రా, ఘట్‌కేసర్, నాచారం

? మేడ్చల్ పట్టణం రథశాల సమీపంలో రెండుచోట్ల మ్యాన్‌హోళ్లు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. - రామారావు, మేడ్చల్.

✓ కొత్తవి ఏర్పాటు చేస్తాం. -నాగిరెడ్డి, కమిషనర్ మేడ్చల్ మున్సిపాలిటీ.

? మేడ్చల్ నుంచి కిష్టాపూర్ వెళ్లేదారి వాగు సమీపంలో కోళ్ల వ్యర్థాలు పారబోస్తున్నారు. దుర్వాసన వస్తోంది. కుక్కలు వాటిని తింటూ ఒక్కసారిగా రోడ్డుపైకి వస్తున్నాయి. -రాజు, మేడ్చల్.

✓ వ్యర్థాలు పారబోయకుండా చర్యలు తీసుకుంటాం. - నాగిరెడ్డి, కమిషనర్ మేడ్చల్.

? నాగారంపురపాలక పరిధి దుబాయ్ బిల్డింగ్ వద్ద తాగునీటి పైపు లీకేజీతో నీరు కలుషితం అవుతోంది. ప్రధాన రహదారి ఇరుపక్కల దుకాణాల ముందు నీటితో శుభ్రం చేసేందుకు నీరంతా వృథా చేస్తున్నారు. -విశ్వనాథరెడ్డి, బాలాజీనగర్ ఫేజ్-2, నాగారం

✓ లీకేజీలను అరికట్టి నీరు కలుషితం కాకుండా చూస్తాం. -నరేష్, ఏఈ, హెచ్ఎండబ్ల్యూఎస్, నాగారం

? వాసవీశివానగర్, చక్రీపురం, నాగార్జుననగర్ సరిహద్దుల్లో చెత్తడబ్బాలు పారేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - పద్మారెడ్డి, నాగార్జుననగర్

✓ చెత్తను స్వచ్ఛఆటోలకే అందజేయాలి. బయట వేస్తే చర్యలు తీసుకుంటాం. -సుదర్శన్, కాంటెక్ సూపర్‌వైజర్, జీహెచ్ఎంసీ

? గణేశ్ నిమజ్జన వేడుకల తర్వాత కాప్రా చెరువులో వ్యర్థాలు పోగుపడ్డాయి. తొలగించడం లేదు. - బాలకృష్ణ, కాప్రా

✓ బస్సుల కొద్ది వ్యర్థాలు తొలగించాం. అన్ని శాఖల సమన్వయంతో చెరువు శుద్ధికి చర్యలు తీసుకుంటాం. - డి.జగన్, డీఈ, కాప్రా సర్కిల్

? పోచారం మున్సిపాలిటీ నారపల్లి గణేష్ నగర్‌లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. - హరిక, నారపల్లి

✓ కోతుల నివారణకు చర్యలు తీసుకుంటాం. -భోయపల్లి కొండల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోచారం

? నాచారం గొల్లముత్యాలబావి కాలనీ చివర ప్రాంతం ఉన్న లక్ష్మీస్టోర్ కంపెనీ పరిసరాల్లో యువత గంజాయి, మత్తుపదార్థాలు తాగుతూ హల్‌చల్ చేస్తున్నారు. దీంతో సాయంత్రం సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నాం. -యాదమ్మ, నాచారం

✓ గస్తీని మరింత పెంచుతాం. గంజాయి గ్యాంగుల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - వెంకటయ్య, ఎస్సై, నాచారం

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన



ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని మినీ శిల్పారామంలో దసరా ఉత్సవాలను నిర్వహించారు. ఆదివారం రాగసిరి తరంగిణి నాట్యగురువు ఉమామహేశ్వరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.

పోలియోను గేలి చేసి
ప్రపంచ వేదికపై సత్తా చాటి..

యువ

దేహదారుఢ్యంలో రాణిస్తున్న సంజీవ్

అవరోధాలు అధిరోహించి అంతర్జాతీయ గుర్తింపు

న్యూస్‌టుడే, మేడ్చల్ రూరల్

కల కనడం కాదు.. దాన్ని సాధించి తీరడం కొందరికే సాధ్యమవుతుంది. పోలియో సోకిందని చింతించలేదు. తనకు అవకాశం ఉన్న అంశాల్లో పట్టు సాధించి అడుగు ముందుకు వేశారు. దేహదారుఢ్యం విభాగంలో శ్రమించి ప్రపంచంలోని పలు వేదికలపై సత్తా చాటారు.

ఇదీ నేపథ్యం: సంజీవ్ పుట్టినప్పుడు బాగానే ఉన్నా.. తొమ్మిదో ఏటా పోలియోతో కుడి కాలు వైకల్యం ఏర్పడింది. తన అంగ వైకల్యాన్ని తలచుకుని కుంగిపోకుండా చదువును కొనసాగించి.. దేహదారుఢ్యంపై ఆసక్తిని పెంచుకున్నారు. తండ్రి ప్రోత్సాహంతో జూనియర్ కళాశాల స్థాయిలోనే వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. తనలాంటి ఎంతో మందిలో మానసికంగా ధైర్యాన్ని నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

చిన్న వయస్సులోనే బాధ్యతలు: డిగ్రీ వరకు చదువు సాఫీగానే సాగినా... తన తండ్రి మృతితో కుటుంబ పోషణ బాధ్యత సంజీవ్‌పై పడింది. తల్లి, నలుగురు తమ్ముళ్లను పోషించేందుకు, చదివించేందుకు చదువును మధ్యలోనే ఆపేశారు. ఆ తర్వాత మేడ్చల్ పట్టణంలో జిమ్‌సెంటర్ (వ్యాయామశాల)ను ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతున్నారు.



జిమ్‌లో పర్సనల్ ట్రైనర్‌గా తర్ఫీదునిస్తూ...



లాస్‌వేగస్‌లో నిర్వహించిన ఐఎన్‌బీఏ పోటీల్లో మిస్టర్ ఒలంపియా టైటిల్ గెలిచిన తర్వాత జాతీయ పతాకంతో ...

అంతర్జాతీయ పోటీల్లో..: దేహదారుఢ్యంలో శ్రమించి తన బరువును క్రమంగా తగ్గించుకుని శరీరాకృతిని ఆరు పలకలుగా మార్చుకున్నారు. ఎంబీఏ పూర్తి చేశారు. ప్రస్తుతం ఫిట్‌నెస్ ట్రైనర్‌గా, ఫ్యాట్‌లాస్ కోచ్, డైటీషియన్‌గా పని చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన వద్ద సుమారు వందమంది శిక్షణ పొందుతున్నారు.

సాధించిన విజయాలు

- 2014లో నిజామాబాద్‌లో నిర్వహించిన అంతర్‌జిల్లా జూనియర్, మాస్టర్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో మిస్టర్ తెలంగాణ టైటిల్‌ను సొంతం చేసుకుని దివ్యాంగుల విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.
- 2015: ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన మిస్టర్ ఇండియా పోటీల్లో పాల్గొని పతకాన్ని సాధించారు.
- 2017: మణిపూర్‌లో మిస్టర్ ఇండియా టైటిల్ కైవసం
- 2018: బెంగళూరులో నిర్వహించిన పోటీల్లో మిస్టర్ ఇండియాగా పతకం
- 2018: ఇంటర్‌నేషనల్ నాచురల్ బాడీబిల్డింగ్ అసోసియేషన్ దక్షిణ కొరియాలో నిర్వహించిన పోటీల్లో మిస్టర్ ఆసియా పసిఫిక్‌గా నిలిచి విదేశీగడ్డపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు.
- 2019: యూఎస్‌ఏలోని లాస్‌వేగస్‌లో నిర్వహించిన ఐఎన్‌బీఏ(ఇంటర్‌నేషనల్ నాచురల్ బాడీబిల్డింగ్ అసోసియేషన్) పోటీల్లో మిస్టర్ ఒలంపియా టైటిల్ అందుకున్నారు.
- 2022: గోవాలో నిర్వహించిన అంతర్జాతీయ ఐసీఎన్ (ఐ కంప్లీట్ నేచురల్)లో టైటిల్ సాధించారు.
- 2023: అమెరికన్ కౌన్సిల్ ఆన్ ఎక్సర్‌సైజ్ సంస్థ సంజీవ్‌కు సర్టిఫైడ్ పర్సనల్ ట్రైనర్‌గా ధ్రువీకరణ పత్రం ఇచ్చింది.

లక్ష మందిని ఫిట్‌గా తయారు చేయడమే లక్ష్యం: సంజీవ్

దేహదారుఢ్యంలో అత్యున్నత పోటీల్లో పాల్గొని ఒలంపియన్‌గా నిలిచా. కల్తీ ఆహారం, సమయపాలన లేని ఆహారపు అలవాట్లతో ఎన్నో రోగాల బారిన పడుతున్నాం. మంచి ఆరోగ్యానికి వ్యాయామం చాలా అవసరం. లక్ష మందిని దృఢంగా తయారు చేయడమే నా లక్ష్యం.

కోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: జవహర్‌నగర్ బాలాజీనగర్‌లో శ్రీకోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేందర్‌యాదవ్, శంకర్, వెంకటేష్, మీనాక్షీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు

పట్టపగలే విద్యుత్తు వెలుగులు

కాప్రా, న్యూస్‌టుడే: చర్లపల్లి డివిజన్‌లోని చక్రీపురం ప్రధాన రహదారిపై పట్టపగలే విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్తు దుబారా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. చక్రీపురం, టీచర్స్ కాలనీ, సీతారాంనగర్, మారుతీనగర్‌లలో పలు వీధుల్లో కొన్నిరోజులుగా దీపాలు వెలుగుతున్నాయి.



వైభవంగా శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి కల్యాణం

ఏఎస్‌రావునగర్, న్యూస్‌టుడే: కుషాయిగూడలోని పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ పద్మావతివెంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శనివారం దసరా పండుగ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, జమ్మిచెట్టుకు శమీ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఈవో, ఆలయ అర్చకులు లక్ష్మణాచార్య, కె.వి. రమణాచార్య, వేణుగోపాలచార్య,శేషాచార్య, రాఘవచార్యులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

బలహీనతలను జయించాలి



హబ్సిగూడ, న్యూస్‌టుడే: రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్‌లోని శ్రీరమా సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రజాపితా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో చైతన్యదేవి జానకి పేరుతో నవరాత్రి వేడుకను వైభవంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల విశిష్టతను తెలియజేస్తూ. యువతులు అమ్మవారి రూపాలను ప్రదర్శించారు. దసరా పండుగా సారాంశం వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దూరదర్శన్ కేంద్రం డైరెక్టర్ నర్సయ్య మాట్లాడుతూ.. మన బలహీనతలను జయించే దిశగా ప్రతిఒక్కరూ అడుగులు వేయాలని కోరారు. ప్రతిభ చూపిన యువతులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ నర్సింహారెడ్డి, బ్రహ్మకుమారీస్ సంచాలిక కవిత పాల్గొన్నారు.

శామీర్‌పేట సహకార సంఘం సందర్శన

శామీర్‌పేట, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు అందిస్తున్న సేవలను తెలుసుకునేందుకు అమెరికాలోని హోండురస్‌కు చెందిన 40 మంది ప్రతినిధుల బృందం శామీర్‌పేట సొసైటీని ఆదివారం సందర్శించారు. బృందం సభ్యులు తెలంగాణలోని శామీర్‌పేట సహకార సంఘం అభివృద్ధిని తెలుసుకుని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ రామిడిమధుకర్‌రెడ్డితో చర్చించారు. ఇందులో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు పాల్గొన్నారు.

ఈదమ్మ ఆలయానికి భూమిపూజ



పూజ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్

నాచారం, న్యూస్‌టుడే: మల్లాపూర్ పాతగ్రామంలోని ఈదమ్మ దేవాలయ పునర్ నిర్మాణానికి విజయదశమి పర్వదినాన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆలయ పునర్ నిర్మాణంలో అన్నివిధాలుగా సహకారం అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితుడు శ్రీనివాసశర్మ, ఆలయకమిటీ అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

నిర్వహణ లేక... పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగం



కీసరలోని పల్లెప్రకృతి వనం

కీసర, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట్, కీసర, ఘట్‌కేసర్, మూడు చింతలపల్లి మండలాల్లోని 61 గ్రామ పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా వీటిని ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో అర ఎకరా నుంచి ఎకరా వరకు స్థలం కేటాయించి పూలు, పండ్లు, వివిధ రకాల మొక్కలు నాటారు. ఇంత వరకు బాగానే ఉంది. ఇటీవల నియోజకవర్గంలోని 28 గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. విలీనం కాని గ్రామ పంచాయతీల్లో కాస్త మెరుగ్గా ఉన్నా... వీలిన గ్రామాల్లో గత కొన్ని రోజులుగా పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోవడం లేదు.



నాగారంలో ...



అన్నోజిగూడలో మున్సిపల్ ఛైర్మన్ కొండల్‌రెడ్డి



నాగారంలో ఎంపీ ఈటల, ఛైర్మన్ చంద్రారెడ్డి



పాలపిట్ట దర్శనం



మేడ్చల్‌లో రావణదహనం చేస్తున్న మల్లారెడ్డి




రావణాసుర వధ, బాణం వేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి



జవహర్‌నగర్ ఫైరింగ్ రేంజ్‌లో..

జమ్మి పూజ.. రావణాసుర దహనం

న్యూస్‌టుడే, బృందం: విజయానికి సూచికగా జరుపుకునే విజయదశమి ఉత్సవాలను గ్రామాలు, పట్టణాల్లో ఘనంగా శనివారం నిర్వహించారు. వాడవాడలా కనకదుర్గ అమ్మవారి మండపాల వద్ద జమ్మి చెట్టు పూజలు చేశారు. రావణ దహనం హంగామాగా సాగింది.



వెంకట్‌రెడ్డినగర్‌లో..



తిరుమలానగర్‌లో



కీసరగుట్టలో..



జమ్మిగడ్డలో..



ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో



జమ్మిగడ్డలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..



మల్లాపూర్ అన్నపూర్ణకాలనీలో ...



చీర్యాల శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ ప్రాంగణంలో శమీపూజ



జవహర్‌నగర్‌లో..



గ్రీన్‌పార్క్ ఎంక్లేవ్‌లో ..



కీసరలో దుర్గామాత ఊరేగింపులో ఆడుతున్న మహిళలు



కీసరలో దుర్గామాత



కీసరలో విజయపతాకం ఎగరేస్తున్న గ్రామస్థులు

సందడిగా అలయ్ బలయ్..

ఉప్పల్, హబ్సిగూడ, న్యూస్‌టుడే: చిలుకానగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని ఆదివారం చిలుకానగర్ మర్కాండేయ స్వామి ఆలయంలో నిర్వహించారు. మొదటిసారిగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులందరూ పాల్గొని శుభాకాంక్షలను తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణనేత, శ్రీశైలం, ప్రసాద్, బాలచందర్ పాల్గొన్నారు.

మూలవిరాట్టుకు శంకుస్థాపన

ఉప్పల్, హబ్సిగూడ: చిలుకానగర్ శివాలయంలో శ్రీచిలుకేశ్వర స్వామి మూల విరాట్టు శంకుస్థాపన కార్యక్రమం శనివారం జరిగింది. ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శివారెడ్డి పాల్గొన్నారు.

మన సంస్కృతిని కాపాడుదాం

నాగారం , న్యూస్‌టుడే : మన సంస్కృతలను సంప్రదాయాలను కాపాడుతూ ముందు తరాలకు అందించాల్సిన అవసరం మనపైన ఉందని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం రాత్రి మార్వాడీలు నిర్వహించిన దాండియా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. దేవుళ్లు అందరూ ఒక్కటే వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల పద్ధతులు ఆచరిస్తారని వాటిని నిరంతరం కొనసాగించాలన్నారు.

వివాహమైన ఆరు నెలలకే నీటిలో పడి యువకుడి మృతి
భార్య మూడు నెలల గర్భిణి



శివకుమార్ యాదవ్

తూంకుంట(శామీర్‌పేట): భార్య మూడు నెలల గర్భిణి.... పెళ్లై ఆరు నెలలకే ఓ యువకుడు ద్విచక్రవాహనం నుంచి అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృత్యువాత పడిన సంఘటన శామీర్‌పేట ఠాణా పరిధిలో జరిగింది. శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనాథ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూంకుంట పుర పాలికకు చెందిన కతిమిళ్ల శివకుమార్‌యాదవ్(30) మహేంద్ర లాజిస్టిక్ కంపెనీలో పని చేస్తున్నారు. కంపెనీలో శుక్రవారం జరిగిన దసరా వేడుకల్లో పాల్గొని రాత్రి ఇంటికి వచ్చారు. రాత్రి 9.30 గంటలకు ద్విచక్రవాహనంపై మిత్రులను కలిసేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. తెల్లవారినా ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో తూంకుంట పెద్ద చెరువు వద్ద శివకుమార్ యాదవ్ ద్విచక్రవాహనం చెరువు గట్టుపై పడి ఉందని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలిపారు. వాహనం దెబ్బ తిన్నట్లు తెలుసుకుని శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు స్థానికుల సహాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టడంతో మృతదేహం లభ్యమైంది. శివకుమార్‌యాదవ్‌కు ఆరు నెలల క్రితమే వివాహమయ్యింది.

ప్రమాదకరంగా కేబుల్ వైర్లు

కాప్రా సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులు, కాలనీల్లోని అంతర్గత రోడ్లపై విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల చుట్టలు, వైర్లు ప్రమాదకరంగా మారాయి. తరచుగా మంటలు వస్తున్నాయి. అయినా అధికారులు స్పందించడం లేదు. ఎక్కువగా రాధికా కూడలి, ఓల్డ్ కాప్రా, కుషాయిగూడ, ఎల్లారెడ్డిగూడ, నేతాజీనగర్, హైటెన్షన్ రోడ్లపై కేబుల్ తీగలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. – న్యూస్‌టుడే, కాప్రా



మెట్లు జారి పడి..

శామీర్‌పేట, న్యూస్‌టుడే: తన ఇంటి మొదటి అంతస్తు మెట్ల నుంచి ఓ వ్యక్తి జారిపడి తీవ్రగాయాలై చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపిన వివరాలిలా ప్రకారం... తూంకుంట పుర పాలికలోని కత్తిచిత్తారి(49) సెంట్రింగ్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 12న తన ఇంటి మొదటి అంతస్తు మెట్ల నుంచి ప్రమాదవశాత్తు జారి పడ్డారు. తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు.

అతివేగం ఒకరి ప్రాణం తీసింది

పోచారం(ఘట్‌కేసర్) న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన కారు ద్విచక్రవాహనదారుడిని ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోచారంఐటీకారిడార్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నోజిగూడ రాజీవ్‌గృహకల్ప కాలనీకి చెందిన కొండోజు వేణుగోపాలచారి(63) ఆదివారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై ఉప్పల్ వెళ్లాడు. జోడిమెట్ల దగ్గరలో యూటర్న్ తీసుకుంటుండగా అతివేగంగా వచ్చిన కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో వేణుగోపాలచారి అక్కడికక్కడే మృతి చెందాడు.

విద్యుత్తు తీగలు తాకి క్లీనర్ దుర్మరణం

శామీర్‌పేట, న్యూస్‌టుడే: డీసీఎం వాహనం టైర్ పంక్చర్ కావటంతో వాహనంపై ఉన్న స్టెప్నీని కిందకు దింపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి క్లీనర్ మృతి చెందాడు. శామీర్‌పేట పోలీసులు తెలిపిన వివరాలివి... మేడ్చల్ మండలం రాయిలాపూర్ డీసీఎం క్లీనర్ ఆదిల్(28) ఈనెల 10న గ్రామం నుంచి కరీంనగర్‌కు లోడ్‌ను తీసుకవెళ్లి అక్కడి అన్‌లోడ్ చేసి రాజీవ్ రహదారి మీదుగా తిరుగు ప్రయాణమయ్యాడు. శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ దగ్గర డీసీఎం టైర్ పంక్చర్ అయింది. టైర్‌ను దింపుతున్నపుడు విద్యుత్ తీగలను గమనించలేదు. విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయాడని పోలీసులు తెలిపారు.

దసరా వేడుకలు.. ఇరువర్గాల వాగ్వాదం

మేడ్చల్, న్యూస్‌టుడే: దసరా వేడుకల్లో మేడ్చల్‌లో కాంగ్రెస్, భారాస పార్టీల నాయకుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మేడ్చల్ పెద్దచెరువు కట్టవద్ద రావణదహణ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేదికవద్ద కాంగ్రెస్ నాయకుడు నక్కప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ముఖ్యనాయకులు మాట్లాడుతుండగానే గుర్తుతెలియని వ్యక్తులు రావణ ప్రతిమకు నిప్పుపెట్టారు. మల్లారెడ్డి చేతుల మీదుగా రావణదహనం చేయించవద్దనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు రావణదహనం చేశారని, భారాస నాయకులు ఆందోళన చేశారు. పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పంపించారు.

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధితులందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ కవాడి నరేందర్ రెడ్డి తండ్రి కవాడి లక్ష్మారెడ్డి, నివాసం: ఇంటి నెం.1-31, ఔషాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా (కొత్త మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా), తెలంగాణ రాష్ట్రంవారు తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా (కొత్త మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా), ఘట్కేసర్ మండలం, ఔషాపూర్ గ్రామంవద్ద సర్వే నెం.324/ఎఎలో సరిహద్దులు: ఉత్తరం: నర్సింగ్‌రావు భూమి, దక్షిణం: రుక్మారెడ్డి మరియు యాదగిరి భూమి, తూర్పు: రామ్ రెడ్డి మరియు బాల్ రెడ్డి భూమి, పడమర: రుక్మారెడ్డి భూమిగల ఎక.3.00 గుంటల విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూమికి సర్వహక్కులుగల యజమాని మరియు స్వాధీనదారు అయి ఉన్నారు. ఇంకనూ తెలియజేయునది ఏమనగా సదరు వ్యవసాయ భూమి శ్రీ కవాడి రఘు రామ్ రెడ్డి తండ్రి కవాడి లక్ష్మారెడ్డి నుండి రిజిస్టర్డు గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ నెం. 1220/2003, తేది: 6-2-2003, ఎస్ఆర్ఓ, ఘట్కేసర్ ద్వారా సముపార్జించబడినది. అంతేగాక నా క్లయింటుకు విశ్వసనీయంగా తెలియవచ్చినదేమనగా ఇప్పుడు ధరణి పోర్టల్ ద్వారా విక్రేత శ్రీ కవాడి రఘురామ్ రెడ్డి తండ్రి కవాడి లక్ష్మారెడ్డి మరియు అతని భార్య సదరు ఆస్తిమీద ఎట్టి హక్కు లేదా టైటిల్ లేకుండానే పైనతెలిపిన ఆస్తిని కొందరు వ్యక్తులు/ థర్డ్ పార్టీలకు విక్రయించడానికి/ అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కొత్త ధరణి పాస్‌బుక్ మూలముగా సదరు ఆస్తికి తానే ప్రత్యేక యజమానినని తప్పుగా క్లెయిమ్ చేస్తున్నారు మరియు రిజిస్టర్డు గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ నెం.1220/2003, తేది: 6-2-2003, ఎస్ఆర్ఓ, ఘట్కేసరను కప్పిపుచ్చుతూ దానిని థర్డ్ పార్టీలకు అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నారు.

కావున సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధితులు అందరికి ఇందుమూలముగా హెచ్చరికచేయునది ఏమనగా థర్డ్‌పార్టీలతో పైఆస్తికి సంబంధించి ఏవిధంగానూ సాగు అవసరార్థం ఏదేని కౌలు(టెనెన్సీ), లీజు, అమ్మకం, తనఖా, ఒప్పందం/వ్యవహారం కుదుర్చుకోరాదు. విఫలమైనచో వారు తమ స్వంత పూచీ మరియు నష్టంపై అవిధంగా చేసినట్లౌతుంది.

మెసర్స్ వేణుగోపాల్ రెడ్డి జక్కిడి, అడ్వొకేట్
O/o వీధి నెం.6, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం- 500029, సెల్: 9032863331.

(c) eenadu

అవయవ మార్పిడికి మత్తు వైద్యులేరి?

సీనియర్లంతా బదిలీపై మరో చోటుకు

కీలకమైన సర్జరీలకు వెనక్కి రప్పిస్తున్న వైనం



ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా ఆసుపత్రిలో అవయవమార్పిడి సమయంలో సీనియర్ మత్తు మందు వైద్యులు (అనస్థీషియా) లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అవయవాల మార్పిడి జరిగే సందర్భంలో గతంలో జిల్లాలకు బదిలీపై వెళ్లిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లను వెనక్కి రప్పించి సర్జరీల సమయంలో వారి సేవలను వినియోగిస్తున్నారు. ముఖ్యంగా అవయవ మార్పిడి సందర్భంలో 20 గంటలపైగా రోగులను అనస్థీషియాతో కొనసాగించాలి. దీనికి సీనియర్ వైద్యుల సేవలు చాలా ముఖ్యం. గతంలో ఉస్మానియాలో 13 మంది అనస్థీషియా ప్రొఫెసర్లు ఉండగా...8 మంది బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో ఎవరూ రాలేదు. ప్రస్తుతం ఐదుగురు ప్రొఫెసర్లే ఉన్నారు. వీరంతా ఉస్మానియాతోపాటు వేర్వేరు ఆసుపత్రిల్లో సేవలు అందిస్తున్నారు. మరో 14 మంది అసోసియేట్ ప్రొఫెసర్లలో 13 మంది బదిలీపై వెళ్లగా.. ఒక్కరే మిగిలారు. ప్రస్తుతం 15 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లతో నెట్టుకొస్తున్నారు.

సేవలపై ప్రభావం...

అనస్థీషియా విభాగానికి సంబంధించి సీనియర్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు లేకపోవడంతో అవయవమార్పిడి సేవలపై ప్రభావం పడుతోంది. ఇటీవల ఓ వైద్యునికి కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేశారు. భువనగిరి ఇతర జిల్లా ఆసుపత్రులకు బదిలీ అయిన సీనియర్ ప్రొఫెసర్లను రప్పించి అవయవమార్పిడి పూర్తి చేశారు. ఇలాంటి క్లిష్టమైన సర్జరీ తర్వాత బ్లీడింగ్ లేదా ఇతర సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమయంలో మరోసారి సర్జరీ అవసరం కావచ్చు. వెనక్కి వెళ్లిన వైద్యులను అప్పటికప్పుడు వెనక్కి రప్పించడం కుదరదు. దీంతో జూనియర్ వైద్యులతో నెట్టుకొస్తున్నారు. సర్జరీ సమయంలో నర్సుల పాత్ర చాలా కీలకం. రోగి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రధాన వైద్యుల దృష్టికి తీసుకెళుతుంటారు. గత బదిలీల్లో ఉస్మానియా నుంచి 120 మంది సీనియర్ నర్సులను బదిలీ చేశారు. అవయవ మార్పిడి సమయంలో కీలక సేవలందించే 20 మంది నర్సులను బదిలీ చేయడంతో తిరిగి ఉస్మానియాకు రప్పించి వారి సేవలు వినియోగించుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ పరిస్థితిని చక్కదిద్దాలని రోగులు కోరుతున్నారు.

వైద్య విద్యార్థులు వచ్చేలోపు అంతా సిద్ధం



మంగళ్‌పల్లిలో వైద్య కళాశాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

రాష్ట్ర ప్రభుత్వం నగరానికి సమీపంలో కొత్తగా ప్రారంభించనున్న మహేశ్వరం, కుత్బుల్లాపూర్ వైద్యకళాశాలల్లో వసతుల కల్పనకు రెవెన్యూ, వైద్యశాఖల అధికారులు సన్నద్ధమవుతున్నారు. అనాటమి, బయోఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి విభాగాలకు తరగతి గదులను, ప్రయోగశాలలను సిద్ధం చేస్తున్నారు. నవంబరు తొలి వారంలో విద్యార్థులు వస్తారన్న అంచనాతో ముందే పనులు పూర్తిచేసేందుకు కార్యచరణ రూపొందించారు. ఒక్కో వైద్య కళాశాలకు 50సీట్ల చొప్పున జాతీయ వైద్యమండలి అనుమతులిచ్చింది. ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో మహేశ్వరం వైద్య కళాశాలను తాత్కాలికంగా ఇబ్రహీంపట్నం మండలం మంగళ్‌పల్లిలో, కుత్బుల్లాపూర్ వైద్యకళాశాలను ఈసీఐఎల్ సమీపంలోని అద్దె భవనాలను ఎంపిక చేశారు.

అనుసంధాన ఆసుపత్రుల్లో..

వైద్య కళాశాలలకు అనుబంధంగా ఇరవై కిలోమీటర్ల పరిధిలో వంద నుంచి రెండు వందల పడకలున్న ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలంటూ జాతీయవైద్య మండలి ఆదేశాలు జారీచేయడంతో మంగళ్‌పల్లిలోని వైద్య కళాశాలకు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి, ఈసీఐఎల్ పారిశ్రామికవాడలోని వైద్యకళాశాలకు మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రులను వైద్యారోగ్యశాఖ అధికారులు ఎంపిక చేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఏవైనా సందేహాలుంటే ఆసుపత్రులకు వస్తారంటూ సమాచారమిచ్చారు. విద్యార్థుల కోసం బస్సులు ఏర్పాటు చేశారు. నీట్ కౌన్సెలింగ్‌లో తొలుత గాంధీ, ఉస్మానియాలను ఎంచుకుంటుండగా.. తర్వాత మహేశ్వరం కళాశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

గాంధీ, ఉస్మానియాలపై ఒత్తిడి తగ్గించేందుకు..

గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గించేందుకు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో వైద్య కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. శివారు ప్రాంతాల్లో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులు లేకపోవడంతో షాద్‌నగర్, కొత్తూరు, శంషాబాద్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాల నుంచి ఉస్మానియా ఆసుపత్రికి సదాశివపేట, పటాన్‌చెరు, మియాపూర్, మేడ్చల్ నుంచి గాంధీ ఆసుపత్రికి రోగులొస్తున్నారు. కుత్బుల్లాపూర్, మహేశ్వరం వైద్యకళాశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే.. ప్రజలు ఆయా ఆసుపత్రులకు వెళ్లే అవకాశాలున్నాయి. పోస్టుమార్టం అక్కడే నిర్వహించేందుకు అవకాశాలున్నాయి.

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, ఆదిభట్ల, ఏఎస్‌రావు నగర్

ఆశ్రమాలతో సంప్రదాయాల పరిరక్షణ: గవర్నర్



మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

దుండిగల్, న్యూస్‌టుడే: గణపతి సచ్చిదానంద స్వామిజీ అనేక ప్రాంతాల్లో ఆశ్రమాలను నెలకొల్పి సంప్రదాయాలను పరిరక్షిస్తున్నారని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. హైదరాబాద్ దుండిగల్‌లోని గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో శనివారం రాత్రి నిర్వహించిన శరన్నవరాత్రి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఉత్తరభారత దేశంలోనూ ఆశ్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. గణపతి సచ్చిదానంద స్వామిజీ, దత్త విజయానంద తీర్థ స్వామిజీ పాల్గొన్నారు.



కులికుతుబ్‌షా స్టేడియంలో ఆయుధపూజ చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద

15 నుంచి వారాస్ ఓపెన్ ఫిడే చెస్ టోర్నీ

ఈనాడు, హైదరాబాద్: వారాస్ అంతర్జాతీయ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నీ మంగళవారం ఆరంభమవుతుందని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. వారాస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జీపీ బిర్లా సెంటర్‌లో శనివారం వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. దేశవిదేశాల నుంచి 400 మందికి పైగా ప్లేయర్లు ఈ టోర్నీలో పోటీపడబోతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. అన్ని విభాగాల్లో కలిపి విజేతలకు మొత్తం రూ.6 లక్షల నగదు బహుమతి అందిస్తామన్నారు.



జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారు



సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి



ఆర్కేపురం ప్రత్యంగిరా మాత

దశమి దర్శనం

విజయదశమి సందర్భంగా నగరంలోని ప్రముఖ ఆలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. శని, ఆదివారాల్లో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలను పూలు, విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

తెలుగు, కన్నడ భాషల మధ్య అవినాభావ సంబంధం



హాజరైన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఉమారాణి, గౌతంరావు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: తెలుగు, కన్నడ భాషల మధ్య అవినాభావ సంబంధం ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. బర్కత్‌పుర లింగంపల్లిలోని కర్ణాటక సాహిత్య మందిర్‌లో 'నాడహబ్బ' వేడుక నిర్వహిస్తున్న వేడుకలకు ఆయన హాజరయ్యారు. భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు మాట్లాడుతూ.. కన్నడ భాషాభివృద్ధికి, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కర్ణాటక సాహిత్య మందిర్ చేస్తున్న కృషి విశేషమన్నారు. కార్పొరేటర్ కె.ఉమారాణి, కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షుడు సురేంద్ర కట్లేర, కార్యదర్శి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొడవ.. యువకుడి దారుణ హత్య



నదీమ్

షాపూర్‌నగర్: మద్యం మత్తులో గొడవ పడిన కొందరు యువకుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన జగద్గిరిగుట్ట ఠాణాపరిధిలో జరిగింది. సీఐ నర్సింహ వివరాల ప్రకారం.. అస్బెస్టాస్, షాపూర్‌నగర్‌కు చెందిన దంపతులు జగద్గిరిగుట్ట పరిధి దీనబంధు కాలనీలో ఉంటున్నారు. వారి కుమారుడు నదీమ్(21). అస్బెస్టాస్ మసీదులో పనిచేస్తుండగా.. నదీమ్ బ్యాండ్‌మేళంలో పనిచేస్తున్నాడు. తరచూ స్నేహితులతో గొడవపడేవాడు. ఆదివారం రాత్రి ఓ మిత్రుడి జన్మదిన వేడుకలకు వెళ్లాడు. స్నేహితులతో కలిసి మద్యం తాగాడు. రోడ్డుపై వారు గొడవ పడడంతో పోలీసులు వచ్చి వారికి సర్ది చెప్పి ఇంటికి పంపించారు. అనంతరం కొంత మంది నదీమ్ ఇంటికి వెళ్లి బయటకు పిలిచి మద్యం మత్తులో వారు ఇనుపరాడ్‌తో నదీమ్ తలపై విచక్షణారహితంగా కొట్టడంతో కుప్పకూలాడు. రక్తపుమడుగులో ఉన్న అతన్ని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

సందడిగా దుర్గామాత నిమజ్జనాలు

హుస్సేన్‌సాగర్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జనం హుస్సేన్‌సాగర్ వద్ద సందడిగా సాగుతోంది. ఇందుకోసం నెక్లెస్ రోడ్డులో అధికారులు పది క్రేన్లు ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి నుంచే కొందరు విగ్రహాలను నిమజ్జనానికి తరలించగా, ఆదివారం పెద్దసంఖ్యలో వచ్చాయి. నిమజ్జన ప్రక్రియ సోమవారం వరకు కొనసాగనుంది. పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన భారీ విగ్రహాలను టస్కర్ వాహనాల్లో ఉత్సవ నిర్వాహకులు తీసుకువస్తున్నారు. నిమజ్జన ప్రాంతంలో సైఫాబాద్ పోలీస్ స్టేషన్ అధికారులు అవసరమైన బందోబస్తు ఏర్పాటుచేశారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా..

గతంలో దుర్గామాత విగ్రహాలను ఎన్టీఆర్‌మార్గ్‌లో క్రేన్ల ద్వారా నిమజ్జనం చేసే వారు. అందుకోసం రెండు రోజుల పాటు ఈ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపుతో సమస్య తలెత్తేది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం నెక్లెస్ రోడ్డు (పీవీ మార్గ్)లోనే నిమజ్జనం చేయాలని జీహెచ్‌ఎంసీ, పోలీస్, హెచ్‌ఎండీఏ అధికారులు నిర్ణయించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అన్ని కూడళ్ల రోడ్డు వద్ద ట్రాఫిక్ పోలీసులతో పాటు శాంతి భద్రతల పోలీసులు విధుల్లో ఉండి పర్యవేక్షిస్తున్నారు.

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా. చిత్రంలో రాంచందర్‌గుప్తా, శ్రీనివాస్‌గుప్తా, వాసుగుప్తా, వెంకటేశంగుప్తా తదితరులు

గోల్నాక, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా పురోగమించాలని అంతర్జాతీయ వైశ్య సమాఖ్య(ఐవీఎఫ్) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త కోరారు. వ్యాపార, వాణిజ్య, సేవా రంగాల్లో ప్రస్తుతం అగ్రస్థానంలో కొనసాగుతున్నా.. రాజకీయ, విద్య, ఉద్యోగరంగాల్లో మాత్రం వెనుకబడ్డారన్నారు. ఆదివారం గోవింద్‌నగర్‌లోని అశోక ఫంక్షన్‌హాలులో ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక ఛైర్మన్ రాంచందర్ గుప్త ఆధ్వర్యంలో జరిగిన 'దసరా సమ్మేళనం-అలయ్ బలయ్' కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. సంఘ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాస్‌గుప్త, కోశాధికారి వాసుగుప్త, సహాయ కోశాధికారి వెంకటేశంగుప్త, సుధాకర్, రమేష్, సత్యనారాయణ, పాండయ్య, బి.రాజు, ప్రకాష్, బి.శ్రీనివాస్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బోసిపోయిన దారులు.. బోటులో షికారు





పండగకు నగరం పల్లె బాట పట్టడంతో ఎప్పుడూ సందడిగా ఉండే భాగ్యనగరి దారులు బోసిపోయాయి. వారాంతంలో సందర్శకులతో కిక్కిరిసి కనిపించే తీగల వంతెన కళ తప్పింది. మరోవైపు ఊళ్లకు వెళ్లలేకపోయిన వారు ఆదివారం ఆటవిడుపుగా దుర్గం చెరువులో బోటు షికారు చేస్తూ సందడిగా గడిపారు.

ఘనంగా మైహోం భూజ కొత్త కార్యవర్గ ప్రమాణం



ప్రమాణ స్వీకారం చేసిన మైహోం భూజ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు డా.నడింపల్లి నాని రాజు, కార్యవర్గం

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ (హెచ్‌కేసీ)లోని మై హోం భూజ గేటెడ్ కమ్యూనిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం అక్కడి త్రివిక్రమ దేవాలయం ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గత వారం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా ఎన్నికైన డా. నడింపల్లి నాని రాజుతోపాటు ఉపాధ్యక్షురాలు మాధవి సిద్ధం, ప్రధాన కార్యదర్శిగా విద్యారెడ్డి, కోశాధికారిగా గౌరవ్ సోని, ఉపకార్యదర్శిగా డా.కుమార్ ఒత్ర, ఉపకోశాధికారిగా కళా తాటికొండ, సభ్యులుగా డా.రామకృష్ణ, మత్సాదేవి జ్యోత్స్న, సంజయ్ సింఘ్వి, డా.శ్రీనివాస్‌లతో అసోం మాజీ అదనపు కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి భాను ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నాని రాజు మాట్లాడుతూ తమ గేటెడ్ కమ్యూనిటీలో 1544 సూపర్ లగ్జరీ ఫ్లాట్స్ ఉన్నాయని, కమ్యూనిటీలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని చెప్పారు.

కుమార్తెపై తండ్రి అత్యాచారం

నిందితుడిపై పోక్సో కేసు.. రిమాండుకు తరలింపు

షాబాద్, న్యూస్‌టుడే: కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రే కామాంధుడిగా మారి సొంత కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ అమానవీయ ఘటన షాబాద్ మండలంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి ఎనిమిదేళ్ల క్రితం భార్య మృతి చెందడంతో కుమార్తె, కుమారుడితో కలిసి ఉంటున్నాడు. శనివారం దసరా పండుగ కావడంతో మద్యం తాగి ఇంటికి వచ్చాడు. ఆ మత్తులో ఇంట్లో ఒంటరిగా ఉన్న కుమార్తె(14)పై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుమారుడు ఇరుగుపొరుగుకు సమాచారం అందించాడు. వెంటనే వారు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండుకు తరలించారు.

బసవతారకం ఆసుపత్రిలో ఉద్యోగుల చేతివాటం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో 2022-23 సంవత్సరంలో నిర్వహించిన అభివృద్ధి పనుల నిర్వహణ బాధ్యతలు చూసిన జనరల్ మేనేజర్‌తో పాటు మరో ఇద్దరు ఉద్యోగులు భారీ అవినీతికి పాల్పడ్డారు. ఆసుపత్రి జీఎం, హెచ్‌ఆర్ విభాగాధిపతి షేక్ సలీం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆసుపత్రి విస్తరణ, లాజిస్టిక్స్, అత్యాధునిక రోగనిర్ధారణ పద్ధతులకు సంబంధించి 2022-23 సంవత్సరంలో దాదాపు రూ.128 కోట్ల వ్యయంతో 9 ప్రాజెక్టులు పూర్తిచేసింది. ఈ ప్రాజెక్టులపై నిర్వహించిన ఆడిట్‌లో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ప్రాజెక్టుల నిర్వహణ జీఎం (సివిల్ ఇంజినీర్) వెంకటపతి రాజు, కొనుగోళ్ల విభాగంలో పనిచేసే సీనియర్ ఎగ్జిక్యూటివ్ నవీన్, మరో సీనియర్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్‌గౌడ్ ఈ వ్యవహారం వెనుక ఉన్నట్లు గుర్తించారు. ఖరీదైన వస్తువుల దుర్వినియోగం, ఇండెంట్‌లను మార్చడం, నకిలీ కొటేషన్లు తదితర ఉల్లంఘనలకు పాల్పడినట్లు తేల్చారు. ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వీరు ముగ్గురు రూ.లక్షల్లో దండుకున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.వెయ్యి కోట్లతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




మధుసూదనాచారిని సన్మానిస్తున్న గణేష్‌చారి. చిత్రంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

కాచిగూడ: రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్లతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ కుల సంఘాల ఛైర్మన్ కుందారం గణేష్‌చారి కోరారు. గీత, నేత కార్మికులకు ఇస్తున్న తరహాలో విశ్వబ్రాహ్మణులకూ పింఛన్ చెల్లించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం భారాస శాసనమండలి పక్ష నేతగా బాధ్యతలను చేపట్టిన మధుసూదనాచారిని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశ్వబ్రాహ్మణ నేతలతో కలిసి సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ కులవృత్తుల వారిని ఆదుకునేలా ప్రతి జిల్లాలో 10 ఎకరాలతో పారిశ్రామికవాడను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చికెన్ ధరలు		
ఫాంరేటు 126–00	డ్రెస్డ్	215–00
రిటైల్ 148–00	స్కిన్‌లెస్	244–00

వచన కవిత్వ కథలకు మార్గదర్శి శీలా వీర్రాజు



మాట్లాడుతున్న శంకరం

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: ప్రకృతి అన్వేషకుడు, స్నేహశీలి, వచన కవిత్వ కథలకు మార్గదర్శి శీలావీర్రాజు అని తెలంగాణ రచయితల సంఘం (తెరసం) రాష్ట్ర అధ్యక్షుడు, విమర్శకుడు, రచయిత డా.నాళేశ్వరం శంకరం కొనియాడారు. ఆదివారం రాత్రి రవీంద్రభారతిలో కేంద్ర సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో 'నా దృష్టిలో' శీర్షికన వీర్రాజు జీవితం, రచనలపై శంకరం ప్రసంగించారు. వీర్రాజు ప్రధానంగా మధ్యతరగతి జీవన వేదనను తన రచనల్లో చూపించారన్నారు. ఒక రోజు నగర జీవితం ఇతివృత్తంగా 'మళ్లీ వెలుగు' అనే కావ్యం రాశారని గుర్తు చేశారు. వచన కవితోద్యమానికి కుందుర్తి తరువాత కర్త, కర్మ క్రియగా ఉంటూ, ఆయన స్థాపించిన 'ఫ్రీవర్స్ ఫ్రంట్' ద్వారా కవితోద్యమానికి విస్తృత పరిచారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, సాహితీవేత్తలు, కవులు మందపర్తి కిషోర్, డా.ఎస్.రఘు, శిఖామణి, శీలా సుభద్రాదేవి, ఎం.వి.రామిరెడ్డి, సమ్మెట నాగమల్లీశ్వరరావు, డా.నాగసూరి వేణుగోపాల్, అమరవాది నీరజ, ప్రొ.చెన్న కేశవరెడ్డి, ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్, డి.చంద్రశేఖర్‌రెడ్డి, బెల్లంకొండ సంపత్‌కుమార్, రాపోలు సుదర్శన్ తదితరులున్నారు.

'సిద్దిఖీ హత్య ప్రభుత్వం, పోలీసుల వైఫల్యానికి నిదర్శనం'

గోషామహల్, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్య ఘటన అక్కడి ప్రభుత్వం, పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. మహారాష్ట్ర ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలని ఆయన ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులకే రక్షణ కొరవడిన మహారాష్ట్రలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. షిండే, ఫెడ్నవిస్ ప్రభుత్వం తమ కుర్చీని కాపాడుకునే తాపత్రయం తప్ప శాంతిభద్రతల విషయంలో చేతులెత్తేసినట్లు కనిపిస్తోందని అన్నారు. ఈ హత్య కేసులో అసలైన నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేసి శిక్షిస్తారన్న నమ్మకం కూడా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

లేబుల్ మార్చి.. జనాన్ని ఏమార్చి



అరెస్టయిన నిందితులు.. స్వాధీనం చేసుకున్న నకిలీ సరకు

బేగంబజార్, న్యూస్‌టుడే: ప్రముఖ కంపెనీల లేబుళ్లను ఉపయోగించి కల్తీసరకు విక్రయిస్తున్న ముగ్గురు వ్యాపారులను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వై.వి.ఎస్.సుధీంద్ర ఆదివారం తెలిపారు. వారి వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన రమేష్‌కుమార్(40), హితేశ్ పవార్(22), రమేష్‌కుమార్(34) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చారు. బేగంబజార్, గోషామహల్, ఎర్రగడ్డ ప్రాంతాల్లో కిరాణా దుకాణాలు నిర్వహిస్తున్నారు. అక్రమంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ దందా చేపట్టారు. ప్రతి ఇంటా నిత్యం ఉపయోగించే వస్తువులను కల్తీ చేసి విక్రయించడం ప్రారంభించారు. గుడ్‌నైట్ లిక్విడ్స్, కాయిల్స్ సర్ఫేస్, క్లీనర్ లిక్విడ్స్, ఫెవిక్విక్ కంపెనీల నకిలీ లేబుళ్లను తయారు చేయించారు. వారు తయారు చేసిన వస్తువులకు ఆయా లేబుళ్లను అంటించి నగరం, శివారులోని పలు దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఎంతోకాలంగా సాగుతున్న కల్తీ దందాపై సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ మధ్య మండలం ఇన్‌స్పెక్టర్ ఎస్.రామకృష్ణ, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ బృందం శుక్రవారం నిందితుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా కంపెనీల ప్రతినిధులను తీసుకొచ్చి సామగ్రిపై అంటించిన లేబుళ్లను నకిలీవిగా గుర్తించారు. రూ.2లక్షల విలువైన కల్తీసరకు స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీసులకు అప్పగించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4B, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9 (1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 30.10.2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 30-10-2024, ఉ॥ 11.00 గం.లకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 29.10.2024 సాయంత్రం గం॥ 4.30 ని॥ల లోపు

వ. నెం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	బృందావన్ గార్డెన్స్ బ్రాంచ్ M/s ఓవన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్ శ్రీమతి. యర్రం హారిక, భర్త: శ్రీ వై రాజశేఖర్ రెడ్డి & సెక్రటరీ: శ్రీ వై రాజశేఖర్ రెడ్డి, తండ్రి: రామి రెడ్డి.	రూ. 2343.92 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, రాజుపాలెం గ్రామం & మండలం, డి.నెం.225/1A, 225/1C మరియు 225/3A నందు ఎ. 6-13 సెంట్లు, డి.నెం.218/2A మరియు 218/2C నందు ఎ. 6-425 సెంట్లు, డి.నెం.217/2A నందు ఎ. 0-60 సెంట్లు, డి. నెం.217/2C నందు ఎ. 1-31 సెంట్లు కలిపి మొత్తం విస్తీర్ణం ఎ. 14.465 సెంట్లులోని గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు గల ఆర్‌సిసి రూఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ బిల్డింగ్ ఎస్ వి ఎమ్ సి దెవంపర్స్ పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 1276.77 లక్షలు	రూ. 127.68 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, పాత పట్టాభిపురం, డి.నెం.55-A, 55-B1/A, 55/B2, 55-B3A, 55-B3B, 56-1A, 56-1B, 56-1C, 56-1D, 56-1E, 56-2, 57-A1, 57-B2 మరియు 58-A2, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 8988, డోర్ నెం.3-14-90 నందు శ్రీ. ఎల్ ఉమా మహేశ్వర రెడ్డి పేరున గల 300 చ॥గ॥ విస్తీర్ణంలోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 179.00 లక్షలు	రూ. 17.90 లక్షలు
			ఆస్తి నెం-3: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామం, సర్వే నెం.20 & 28/1, ప్లాట్ నెం. 1096/I కేటగరీ II, శ్రీ. ఎ. శ్రీనివాసరెడ్డి పేరున గల 258.34 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 167.92 లక్షలు	రూ. 16.80 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 23.10.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 29.10.2024, సా॥ 4.30 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.

బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in, హెల్ప్‌డెస్క్: 7046612345/ 6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com/ support.ebkray@procure247.com

తేది: 11.10.2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట


భక్తిశ్రద్ధలతో శ్రీహరి బ్రహ్మోత్సవాలు



చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

వనస్థలిపురం, న్యూస్‌టుడే: సచివాలయ నగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా సాగుతున్నాయి. శనివారం తొమ్మిదో రోజు, ఆదివారం పదో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సువర్ణ పుష్పార్చాన, పంచ సూక్త హోమాలు, మహాపూజ, తిలక ధారణ, చక్ర స్నానం, కుంభ సంప్రోక్షణ, ద్వాదశ ఆరాధన తదితర పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు ఆలయ కమిటీ ఛైర్మన్ కే.లక్ష్మయ్య, గౌరవ ఛైర్మన్ రంగినేని వెంకట్రావు, ప్రతినిధులు పి.సత్యనారాయణ, కేఎల్, గణపతి, జగదీశ్, కుమార్, పాపారావు, సత్తయ్య పాల్గొన్నారు

శిథిల నిర్మాణాలకు బల్దియా నోటీసులు



మలక్‌పేట నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన నిర్మాణాల విషయంలో బల్దియా అప్రమత్తమైంది. గత నెలలో వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలోని నిర్మాణాలను గుర్తించేందుకు సర్వే చేసింది. అందులో భాగంగా గుర్తించిన నిర్మాణాల యజమానులకు నోటీసులు అందజేస్తోంది. మలక్‌పేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రహరీతో పాటు పక్కనే ఉన్న సీ-క్వార్టర్స్ గృహాలు సైతం కూలేందుకు సిద్ధంగా ఉండటంతో నోటీసులు జారీ చేశారు. –న్యూస్‌టుడే, సైదాబాద్

హరియాణా గవర్నర్‌కు సత్కారం

వనస్థలిపురం, న్యూస్‌టుడే: హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయను విశ్వకర్మ సంఘం ప్రతినిధులు సత్కరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన అలయ్- బలయ్ కార్యక్రమంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించినట్లు తెలిపారు. గవర్నర్‌ను సత్కరించిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు కౌలె జగన్నాథం, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ సలహాదారు కనపర్తి లక్ష్మణాచారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, అధికార ప్రతినిధి సతీశ్, కోశాధికారి మురళి, మహిళా గౌరవాధ్యక్షురాలు సావిత్రి, మహిళా ఉపాధ్యక్షురాలు అశ్విని తదితరులు ఉన్నారు.

అనాథలకు అన్నదానం

నాగోలు, న్యూస్‌టుడే: తెలంగాణ అసెంబ్లీ తొలి స్పీకర్ మధుసూదనాచారి జన్మదినం, భారాస శాసనమండలి పక్ష నేతగా ఎంపికైన నేపథ్యంలో ఆదివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన కుమారుడు శివప్రకాశ్ ఆధ్వర్యంలో కొత్తపేట మారుతి నగర్‌లోని మల్లికార్జున వృద్ధాశ్రమంలో అల్పాహారం, దుప్పట్లు, పండ్లు అందజేశారు. అనంతరం సాగర్ రోడ్డులోని శ్రీకృష్ణ అనాథాశ్రమంలో విద్యార్థుల మధ్య కేక్ కోసి, అన్నదానం చేశారు. తోట మహేశ్ యాదవ్, విజయలక్ష్మి, నర్సిరెడ్డి, రాగిరి ఉదయ్‌గౌడ్, రవి యాదవ్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చకచకా ఉక్కు వంతెన నిర్మాణం



చంచల్‌గూడలో యంత్రాలతో ఫ్రేముల బిగింపు పనులు

పనుల్లో వేగం పెంచిన యంత్రాంగం



రెండు పడక గదుల ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: అక్బర్‌బాగ్ కూడలి నుంచి సంతోష్‌నగర్ ఓవైసీ కూడలి వరకు చేపట్టిన ఉక్కు వంతెన నిర్మాణ పనుల్లో అధికారులు వేగం పెంచారు. రూ.320 కోట్ల వ్యయంతో నాలుగు కిలోమీటర్ల వంతెన నిర్మిస్తున్న విషయం తెలిసిందే. 2021 మార్చిలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు. నత్తనడకన పనులు సాగుతుండటంతో చంచల్‌గూడ, సైదాబాద్, అక్బర్‌బాగ్ కూడళ్లలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. చంచల్‌గూడ జైలు పెట్రోలు బంకు ఎదుట రహదారి వెడల్పు పనులు, పిల్లర్ల నిర్మాణ పనులతో వాహనదారులకు సమస్యలు తప్పలేదు. మూడేళ్లుగా పనులు కొనసాగుతుండటంతో, నిత్యం ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. నిర్మాణ పనులతో చంచల్‌గూడ చౌరస్తా, నల్గొండ చౌరస్తా, సైదాబాద్ డీపీపీ చౌరస్తా కూడలి మార్గాలు ఇరుకుగా మారాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగిస్తూ నిత్యం వేలాదిమంది వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సైదాబాద్, సంతోష్‌నగర్ నుంచి కోఠికి ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో వాహనదారులు నరకం చవి చూస్తున్నారు. చంచల్‌గూడ చౌరస్తా నుంచి నల్గొండ చౌరస్తా మార్గం సైతం ఇరుకుగా మారింది. హోటళ్లు, ఇతర దుకాణాల ఎదుట వాహన పార్కింగ్ కారణంగా సమస్యలు తప్పడం లేదు.

చిక్కులు తప్పించేందుకు..

వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు అధికారులు పనుల్లో వేగం పెంచారు. తాజాగా చావ్నీ నుంచి రెండు పడక సముదాయం ఎదుట రహదారిపై ఉక్కు వంతెన పనుల్లో భాగంగా ఫ్రేములు ఏర్పాటులో వేగం పెంచారు. సైదాబాద్, సంతోష్‌నగర్ నుంచి చంచల్‌గూడ కూడలి వైపునకు వచ్చే వాహనాలను నియంత్రించేందుకు రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. చంచల్‌గూడ విద్యుత్తు ఉప కేంద్రం వద్ద రహదారి విస్తరణ పనులను సైతం వేగవంతం చేశారు. చంచల్‌గూడ విద్యుత్తు ఏడీఈ కార్యాలయ భవనం కూల్చేందుకు కావాల్సిన పనులను ఇటీవలే పూర్తి చేశారు. వంతెన పనుల కోసం తవ్విన గుంతలతో ఏసీపీ చౌరస్తాలో సిగ్నళ్లు పనిచేయడం లేదు. సంతోష్‌నగర్ చాంద్రాయణగుట్టలోని రక్షణ శాఖ కార్యాలయాలకు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లాలంటే ఈ మార్గమే కీలకం. అధికారులు స్పందించి అందుకతగ్గ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వంతెన స్వరూపమిలా..

- వంతెన పొడవు: 4 కి.మీ
- నిర్మాణ వ్యయం: రూ.320 కోట్లు
- మొత్తం పిల్లర్లు: 88
- ఫౌండేషన్ వరకు నిర్మించిన పిల్లర్ల పెడెస్టల్స్: 80
- పూర్తిగా పూర్తయిన పిల్లర్లు: 29

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030
మలక్‌పేట: 80085 73284
హయత్‌నగర్: 98336 64897
కర్మన్‌ఘాట్: 94400 32872
బండ్లగూడ: 96034 78579
మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, బండ్లగూడ, వనస్థలిపురం, సైదాబాద్

? వసంత్ విహార కమాన్ నుంచి ఫత్తుల్లాగూడ వెళ్లే మార్గంలో రహదారిని నెల రోజులుగా శుభ్రం చేయడం లేదు. దీంతో అభయ ఓల్డేజ్ హోం వద్ద రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోయింది.
–కిరణ్మయి, ఫత్తుల్లాగూడ

✓ వర్షాలు కురిసిన రోజుల్లో తప్పా, మిగతా రోజుల్లో రోడ్లను శుభ్రం చేసేందుకు సిబ్బందిని పంపుతున్నాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన చర్యలు చేపడతాం. – తన్వీర్, పారిశుద్ధ్య సూపర్‌వైజర్, జీహెచ్‌ఎంసీ

? జీఎస్ఐ - మన్సూరాబాద్ మార్గంలో కుక్కల బెడద తీవ్రమైంది. రాకపోకలు సాగించే వారిపై దాడులు చేస్తున్నాయి.
– రవి, హనుమాన్, జీఎస్ఐ రోడ్డు

✓ కుక్కలను పట్టి తరలించేందుకు తక్షణమే సిబ్బందికి పంపిస్తాను.
–డా.యాదగిరి, వెటర్నరీ అధికారి, జీహెచ్‌ఎంసీ

? వనస్థలిపురం పరిధిలోని భాష్యం పాఠశాల వెనక కుక్కల బెడద అధికమైంది.
– రాజేశ్, వనస్థలిపురం

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందిని పంపించి కుక్కలను పట్టి తరలిస్తాం. – యాదగిరి, వెటర్నరీ అధికారి, జీహెచ్‌ఎంసీ

? మలక్‌పేట ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల్లో ఖాళీగా ఉన్న పలు భవనాలు చెత్త, ఇతర వ్యర్థాలకు నిలయాలుగా మారాయి.
– అస్రార్ అహ్మద్, అక్బర్‌బాగ్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి, తగిన పరిష్కార చర్యలు తీసుకుంటాం. –రాజారాం, మేనేజర్, ఆర్‌అండ్‌బీ

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం: ఈటల



సమస్యలు తెలుసుకుంటున్న రాజేందర్

బండ్లగూడ, న్యూస్‌టుడే: కాలనీల్లో ముంపు సమస్య నివారణకు ఎంపీ కోటా నిధులు కేటాయించి పరిష్కార చర్యలు చేపడతానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. భాజపా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభ ఆహ్వానం మేరకు శనివారం ఆయన శ్రీఇంద్రప్రస్థ కాలనీలో పర్యటించారు. ఆంజనేయస్వామి అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామిని, పక్కనే ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నాలా నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు జోనల్ కమిషనర్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. వాటితో సమస్య పూర్తిగా పరిష్కారం కాదన్నారు. దీంతో ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ.. సమస్య శాశ్వత పరిష్కారానికి ఎంతమేరకు నిధులు అవసరమో అంత తాను అందజేస్తానని తెలిపారు. ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, పంపించాలని కార్పొరేటర్‌కు సూచించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గాయత్రి, ప్రతినిధులు హరిబాబు, ప్రేంబాబు, కోటేశ్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శమీ పూజ.. పాలపిట్ట శోభ



సలీంనగర్ బాబాసంస్థాన్‌లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, తదితరులు




సలీంనగర్‌లో జమ్మి తీసుకుంటున్న యువతి



ఇంద్రప్రస్థకాలనీలో అమ్మవారి నిమజ్జన ఊరేగింపు







మూసారాంబాగ్‌లో జమ్మి ఆకుతో యువతులు.. ధ్యాసాంజనేయ ఆలయం వద్ద దహనానికి ముందు రావణ ప్రతిమ

ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో దసరా వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జమ్మి పంచుకొని, పాలపిట్టను చూసి ఒకరికొకరు దసరా పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రావణ ప్రతిమ దహణ కార్యక్రమాల్లో

వైభవంగా దసరా మహోత్సవం

ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ ఆలయం, కర్మన్‌ఘాట్ ధ్యాసాంజనేయ ఆలయం, వనస్థలిపురంలో మీసేవ వెనక ప్రాంతంలో, మన్సూరాబాద్ పెద్ద చెరువు, సలీంనగర్ సాయిబాబా సంస్థాన్, మూసారాంబాగ్ దుర్గారాజరాజేశ్వరి త్రిశక్తి ఆలయం, హరిహరపురం త్రిశకి ఆలయ ప్రాంగణాల్లో నిర్వహించిన రావణ ప్రతిమ దహన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే యంత్రాంగం

క్విజ్ విజేతలకు బహుమతుల ప్రదానం



యువకుడికి ధ్రువీకరణపత్రం అందజేస్తున్న అజీజ్

సైదాబాద్, న్యూస్‌టుడే: ప్రవక్త మహమ్మద్ బోధన మానవుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని మస్జిద్-ఏ-హనాఫియా కమిటీ అధ్యక్షుడు, సన్‌షైన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీజ్ అన్నారు. యువత సరైన దారిలో నడిచేందుకు ప్రవక్త బోధనలు దోహదపడతాయని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన 'సీరత్-ఉన్-నబీ' క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపి, విజేతలుగా నిలిచిన వారికి ఆదివారంమ శంకేశ్వర్ బజార్ కూడలి మస్జిద్-ఏ-హనాఫియాలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. నగదు బహుమతులు, జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షుడు హసన్ బిన్ సాలేహ్, కోశాధికారి అయాజ్ జహీర్, కమిటీ ప్రతినిధులు అర్షద్, మహమూద్ సిద్ధిఖ్ పాల్గొన్నారు.

బాక్స్‌డ్రైన్ నిర్మాణ పనులు షురూ

ఈనాడు కథనానికి స్పందన



మలక్‌పేట ప్రభుత్వ ఉద్యోగుల గృహసముదాయం సీ-క్వార్టర్స్‌లో ఎట్టకేలకు బాక్స్‌డ్రైన్ పనులు ప్రారంభమయ్యాయి. గత నెలలో వర్షాలకు రహదారిపై మోకాలు లోతు వరద చేరడంతో.. వాహనదారులు నరకయాతన అనుభవించారు. 'వరద ఇలా..రాకపోకలు ఎలా?' శీర్షికన అప్పట్లోనే 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. బల్దియా అధికారులు స్పందించి, రూ.6 లక్షలతో బాక్స్‌డ్రైన్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. తాజాగా తవ్వకాలు ప్రారంభమయ్యాయి. త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, సైదాబాద్

మద్యం, గంజాయితో పార్టీ

నలుగురు యువతులు, ఇద్దరు యువకుల అరెస్టు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: మద్యం, గంజాయితో పార్టీ చేసుకుంటున్నా నలుగురు యువతులు, ఇద్దరు యువకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు-12 శ్రీరామ్‌నగర్‌లో ఓ ఇంట్లో గంజాయి తీసుకుంటున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. మేఘాలయ రాష్ట్రానికి చెంది నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న సయీద్ అబ్దుల్ వహీద్ సయీద్ అల్సకోటి (29), బిదలిన్ పౌష్ఠ డియో ఫ్రాంక్లిన్ తబహ(27), లిలి మేరీ మార్బినియాంగ్(26), బిట్టు చెటియా (37), బాబిల ఖర్బిన(32), రాజదీప్ మలకొ (22) పట్టుబడ్డారు. 13 గ్రాముల గంజాయి, 26 మద్యం సీసాలు, 8 ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఎంబీబీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశారు.

ఖేలో ఇండియా ఖోఖో తెలంగాణ జట్టుకు ఎంపిక



పిట్టల భావన

హయత్‌నగర్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పెద్దఅంబర్‌పేట పరిధిలోని రాజశ్రీ విద్యామందిర్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని పిట్టల భావన ఎంపికైంది. ఈ నెల 9న నల్గొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించి ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకూ తమిళనాడులో జరిగే పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భావనను రాష్ట్ర ఖోఖో సంఘం కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కె.మంజుల, జిల్లా కార్యదర్శి తోట జయప్రకాశ్, కోశాధికారి ముత్యాల మహేందర్, రాజశ్రీ విద్యామందిర్ యాజమాన్యం అభినందించారు.

నీటి మునిగి యువకుడి మృతి

వివాహమై ఆరు నెలలు.. భార్య మూడు నెలల గర్భిణి



శివకుమార్ యాదవ్

తూంకుంట (శామీర్‌పేట), న్యూస్‌టుడే: భార్య మూడు నెలల గర్భిణి.. పెళ్లై ఆరు నెలలకే ఓ యువకుడు ద్విచక్రవాహనం నుంచి అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృత్యువాత పడిన సంఘటన శామీర్‌పేట ఠాణా పరిధిలో జరిగింది. శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనాథ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూంకుంట పుర పాలికకు చెందిన కతిమిళ్ల శివకుమార్‌యాదవ్(30) మహేంద్ర లాజిస్టిక్ కంపెనీలో పని చేస్తున్నారు. కంపెనీలో శుక్రవారం జరిగిన దసరా వేడుకల్లో పాల్గొని రాత్రి ఇంటికి వచ్చారు. రాత్రి 9.30 గంటలకు ద్విచక్రవాహనంపై మిత్రులను కలిసేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. తెల్లవారినా ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో తూంకుంట పెద్ద చెరువు వద్ద శివకుమార్‌యాదవ్ ద్విచక్రవాహనం చెరువు గట్టుపై పడి ఉందని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలిపారు. వాహనం దెబ్బ తిన్నట్లు తెలుసుకుని శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు స్థానికుల సహాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టడంతో మృతదేహం లభ్యమైంది. శివకుమార్‌యాదవ్‌కు ఆరు నెలల క్రితమే వివాహమయ్యింది.

'త్రిలింగ' లఘుచిత్రం విడుదల



పోస్టర్ చూపుతున్న శంకరమ్మ, చిత్రంలో ప్రణయ్, అశ్విని పల్లికొండ తదితరులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఉస్మానియా ఫిలిమ్ క్లబ్ నిర్మించిన 'త్రిలింగ' లఘుచిత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ విడుదల చేశారు. ఈ చిత్రంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల కష్టాలు, ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు ప్రణయ్‌కుమార్ తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చేలా నిర్మించిన ఈ చిత్రం ఆదివారం నుంచి యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కథ, సహ దర్శకుడిగా అశ్విని పల్లికొండ, డీఓపీగా విజయ్ తలపతి వ్యవహరించగా కిరణ్ సంగీతం అందించారు. వంశీ కూర్పు, భీంవడాయ్ పాటలు, సుశోభన్ సౌండ్ డిజైన్ చేశారు. గాయకులు ఉజ్వల, సిరి, కిరణ్‌లు పాటలు పాడారు.

మద్యం మత్తులో నడిరోడ్డుపై నగ్నంగా మహిళ

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్ లోటస్‌పాండ్ పార్కు వద్ద రహదారిపై మద్యం మత్తులో నగ్నంగా పడి ఉన్న ఓ మహిళను ఫిల్మ్‌నగర్ పోలీసులు కుటుంబసభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ ఫస్ట్ లాన్సర్ ప్రాంతానికి చెందిన మహిళ (40) కొన్నాళ్లుగా మద్యానికి బానిసైంది. అతిగా తాగిన ఆమె శనివారం తెల్లవారుజామున నగ్నంగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 వాహనంలో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మద్యం మత్తులో ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులను పిలిపించారు. కొన్నాళ్లుగా తాగిన మైకంలో ఇంట్లోంచి వెళ్లిపోతుందని, వారు పోలీసులకు తెలిపారు. సదరు మహిళను పోలీసులు ప్రశ్నించగా, తనకున్న సమస్యల కారణంగా మద్యానికి బానిసైనట్లు తెలిపింది.

విమానాశ్రయంలో కదులుతున్న క్యాబ్‌లో మంటలు

శంషాబాద్, న్యూస్‌టుడే: నడుస్తున్న ఓ క్యాబ్‌లో మంటలు చెలరేగి దగ్ధమైన ఘటన ఆదివారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలోని ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం.. కె.మల్లికార్జున క్యాబ్ డ్రైవర్. తన వాహనంలో ప్రయాణించిన వారిని ఎయిర్‌పోర్ట్ పీటీబీ వద్ద వదిలేశాడు. తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా, ఎయిర్‌పోర్ట్ సోలార్ పవర్ ప్రాజెక్టు వద్దకు రాగానే కారు ఇంజిన్‌లో పొగలను గమనించిన వెంటనే వాహనాన్ని నిలిపేశాడు. కారులో నుంచి డ్రైవర్ దిగిన నిమిషాల్లోనే మంటలు ఎగిసిపడడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ఏఆర్ఎఫ్ఎఫ్, ట్రాఫిక్, ఆర్జీఐఏ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

కేపీహెచ్‌బీలో మలక్‌పేట వాసి దుర్మరణం

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: మలక్‌పేటకు చెందిన ఓ వృద్ధుడు కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు, బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేటకు చెందిన కేఎన్ శర్మ(85) రోజూ అమీర్‌పేటలో ఉంటున్న తన మనుమరాలు దగ్గరికి వస్తుంటాడు. ఆదివారం సైతం అలాగే వచ్చాడు. మలక్‌పేటకు వెళ్తున్నానని కుటుంబసభ్యులకు చెప్పి.. కేపీహెచ్‌బీలోని నెక్సెస్ మాల్‌కు వచ్చాడు. ఈక్రమంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. హైటెక్ సిటీలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మాల్ సర్కిల్‌లో శర్మ ఆర్టీసీ బస్సులోని రోడ్డుపై కిందపడిపోయాడా? లేక బస్సు ఢీకొట్టిందా అనేది తెలుసుకోవడానికి పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలిస్తున్నారు.

విద్యుత్తు తీగలు తగిలి క్లీనర్..

శామీర్‌పేట, న్యూస్‌టుడే: డీసీఎం వాహనం టైర్ పంక్చర్ కావటంతో వాహనంపై ఉన్న స్టెప్నీని కిందకు దింపుతుండగా.. ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి ఓ క్లీనర్ మృతి చెందాడు. శామీర్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. .మేడ్చల్ మండలం రాయిలాపూర్‌కు చెందిన డీసీఎం క్లీనర్ ఆదిల్ (28) ఈ నెల 10న గ్రామం నుంచి కరీంనగర్‌కు లోడ్‌ను తీసుకెళ్లాడు. అక్కడి అన్‌లోడ్ చేసి రాజీవ్ రహదారి మీదుగా తిరుగు ప్రయాణమయ్యాడు. శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ దగ్గరకు రాగానే, డీసీఎం టైర్ పంక్చర్ అయింది. టైర్‌ను దింపుతున్నపుడు విద్యుత్తు తీగలను గమనించలేదు. విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడి మృతి

బండ్లగూడ: భారాస నేత, నాగోల్ డివిజన్ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బండ్లగూడకు చెందిన అనరాసి శ్రీరాములు(45) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. మూడు రోజుల కిందట గుండె నొప్పితో కామినేని ఆసుపత్రిలో చేరారు. ఆరోగ్యం విషమించి ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు మృతి చెందాడు. గతేడాది నవంబరులో శ్రీరాములు భార్య సైతం అనారోగ్య కారణాలతో మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను పలువురు స్థానిక భారాస నేతలు పరామర్శించారు.

రెండో విడత పాఠ్య పుస్తకాలొచ్చాయ్



పుస్తకాలు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో రాధాకృష్ణ

సైదాబాద్, న్యూస్‌టుడే: మలక్‌పేట నియోజకవర్గ పరిధిలో దసరా సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో రెండో విడద పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనున్నారు. ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో చదివే విద్యార్థులకు ఆంగ్లం-తెలుగు, ఆంగ్లం-ఉర్దూ భాషల్లో ముద్రించిన పుస్తకాలు అందజేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఏడాది జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభంలో తొలి విడతగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. రెండో విడతగా సెప్టెంబరు చివరి వారంలో పాఠ్య పుస్తకాలు సంబంధిత పాఠశాలలకు చేరుకున్నాయి. 90 శాతం పుస్తకాలు విద్యార్థులకు పంపిణీకి సిద్ధం చేయగా, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రెండు రకాల పుస్తకాలు అందాల్సి ఉందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 23 ప్రాథమిక, 14 ఉన్నత పాఠశాలలు సైదాబాద్, చార్మినార్, హిమాయత్‌నగర్ విద్యాజోన్లలో ఉన్నాయి.

15 నుంచి పంపిణీ..: మంగళవారం పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తారు. ఆంగ్లం, హిందీ, తెలుగు, ఉర్దూ భాషల్లో ముద్రించిన పాఠ్య పుస్తకాల మొదటి విడతలో పంపిణీ పూర్తి చేశారు. మొదటి విడత తరహాలోనే పంపిణీ చేయనున్నారు. అక్టోబరు మొదటి వారంలోనే సైదాబాద్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్-1 (ఐఓఎస్-1) పరిధిలో గవ్వి వరప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్-2 (ఐఓఎస్-2) పరిధిలో అస్రా ఫాతిమా తదితరులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పుస్తకాలు అందజేశారు. తొలి విడతగా పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాల్లో ముందుమాట మార్చకుండా ముద్రించడంతో, వాటిని అప్పట్లోనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ దఫా ఏవిధమైన పొరపాట్లు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

సైదాబాద్ జోన్‌లో ఇలా..
(ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు..)

పరిధి	తొలివిడత	రెండో విడత
ఐఓఎస్–1	19,525	8,300
ఐఓఎస్–2	22,896	10,500
మొత్తం	42,421	18,800



OWAISI COLLEGE OF NURSING
(Established by DAR-US-SALAM Educational Trust, Hyd)

ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2024-25

Course	Quota	Duration	Eligibility
1) GNM Nursing	CQ&MQ	(3 Years)	10+2 Pass with Bi.PC (MPHW & Bridge Course)
2) B.Sc. Nursing	MQ	(4 Years)	10+2 Pass with Bi.PC & NEET Qualified
3) M.Sc. Nursing	MQ	(2 Years)	B.Sc(N)/ Post B.Sc (N)

The prescribed Application form can be obtained and submitted from 14-10-2024 to 15-10-2024 from the Administrative Office, Deccan College of Medical Sciences, Hyderabad - 500 058.

Timings: 11:00 A.M. to 3:00 P.M. Contact No. 9100005894

For further details, Please Visit:
Administrative Office, Ground Floor,
DECCAN COLLEGE OF MEDICAL SCIENECES CAMPUS
OWAISI HOSPITAL & RESEARCH CENTRE,
Santosh Nagar, Hyderabad 500 058
PRINCIPAL

'త్రిలింగ' లఘుచిత్రం విడుదల



పోస్టర్ చూపుతున్న శంకరమ్మ, చిత్రంలో ప్రణయ్‌కుమార్, అశ్విని పల్లికొండ తదితరులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఉస్మానియా ఫిలిమ్ క్లబ్ నిర్మించిన 'త్రిలింగ' లఘుచిత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ విడుదల చేశారు. ఈ చిత్రంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల కష్టాలు, ఇబ్బందులను కళ్లకుకట్టినట్లు చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు ప్రణయ్‌కుమార్ తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చేలా నిర్మించిన ఈ చిత్రం ఆదివారం నుంచి యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కథ, సహ దర్శకుడిగా అశ్విని పల్లికొండ, డీఓపీగా విజయ్ తలపతి వ్యవహరించగా కిరణ్ సంగీతం అందించారు. వంశీ కూర్పు, భీంవడాయ్ పాటలు, సుశోభన్ సౌండ్ డిజైన్ చేశారు. గాయకులు ఉజ్వల, సిరి, కిరణ్‌లు పాటలు పాడారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

ఉమ్రా యాత్రికులకు వీడ్కోలు



జెండా ఊపి వీడ్కోలు పలుకుతున్న చిన్నారులు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఇస్లాం మతస్థులు తమ జీవితంలో ఒక్కసారైనా హజ్, ఉమ్రా పుణ్యక్షేత్రాలను దర్శించాలని ఎంఐఎం పార్టీ మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఇన్‌ఛార్జి మహమ్మద్ రహమత్ ఉల్లా తయ్యాబ్ పేర్కొన్నారు. ఆదివారం ఉమ్రాకు బయల్దేరిన 50 మంది యాత్రికులకు శంషాబాద్ విమానాశ్రయంలో చిన్నారులతో కలిసి ఆయన జెండా ఊపి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మహమ్మద్ ఫయాజ్ అలీ పాల్గొన్నారు.

దసరా సంబరం.. రావణ దహనం



చాంద్రాయణగుట్ట: హాజరైన భక్తజనం




చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



గుడిమల్కాపూర్: జగన్మాత శోభాయాత్రలో మహిళలు



అబిడ్స్: వేడుకలో దత్తాత్రేయ, సీపీ సీవీ ఆనంద్ తదితరులు



లాల్‌దర్వాజా ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు



రావణుని భారీ ప్రతిమ దహనం..



రామలక్ష్మణ, హనుమాన్ వేషధారులు



అమ్మాపూర్‌లో..



బెంగాలీ మహిళల పూజలు



చింతలబస్తీ: వేడుకలో ఎంఎల్‌సీ ఎంఎస్ ప్రభాకర్ రావు



గౌలిపురా బతుకమ్మ బావి వద్ద..



సుల్తాన్‌షాహీ: ఊరేగింపు..

చెడుపై మంచికి జరిగిన విజయ సూచికంగా 'దసరా' పండుగను పాత నగరంలో ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఉత్సాహంగా జరిపారు. పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం నుంచి అమ్మవారి ఆలయాలు భక్తులకు కిటకిటలాడాయి. శమీ వృక్షం, ఆయుధ పూజలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. పలుచోట్ల రావణ దహన కార్యక్రమాలను చేపట్టారు. – న్యూస్‌టుడే బృందం



అబిడ్స్‌లో రావణ దహనానికి హాజరైన భక్తులు



తాళ్లగడ్డలో...

వైభవంగా మహాకుంభాభిషేక ఉత్సవం



చెన్నమల్లికార్జున స్వామి వద్ద బ్రహ్మసూత్ర శివలింగం

కేశవగిరి, న్యూస్‌టుడే: పాతబస్తీ చాంద్రాయణగుట్టపై కొలువుదీరిన చారిత్రక ప్రసిద్ధి చెందిన భ్రమరాంబదేవి సమేత చెన్నమల్లికార్జునస్వామి దేవస్థానంలో రుద్రయాగ సహిత సహస్ర చండీయాగ పూర్వక 'మహాకుంభాభిషేక ఉత్సవం' వైభవంగా జరిగింది. 3న ప్రారంభమైన ఉత్సవాలు విజయదశమి రోజున పరిపూర్ణమయ్యాయి. దేశంలోని వివిధ ఆలయాల నుంచి వచ్చిన 35 మంది పండితులు త్రైవారీను మోక్షముగా, సవాహ్నిక దీక్షతో, శాస్త్రోక్తంగా చండీ హోమాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు.

దేవతామూర్తుల ప్రతిష్ఠాపనలు

ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో చెన్నమల్లికార్జున స్వామి చెంత నూతన 'బ్రహ్మ సూత్ర శివలింగం' శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ప్రధానార్చకులు కోటి హరికిషన్‌కుమార్ ఆధ్వర్యంలో విస్తరించిన ఆలయ ప్రాంగణంలో దక్షిణామూర్తి, కాలభైరవ నూతన విగ్రహాలను శనివారం ఏర్పాటు చేశారు.

1008 కలశాలతో...

పది రోజులుగా 1008 కలశాలను స్థాపించి ప్రత్యేక పూజలు చేయించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కలశాల జలంతో దేవతలను అభిషేకించారు. అనంతరం మహాహారతి, శోభాయాత్ర, అన్నప్రసాద వితరణతో ఉత్సవాలు ముగిశాయి.

కనులపండువగా రథోత్సవం



ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథయాత్ర

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: గౌలిపురాలోని లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామి వారి రథోత్సవం కనులపండువగా సాగింది. మంగళవాయిద్యాలు, భజనగీతాల మధ్య పురవీధుల్లో స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. సుల్తాన్‌షాహీ జగదాంబ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్రగా తరలివచ్చిన రామలక్ష్మణ ఆంజనేయ వేషధారులు రావణ ప్రతిమను దహనం చేశారు. మంగళవారం ప్రత్యేక పూజలు, పంచసూక్త హోమం, చక్రస్నానం, ద్వాదశ ఆరాధనతో ఉత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా, గౌలిపురా మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, దేవాలయ కమిటీ ఛైర్మన్ రాకేశ్ తివారి, లక్ష్మీనారాయణ ఆలయ ఛైర్మన్, ధర్మకర్త శేషాద్రి అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు.

హరియాణా గవర్నర్‌కు సత్కారం

వనస్థలిపురం: హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయను విశ్వకర్మ సంఘం ప్రతినిధులు సత్కరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన అలయ్-బలయ్ కార్యక్రమంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించినట్లు తెలిపారు. గవర్నర్‌ను సత్కరించిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు కౌలె జగన్నాథం, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ సలహాదారు కనపర్తి లక్ష్మణాచారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి తదితరులు ఉన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: (ఆదివారం నాటి ధరలు, కిలో రూ.లో) టమాటా 51, వంకాయ 35, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజీ 23, బీన్స్ 115, క్యారెట్ 33, దొండ 28, చిక్కుడుకాయ 55, గోకరకాయ 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 60. ఆలుగడ్డ 36, కీర 18 దోసకాయ 40, సొరకాయ 15, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 45, చామగడ్డ 40.

తెలంగాణ సంస్కృతి కళ్లముందు కదలాడేలా అలయ్ బలయ్



నారాయణగూడ, న్యూస్‌టుడే: హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం తెలంగాణ సంస్కృతిని కళ్లముందు కదలాడేలా చేసింది. ప్రధానంగా కమ్మరి, కుమ్మరి, కంసలి, చేనేత, వడ్రంగి ఇలా వివిధ చేతివృత్తులకు సంబంధించిన స్టాళ్లు నవతరానికి గత వైభవాన్ని పరిచయం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వివిధ రాష్ట్రాల గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, హరిబావు భగాడె, సీహెచ్ విజయశంకర్, గుర్మీత్ సింగ్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులకు పాల్గొన్నారు. అలాగే జానపద కళాకారులు తమ ప్రదర్శనలతో ఉర్రూతలూగించారు.

వంటల ఘుమఘుమలు.. 'అలయ్ బలయ్'కి పాల్గొన్నవారందరికీ దాదాపు 60 రకాల తెలంగాణ వంటకాలు వడ్డించారు. అందులో యాట కూర, యాట వేపుడు, జొన్న రొట్టెలు, సర్వపిండి, మక్క గారెలు, నాటుకోడి పులుసు, రొయ్యల వేపుడు, చేపల పులుసు, ఎండుచేపల కూర, బోటి కూర, తలమాంసం, పాయా, లివర్ ఫ్రై, పచ్చి పులుసు తదితర వంటకాలు వడ్డించారు.

పూల పండగ.. మది నిండుగా



సుల్తాన్‌షాహీలో..



బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



లాల్‌దర్వాజాలో చిన్నారులు


పాతనగరంలో బతుకమ్మ వేడుకలు శనివారం వరకు కొనసాగాయి. మహిళలు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చారు. వాటిని ఒక చోటకు చేర్చి ఆట పాటలతో సందడి చేశారు. అనంతరం నిమజ్జనం చేశారు. – న్యూస్‌టుడే బృందం



పాతబస్తీలో..

శిథిల నిర్మాణాలు.. బల్దియా నోటీసులు

మలక్‌పేట నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన నిర్మాణాల విషయంలో బల్దియా అప్రమత్తమైంది. గత నెలలో వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలోని నిర్మాణాలను గుర్తించేందుకు సర్వే చేసింది. అందులో భాగంగా గుర్తించిన నిర్మాణాల యజమానులకు నోటీసులు అందజేస్తోంది. మలక్‌పేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రహరీతో పాటు పక్కనే ఉన్న సీ-క్వార్టర్స్ గృహాలు సైతం కూలేందుకు సిద్ధంగా ఉండటంతో నోటీసులు జారీ చేశారు.
– న్యూస్‌టుడే, సైదాబాద్



క్రీడా పరికరాల ఊసేదీ..?

అధ్వానంగా మైదానాలు

కేశవగిరి, న్యూస్‌టుడే: పాతబస్తీలోని మైదానాలు క్రీడాపరికరాలకు నోచుకోవడం లేదు. ఆహ్లాదాన్ని పంచాల్సిన మైదానాలు చెత్త, పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారాయి. తాగుబోతులు, జూదరులకు అడ్డాగా మారాయి. బహిరంగమూత్ర విసర్జనశాలలుగా మారడంతో కనీసం మైదానాల్లోకి వెళ్లే పరిస్థితి లేదు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ క్రీడా విభాగం అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.



పరికరాలు లేని ఘాజిమిల్లత్‌కాలనీ మైదానం

ఇదీ పరిస్థితి

చాంద్రాయణగుట్ట పాత ఠాణా వెనుక మైదానం తాగుబోతులకు అడ్డాగా మారింది. పగటి పూటే పేకాట ఆడుతూ పలుమార్లు పోలీసులకు పట్టుబడ్డారు. మైదానంలో పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి అధ్వానంగా మారింది. మైదానానికి రెండు వైపులా ఉన్న గేట్లు ధ్వంసమయ్యాయి. రహదారులు రాళ్లు తేలి నడవడానికి వీల్లేకుండా ఉంది. నిర్వహణకు గతంలో నిర్మించిన గది చెత్తకు నిలయంగా మారింది.

● బార్కస్‌లోని మైసారం మైదానం గేటు లేకపోవడంతో యువకులు ద్విచక్ర వాహనాలను తిప్పుతున్నారు. వ్యాయామ, ఆటపరికరాలు ఏర్పాటు చేయలేదు. గత్యంతరం లేక క్రికెట్‌కు పరిమితమవుతున్నారు. మైదానం ముందు డ్రైనేజీ పొంగుతూ పక్కనే పేరుకున్న చెత్తకుప్పల్లోకి చేరుతోంది.



చాంద్రాయణగుట్టలో పిచ్చిమొక్కలు, పాత సామగ్రి

● ఘాజిమిల్లత్‌కాలనీ ప్రవేశ ద్వారం ఎదుట చెత్తకుప్పలు పేరుకున్నాయి. మైదానానికి వచ్చే వారు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు.

● నర్కిపూల్‌బాగ్‌లోని మైదానం గేటు ధ్వంసమైంది. బురద పేరుకు పోవడంతో పిల్లలు ఆడుకోవడానికి అవస్థలు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం నడకకు వచ్చే వారికి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.

మాసబ్‌ట్యాంక్‌లో ఉద్రిక్తత



ధర్నా చేస్తున్న హిందూ సంఘాల నేతలు

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: మాసబ్‌ట్యాంక్ చాచా నెహ్రూ పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వారి మండపం వద్ద మాంసం ముక్క కనిపించడంతో శనివారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాంసం ముక్కలు వేసిన వారిని కఠినంగా శిక్షించాలని భాజపా హిందు సంఘాలు అర్ధరాత్రి వరకు ఆందోళను దిగాయి. వివరాల్లోకి వెళితే పార్కు సమీపంలో స్థానికులు అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి మండపం వద్ద మాసం ముక్కలు కనిపించాయి. సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ పరుశురాం తన సిబ్బందితో వెంటనే అక్కడికి చేరుకుని వాటిని తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. విషయం తెలుసున్న భజరంగ్‌దళ్ నేత లక్ష్మణ్, భాజపా నేతలు, ఇతర హిందూ సంఘాల ప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకుని ధర్నాకు దిగారు. పశ్చిమ మండలం డీసీపీ విజయకుమార్, బంజారాహిల్స్ ఏసీపీ వెంకటరెడ్డి ఇతర పోలీసు బృందాలు అక్కడికి చేరుకుని బందోబస్తు నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజీలను సేకరించారు. ఓ వీధి శునకం చెత్త కుండీలోంచి మాసం ముద్దను తీసకొని వెళుతూ, మండపం వద్ద వదలివెళ్లినట్లు స్పష్టంగా కనిపించింది. దీంతో ఆందోళనకారులు నిరసన విరమించారు.

రక్తదాన శిబిరం

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మాసబ్‌ట్యాంక్‌లోని ఖాజా మెన్షన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 770 రక్తదానం చేశారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఎంపీ అసదుద్దీన్ శిబిరాన్ని సందర్శించి, నిర్వాహకుడు నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌ను అభినందించారు.

రైలు ఢీకొని మేస్త్రీ మృతి

కేశవగిరి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో పట్టాలపైకి వెళ్లిన ఓ వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఈ సంఘటన పాతబస్తీ అల్-జుబైల్ కాలని, కబ్‌గీర్‌నగర్ వద్ద శనివారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, బస్తీవాసులు తెలిపిన వివరాల ప్రకారం... ఫలక్‌నుమా అమ్జద్దౌలా కాలనికి చెందిన సైదులు(39) వృత్తిరీత్యా మేస్త్రీ. మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా చిత్తు కాగితాలు పోగుచేసేవాడు. ఈ క్రమంలో శనివారం మద్యం తాగి కబ్‌గీర్ నగర్ ప్రాంతంలో రైలు పట్టాలపైకి వెళ్లాడు. రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. స్థానికుల సమాచారంతో బండ్లగూడ ఠాణా పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైలు ఢీకొన్న నేపథ్యంలో కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్క్రాప్ వ్యాపారి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఫాతిమానగర్‌లో 9న జరిగిన స్క్రాప్ వ్యాపారి మహ్మద్ సాజిద్ హత్య కేసులో నిందితుడిని ఫలక్‌నుమా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫలక్‌నుమా ఏసీపీ ఎం.ఎ. జావిద్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. మహ్మద్ సాజిద్(37), వట్టేపల్లికి చెందిన మహ్మద్ సిద్ధిఖ్(22) మూడేళ్ల క్రితం పక్కపక్క ఇళ్లలో ఉండేవారు. సిద్ధిఖ్ మృతుని భార్యతో ఫోన్‌లో తరుచుగా మాట్లాడేవాడు. దీంతో సాజిద్ ఆ ఇంటిని ఖాళీ చేసి మరో చోటకు మారాడు. ఏడాది క్రితం నుంచి మళ్లీ ఫోన్ మాట్లాడం మొదలుపెట్టాడు. ఇదే విషయమై పదిరోజుల క్రితం సాజిద్ తన భార్యతో గొడవ పడడంతో ఆమె తన సోదరుడు సబ్రమ్ ఇంటికి వెళ్లింది. తొమ్మిదో తేదీన సిద్ధిఖ్, సాజిద్ అతని సోదరులు స్థానిక శివాలయం వద్దకు వెళ్లారు. అక్కడ ఇద్దరి మధ్య గొడవ జరగడంతో నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో సాజిద్ కడుపులో పొడవడంతో మృతి చెందాడు. మృతుని సోదరుడు షేక్ అర్బాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించారు.

PUBLIC NOTICE

The public in general are here by informed that my client, has entered in to an Agreement Of Sale With JAGAN KUMAR KASHETTY S/o K Ramanadham, Aged: 48 years, Occ Business, R/o. H.No. 14-11-697, Kamati Pura, Jinsi Chowraha, Nampally, Hyderabad, T.S. (Aadhaar No: 3915 8119 9648) (PAN: AHEPK4238K). for the purchase of his owned and possessed All that House bearing Municipal No. 14-11-859 to 865/1 (Old Northern Portion of H.No. 14-11-859 to 865), admeasuring 183.00 Sq.yards, equivalent to 153 Sq.Meters, Situated at Nayee Basthi, Godeki Khabar, Beerbanbagh, Hyderabad, T.S. and bounded by: North: H.No. 14-11-855 to 858, South: Southern Portion of H.No. 14-11-859 to 865, East: Road, West: H.No. 14-11-782/1.

And also paid huge substantial amount to them as part sale consideration amount in pursuance of agreement of sale executed in between them.

If any person or persons are having any claim, right, interest, title and objections in any manner whatsoever in the above said property, may contact the undersigned along with written objections together with title deeds and all link and relevant documents within (Seven Days) from the Date of publication of this Notice, failing which the sale transaction will be completed as per schedule and there after no objection claim will be entertained in any manner what so ever.

Sd/- **RAHUL KUMAR JAIN,** B.A., LL.B.
Advocate/ Hyderabad.
Office at 5-3-672, SLN Complex, Flat 108, 1st Floor, Osman Gunj, Shanker Bagh, Hyderabad-12. **Cell No. 9700688087**

(c) eenadu

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

ఉమ్రా యాత్రికులకు వీడ్కోలు


విమానాశ్రయంలో యాత్రికులకు జెండా ఊపి వీడ్కోలు పలుకుతున్న చిన్నారులు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఇస్లాం మతస్థులు తమ జీవితంలో ఒక్కసారైనా హజ్, ఉమ్రా యాత్రలను చేయాలని ఎంఐఎం పార్టీ మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఇన్‌ఛార్జి మహమ్మద్ రహమత్ ఉల్లా తయ్యబ్ పేర్కొన్నారు. ఆదివారం ఉమ్రాకు బయల్దేరిన 50 మంది యాత్రికులకు శంషాబాద్ విమానాశ్రయంలో చిన్నారులతో కలిసి ఆయన జెండా ఊపి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మహమ్మద్ ఫయాజ్ అలీ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి: ఎమ్మెల్యే


ప్రకాష్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శంషాబాద్ మాజీ జడ్పీటీసీ తన్వీ

శంషాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. దసరా సందర్భంగా ఆదివారం శంషాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొలన్ సుష్మారెడ్డి, శంషాబాద్ మాజీ జడ్పీటీసీ సభ్యురాలు నీరటి తన్వీ, చంద్రారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, రాజు తదితరులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటడానికి సమాయత్తం కావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

చిన్న అనంతగిరి శివాలయంలో భారీ ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన


పాల్గొన్న ప్రణవ భక్త సమాజం సభ్యులు

రాజేంద్రనగర్: అత్తాపూర్ రాంబాగ్‌లోని చిన్న అనంతగిరి శివాలయంలో 83 అడుగుల ధ్వజస్తంభాన్ని శనివారం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఆరెస్సెస్ అధ్యక్షుడు భరత్‌కుమార్ హాజరయ్యారు. ప్రణవభక్త సమాజం అధ్యక్షుడు మోంద్ర నర్సింహ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, సుభాష్‌రెడ్డి, రామేశ్వర్‌రావు, సుధాకర్‌రెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

పేద కుటుంబానికి పుస్తెమెట్టెల అందజేత

కొత్తూరు: నిరుపేదకుటుంబానికి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు కొత్తూరు మాజీ జడ్పీటీసీ సభ్యురాలు ఎమ్మె శ్రీలత. ఎస్బీపల్లికి చెందిన వర్తపు కృష్ణయ్య 20ఏళ్ల క్రితం చనిపోయాడు. నాటినుంచి అతడి భార్య వెంకటమ్మ కుటుంబాన్ని పోషిస్తోంది. వారి కుమారుడు రాజేశ్ వివాహం నిశ్చయం కావడంతో శ్రీలత, సత్యనారాయణ దంపతులు ఆకుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు పుస్తెమెట్టెలను ఆదివారం అందజేశారు.

ఇష్టానుసారంగా రహదారుల తవ్వకాలు

ఇబ్బందుల్లో ప్రయాణికులు

నందిగామ, న్యూస్‌టుడే: గ్రామాలకు బీటీ రహదారి మంజూరు కోసం పాలకులు, అధికారులకు ఎన్నో వినతులు ఇస్తే తప్ప రోడ్డు మంజూరు కాదు. ఒకవేళ మంజూరైనా పనుల ప్రారంభానికి నెలలు ఎదురు చూడాల్సిందే.. ఇంత కష్టపడి రోడ్డు సాధించుకున్నా.. రోజుకో ఏజెన్సీ కేబుల్ కోసం పైపులైన్ ఏర్పాటు చేస్తామని ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి రోడ్డు ధ్వంసం చేస్తున్నారు. సంబంధిత అధికారులు అటుగా కన్నెత్తి చూడకపోవడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


వెంకమ్మగూడ శివారులో రోడ్డుపై మట్టిని వేయడంతో వాహన చోదకుల తిప్పలు


వీర్లపల్లి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ శివారులో రహదారిపై..

నందిగామ మండలంలో వెంకమ్మగూడ నుంచి వీర్లపల్లికి వెళ్లే రోడ్డు పక్కన కేబుల్ లైన్ కోసం పైపులు వేయడానికి ఓ ప్రైవేట్ ఏజెన్సీ తవ్వకాలు చేపట్టింది. అలా తవ్విన మట్టిని ఇష్టానుసారంగా రోడ్డుపై పారబోయడంతో అటుగా ప్రయాణించే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ★ సల్వేంద్రిగూడ నుంచి నందిగామ బైపాస్ వరకు ఏర్పాటు చేసిన బీటీ రహదారి పక్కన కూడా ఓ ఏజెన్సీ పది రోజులుగా తవ్వకాలు చేపట్టింది. ఆ మట్టిని రహదారిపై అడ్డుగా పోయడంతో గ్రామానికి వచ్చేవారు మేకగూడ, రంగాపూరుల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. ★ అంతిరెడ్డిగూడ నుంచి నందిగామ పాత జాతీయ రహదారి వరకు రోడ్డు పక్కన తవ్వకాలు చేపట్టడంతో మార్గంలో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ★ కొత్తూరు పురపాలిక నుంచి దర్గా రోడ్డు వరకు మట్టిని తవ్విన ఏజెన్సీలు బీటీపై మట్టిని కొంత వరకు అలాగే వదిలేయడంతో ద్విచక్ర వాహనచోదకులు అదుపుతప్పి కిందపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి వాహనాలకు అడ్డుగా మట్టిని వేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకుని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

–హేమంత్, ఏఈ పంచాయతీరాజ్‌శాఖ, నందిగామ

నందిగామ మండలంలో అంతర్గతంగా వివిధ పైపులైన్, కేబుల్ లైన్లు ఏర్పాటు చేసేందుకు రహదారి పక్కన తవ్వకాలు జరిపేందుకు మూడు ప్రైవేట్ ఏజెన్సీలు అనుమతులు తీసుకున్నాయి. తవ్వకాలు జరిపిన మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించాలి. వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా ఉంటూ వాటిపై చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్: 8008573330
శంకర్‌పల్లి : 8008573266
షాద్‌నగర్: 8008573907
శంషాబాద్: 9963096353

రాజేంద్రనగర్, షాద్‌నగర్, కేశంపేట, న్యూస్‌టుడే:

? పద్మశాలిపురం బస్తీ వివేకానంద విగ్రహం వద్ద నీటి ట్యాంకు సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పెద్ద ఎత్తున చెత్త వేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది సైతం బస్తీలో సేకరించిన చెత్తను తెచ్చి అక్కడ వేస్తుండటంతో అది పేరుకుపోయి దుర్వాసన వాపిస్తోంది. –విఠల్, పద్మశాలిపురం

✓ ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయొద్దని ప్రచారం చేస్తున్నా కొన్ని చోట్ల వేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సిబ్బందిని పంపి అక్కడ చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
–రవికుమార్, ఉపకమిషనర్, రాజేంద్రనగర్ సర్కిల్

? పట్టణంలోని రాఘవేంద్రకాలనీ వెనుక భాగంలోకి పైకాలనీల నుంచి వచ్చే మురుగు వదులుతున్నారు. ఇక్కడ కాలువ లేకపోవడంతో వర్షాలకు ఆ మురుగు ఇళ్లలోకి చేరుతోంది. – కె.రాములు, కాలనీవాసి

✓ ఇక్కడ కాలువ నిర్మాణం ప్రతిపాదనలో ఉంది. త్వరలోనే నిర్మించి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తాం. –నరేందర్, పురపాలిక ఛైర్మన్

? కేశంపేటలోని కాకునూరు కూడలి నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు రహదారి అంచునే వర్షపునీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. షాద్‌నగర్ ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుల తరబడి గుంతల్లో నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. –కేశంపేట గ్రామస్థులు

✓ ఆ ప్రదేశంలో ఉన్న కల్వర్టు పాడవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వాన నీరు నిలవకుండా గ్రామ పంచాయతీ దృష్టిసారించింది. ఆ రహదారి ఆర్‌అండ్‌బి పరిధిలో ఉన్నందున ఆ శాఖ అధికారులతో మాట్లాడతాం.
–విద్యావతిదేవి, పంచాయతీ కార్యదర్శి, కేశంపేట

ఇదేం చెత్త నిర్వహణ..?



దారి కనిపించనంతగా చెత్తతో పేరుకు పోయిన ఈ ప్రాంతం కొత్తూరు పారిశ్రామిక ప్రాంతంలోనిది. విశాలమైన స్థలమున్నా లోనికి వెళ్లి ఓ చోట డంపు చేయాల్సిన చెత్తను ఇలా రోడ్డుపై పారబోస్తున్నారు. దీంతో సమీపంలోని ట్రాన్స్‌కో కేంద్రం, ఇతర పరిశ్రమలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు చెత్త నిర్వహణపై దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కొత్తూరు

రహదారి ఇలా.. ప్రయాణించేదెలా..?



వికారాబాద్ ప్రధాన రహదారి నుంచి ఆలూరు గ్రామానికి వెళ్లే రోడ్డంతా పాడైంది. అడుగడుగునా గుంతలమయంగా మారడంతో వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. రాత్రి సమయాల్లో ప్రమాదాల బారిన పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని వేడుకుంటున్నారు.

-న్యూస్‌టుడే, చేవెళ్ల

ఇళ్ల మధ్య మురుగు.. భరించలేని దుర్గంధం



నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని జంగోనిగూడ పృథ్వీ కాలనీలో పూర్తి స్థాయిలో అంతర్గత మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వస్తున్న మురుగునీరు ఒకచోట చేరి కంపు కొడుతోంది. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. దోమల వ్యాప్తి అధికమై రోగాలు విజృంభిస్తున్నాయంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నందిగామ

రూ. 3.79 లక్షలు పలికిన అమ్మవారి చీర


రవికి అమ్మవారి ముక్కు పుడకను అందజేస్తున్న నిర్వాహకులు

రాజేంద్రనగర్, శంషాబాద్, న్యూస్‌టుడే: దేవి శరన్నవరాత్రుల్లో పూజలందుకున్న అమ్మవారి చీరలు, ముక్కు పుడకలను వేలం పాటలో దక్కించుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు. రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలిపురం భూలక్ష్మమ్మ ఆలయంలో నిర్వహించిన వేలం పాటలో అమ్మవారి చీరను పద్మశాలిపురం బస్తీకి చెందిన గంజిలాలీశ్వర్ రూ.3.79 లక్షలకు దక్కించుకున్నారు. పెద్దగోల్కొండలో అదే గ్రామానికి చెందిన దేశపాగ రవి రూ.2.02 లక్షలకు, బహదూర్‌గూడలో దేవేందర్ రూ.2.01 లక్షలకు అమ్మవారి ముక్కు పుడకలను వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు చేసిన అర్చకుల సమక్షంలో అమ్మవారి ముక్కు పుడకలను వారికి నిర్వాహకులు అప్పగించారు. బ్యాండ్ మేళాలతో వాటిని ఊరేగింపుగా ఇళ్లకు తీసుకెళ్లారు.

వాలీబాల్ పోటీ విజేతలకు బహుమతులు

కేశంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ పోటీలో విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. రంగారెడ్డితో పాటు పొరుగు జిల్లాల నుంచి 12 జట్లు పాల్గొన్నాయి. విజేతగా షాద్‌నగర్ టీం, రన్నర్‌గా కేశంపేట జట్టు నిలిచింది. మహిళల విభాగంలో నల్గొండ టీం మొదటి స్థానంలో, తలకొండపల్లి జట్టు రెండో స్థానంలో నిలిచింది. విజేతలకు దాతలు రమణగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, లాయఖ్ నగదు బహుమతులు అందించారు. ★ చింతకుంటపల్లి గ్రామంలో దసరా పండగ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో యువతకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన పోటీల్లో విజేత రాజు, రన్నర్ నరేశ్ టీమ్‌లకు పార్టీ అధ్యక్షుడు అనెమోని మల్లేశ్ ఆదివారం నగదు బహుమతులు అందజేశారు.

ముగిసిన జైభీమ్ క్రికెట్ టోర్నమెంట్

కొందుర్గు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఈ నెల 5నుంచి 12 వరకు నిర్వహించిన జైభీమ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ శనివారం ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, కృష్ణ, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, నరేందర్, రాజేశ్‌పటేల్, సుందర్, రఘు, ప్రభాకర్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అసోసియేషన్ కమిటీ నియామకం

మొయినాబాద్, న్యూస్‌టుడే: మొయినాబాద్ మండలం పెద్దమంగళారంలోని విజయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా నియామకమైంది. స్థానిక హనుమాన్ ఆలయ ప్రాంగణంలో 2024- 26 రెండేళ్ల కాలపరిమితికి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా వీరారెడ్డిలతో పాటు పలువురు కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.

వైభవంగా విజయదశమి వేడుకలు


రావణ దహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


గంధంగూడలో రావణ దహనం

రాజేంద్రనగర్, నార్సింగి, మణికొండ, కాటేదాన్, బండ్లగూడజాగీర్, షాద్‌నగర్, షాబాద్, కొందుర్గు, న్యూస్‌టుడే: చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా చేసుకునే దసరా పండగను శనివారం రాజేంద్రనగర్, షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా ఆలయాల వద్ద జమ్మిచెట్టుకు పూజలు చేశారు. అనంతరం చెడుపై మంచి విజయానికి సూచనగా జమ్మిని పంచి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పలుచోట్ల రావణ దహన కార్యక్రమాలు చేపట్టారు. మైలార్‌దేవుపల్లి పల్లెచెరువు వద్ద నిర్వహించిన దసరా ఉత్సవాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విజయదశమి సందర్భంగా శనివారం షాద్‌నగర్‌లో వీహెచ్‌పీ క్షేత్రప్రముఖ్ బండారి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక శివమారుతి ఆలయం నుంచి ఫరూక్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. వెంకటేశ్వర ఆలయంలో జమ్మిపూజ, పల్లకిసేవ, రావణదహనం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పురపాలిక ఛైర్మన్ కొందూటి నరేందర్, శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. మణికొండలో శనివారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారమే బతుకమ్మ వేడుకలు జరగ్గా రెండురోజుల అనంతరం ఇక్కడ నిర్వహించడం కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది.


నార్సింగిలో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న అశోక్‌యాదవ్, జెల్లి వెంకటేష్ తదితరులు


చందన్‌వెల్లిలో నిమజ్జనానికి తరలివెళ్తున్న అమ్మవారు


జిల్లేడు చౌదరిగూడెం మండలం వీరన్నపేటలో శోభాయాత్రలో ఏకరూప దుస్తుల్లో మహిళలు


షాద్‌నగర్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్


జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి


అత్తాపూర్ రామాలయంలో..

గంగమ్మ ఒడికి దుర్గమ్మ.. భక్తిశ్రద్ధలతో నిమజ్జనాలు

రాజేంద్రనగర్, మణికొండ, నార్సింగి, చేవెళ్ల, కొత్తూరు, షాబాద్, జిల్లేడుచౌదరిగూడెం: తొమ్మిదిరోజులుగా నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ సందర్భంగా పలుచోట్ల యువకులు, మహిళలు ఏకరూప దుస్తులు ధరించి ఊరేగింపుల ముందట నృత్యాలు, భజనలు చేస్తూ ముందుకెళ్లారు. చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారి తెప్ప సేవ (చక్రతీర్థం) నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చేవెళ్ల రచ్చబండ వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహ శోభాయాత్ర కనులపండువగా జరిగింది. స్థానిక కోనేరులో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.


మణికొండలో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న యువతి


కోకాపేటలో రావణదహన కార్యక్రమంలో నాయకులు


చేవెళ్ల కోనేరులో వేంకటేశ్వర స్వామి తెప్ప సేవ


కొత్తూరులో అట్టహాసంగా దుర్గామాత ఊరేగింపు

పట్టణాన్ని వీడింది.. పల్లెల్లో మొదలైంది

షాద్‌నగర్ పరిసర గ్రామాల్లో జోరుగా కల్తీ కల్లు విక్రయం

షాద్‌నగర్, న్యూస్‌టుడే: కల్తీ కల్లు.. గతంలో ప్రాణాలను హరించడమే కాదు.. వ్యసనపరులను పిచ్చివాళ్లను చేసింది.. దీనికి కారణం కల్లులో కలిపే డైజోఫాం.. ఆబ్కారీ అధికారుల వరస దాడులతో షాద్‌నగర్‌లో కల్తీ జోరు తగ్గింది.. కానీ క్రమంగా పల్లెలకు పాకింది. దీంతో పట్టణ వాసులు పరిసర గ్రామాలకు వెళ్లి కల్లు తాగుతున్నారు. మళ్లీ ఆబ్కారీ అధికారులు దాడులు చేస్తారనే ఉద్దేశంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు షాద్‌నగర్‌లోని గీత కార్మికుల నాయకులు రంగంలోకి దిగారు.

ఇదీ కల్లు కథ..: కొన్నేళ్ల క్రితం వరకు షాద్‌నగర్ పరిధిలో కల్తీ కల్లు విపరీతంగా ఉండేది. గీతకార్మికులు గుడ్‌విల్ విధానంలో ఇతరుల చేతికి దీనిని అప్పగించడంతో వారు డైజోఫాం వంటివి కలిపి కల్లుప్రియులను దానికి బానిసలుగా మార్చేవారు. కొన్ని సార్లు కల్లులో ఎలుకలు కూడా బయటపడడంతో దాన్ని 'ఈనాడు' అప్పట్లో కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చింది. కల్లు తాగి పిచ్చివారిగా ప్రవర్తించే తీరును కూడా ఉదాహరణలుగా చూపింది. ఈ క్రమంలో వరస దాడులు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు పలు దుకాణాలపై కేసులు నమోదు చేశారు. దీంతో గీత కార్మికులు కల్లును తమ ఆధీనంలోకి తీసుకుని కల్తీ లేకుండా విక్రయించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

పల్లెకు పాకిన కల్తీ: పట్టణంలో కల్తీ కల్లు విక్రయాలు లేకపోవడంతో సమీప గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మకందారులు కల్లును కల్తీచేసి కల్లు ప్రియులను ఆకర్షిస్తున్నారు. షాద్‌నగర్ పురపాలిక పరిధిలోని చటాన్‌పల్లి, సోలీపూర్ గ్రామాలతో పాటు లింగారెడ్డిగూడ, నాగులపల్లి, హాజిపల్లి వంటి గ్రామాల్లో ఈ కల్తీ కల్లు దందా జోరుగా కొనసాగుతోంది. దీంతో కల్తీకల్లుకు బానిసైన పట్టణ వాసులు సాయంత్ర వేళల్లో గ్రామాల బాట పడుతున్నారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని కల్లు దందా చేసేవారికి నష్టాలు తప్పడం లేదు. దీన్ని గుర్తించిన గీతకార్మికులు రంగంలోకి గ్రామాల్లోని కల్లు దుకాణదారులను కలిసి కల్తీ అమ్మకాలు జరపకూడదని సూచించారు. అదే కొనసాగితే ఆబ్కారీ అధికారులను రంగంలోకి దించుతామని హెచ్చరించారు.

ఆగిన కారును ఢీకొట్టిన ఆటో.. ఒకరి మృతి


ప్రమాదానికి గురైన ఆటో

నందిగామ, న్యూస్‌టుడే: రహదారిపై నిలిపి ఉన్న కారును అదే మార్గంలో వస్తున్న ఆటో వెనకాల నుంచి ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన నందిగామ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు నుంచి హైదరాబాద్‌వైపు వెళ్తున్న కారు డ్రైవర్ రవిబాబు నీరు తాగేందుకు మార్గమధ్యలో నందిగామ బైపాస్ రోడ్డు పక్కన తన వాహనాన్ని నిలిపాడు. అదే మార్గంలో నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలానికి చెందిన వెంకటయ్య(45), భార్య రాధిక మరో ముగ్గురు కుటుంబసభ్యులతో కలిసి ఆటోలో వస్తూ కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందగా మిగతా నలుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి, క్షతగాత్రులను శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

యువకుడి బలవన్మరణం

మొయినాబాద్, న్యూస్‌టుడే: తల్లి మృతిని జీర్ణించుకోలేక మనోవేదనకు చెందిన ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండలం ముర్తుజగూడ గ్రామానికి చెందిన సాయికుమార్(24) డ్రైవింగ్ చేస్తూ జీవిస్తున్నాడు. మూడు నెలల క్రితం అతడి తల్లి మృతి చెందడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలోనే శనివారం దసరా పండగ రోజున మధ్యాహ్నం ఇంట్లో ఎవరూలేని సమయంలో సాయికుమార్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మద్యం మత్తులో భార్యపై హత్యాయత్నం

మొయినాబాద్: మద్యం మత్తులో భార్యతో గొడవపడిన భర్త ఆమెను హత్య చేసేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ జి.పవన్‌కుమార్‌రెడ్డి వివరాల ప్రకారం.. చందానగర్ గ్రామానికి చెందిన బాబుజాన్ మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడవ పడుతున్నాడు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో మద్యం మత్తులో ఇంటికి వచ్చిన అతడు భార్య రిజ్వానతో గొడవపడ్డాడు. కోపోద్రిక్తుడైన బాబుజాన్ ఇంట్లో కూరగాయల కోసే కత్తి తీసుకొని ఆమె వీపులో పొడిచాడు. గమనించిన స్థానికులు, కుటుంబీకులు బాధితురాలని ఉస్మానియా దవాఖానకు తరలించారు.

విమానాశ్రయంలో నడుస్తున్న క్యాబ్‌లో మంటలు

శంషాబాద్, న్యూస్‌టుడే: నడుస్తున్న ఓ క్యాబ్‌లో మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన ఆదివారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలోని ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. అప్రమత్తమైన భద్రతాసిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం.. కె.మల్లికార్జున క్యాబ్ డ్రైవర్. తన వాహనంలో ప్రయాణించిన వారిని ఎయిర్‌పోర్ట్ పీటీబీ వద్ద వదిలేశాడు. తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా ఎయిర్‌పోర్ట్ సోలార్ పవర్ ప్రాజెక్టు వద్దకు రాగానే కారు ఇంజిన్‌లో పొగలను గమనించిన మల్లికార్జున వెంటనే వాహనాన్ని నిలిపాడు. కారులో నుంచి డ్రైవర్ దిగిన నిమిషాల్లోనే మంటలు ఎగిసిపడడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ఏఆర్ఎఫ్ఎఫ్, ట్రాఫిక్, ఆర్జీఐఏ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

మహేశ్వరం

•మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

పండగ వేళ నేతల ఇళ్ల వద్ద సందడి

అబ్దుల్లాపూర్‌మెట్, మంచాల, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన ఇంటి వద్ద సందడి నెలకొంది. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ఇంటి ఆవరణ కిటకిటలాడింది. శనివారం ఉదయం నుంచి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసానికి, తొర్రూర్ క్యాంపు కార్యాలయానికి భారీ స్థాయిలో జనం చేరుకున్నారు. గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ సీహెచ్ భాస్కర్‌చారి, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాసుగౌడ్ తదితరులు శుభ ఆకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు పుట్టినరోజు, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ◆ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపేందుకు భారస జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నివాసానికి ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ◆ మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ నివాసానికి కార్యకర్తలు, నాయకులు పోటెత్తారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

యాదగిరిగుట్ట అర్బన్, న్యూస్‌టుడే: మెదక్ లోక్‌సభ సభ్యుడు రఘునందన్‌రావు కుటుంబ సమేతంగా శనివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వయంభువుల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదం అందజేశారు.


ప్రభుత్వ విప్ అయిలయ్య, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న పూజారులు


మీర్‌పేటలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి..


చంద్రధన దుర్గామాత మండపంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


మీర్‌పేటలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి


చెల్లంపల్లిలో తల్లి పాదాలకు మొక్కుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్


ఆమనగల్లులో భాజపా నేత ఆచారి

వైభవంగా దసరా వేడుకలు


హోమం నిర్వహిస్తున్న భక్తులు



అనాజీపూర్‌లో ఊరేగింపు


కందుకూరు దాసర్లపల్లిలో జమ్మి పూజలు..


మజీద్‌పూర్‌లో..


మహేశ్వరంలో రావణ ప్రతిమ దహనం


తుర్కయంజాల్ కూడలిలో..


కొత్తపేట అష్టలక్ష్మి ఆలయ ప్రాంగణంలో..


బాటసింగారంలో..


మీర్‌ఖాన్‌పేటలో


ఆర్కేపురంలో రావణ దహనం చేస్తున్న ఆలయ ఛైర్మన్ సోమ సురేశ్


హాజరైన భక్తులు


నాదర్‌గుల్‌లో భాజపా నేత అందెల శ్రీరాములుయాదవ్


గుర్రంగూడలో అమ్మవారి లడ్డూ సొంతం చేసుకున్న నర్సింహ

మహేశ్వరం, యాచారం, తుర్కయంజాల్, అబ్దుల్లాపూర్‌మెట్, మంచాల, కందుకూరు, బాలాపూర్, ఆర్కేపురం, పెద్దఅంబర్‌పేట్, మీర్‌పేట, కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, న్యూస్‌టుడే: మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన వారితో బస్తీలన్నీ కళకళలాడాయి. ప్రతి ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. పిల్లలు, పెద్దలు మహిళలు.. దసరా పండగ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించారు. జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. జమ్మి ఆకులను గ్రామంలోకి తెచ్చుకొని ఒకరికొకరు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పిల్లలు పెద్దల ఆశీర్వచనాలు తీసుకున్నారు. సాయంత్రం మహేశ్వరం, రావిర్యాల, తుక్కుగూడ, మంఖాల్, అమీర్‌పేట, నాగారం, పెండ్యాల, కోళ్లపడకల్, తుమ్మలూరు, కందుకూరు, మంచాల తదితర గ్రామాలలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు..

విజయ దశమి రోజున మహేశ్వరంలో రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు శనివారం రాజరాజేశ్వరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో దుర్గా హోమం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు కమిటీ ఛైర్మన్ అల్లికుమార్, ఈవో మురళీకృష్ణ, ఆలయ పూజారులు వీరేశం, రాజు తదితరులు నిర్వహించారు. జమ్మిపూజ, రావణ దహనం కార్యక్రమంలో మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం శివగంగా రాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శమీపూజను పూజారి శ్రావణ్‌కుమార్ నిర్వహించారు. ◆ జమ్మి చెట్టుకు పూజలు చేసి బడంగ్‌పేట కార్పొరేషన్ ప్రజలు శనివారం దసరా పండగను ఘనంగా చేసుకున్నారు. నాదర్‌గుల్‌లో మహేశ్వరం భాజపా ఇంఛార్జి అందెల శ్రీరాములు.. జమ్మి కొమ్మకు పూజలు నిర్వహించి పండగ శుభాకాంక్షలు తెలిపారు. గుర్రంగూడలో అమ్మవారి ఊరేగింపు సందర్భంగా లడ్డూ, చీరను వేలం నిర్వహించారు. లడ్డూను రూ.1,84,444 రావుల నర్సింహ, అమ్మవారి చీరను 1,65,500 జక్కిడి సురేందర్‌రెడ్డి, కలశాన్ని రూ.43,000కు పుట్టగల్ల రాజు దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు కె.రాజవర్ధన్‌రెడ్డి, జె.గోవర్ధన్‌రెడ్డి, కె.హేమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సందడిగా శోభాయాత్ర


కటికపల్లిలో


దాసర్లపల్లిలో అమ్మవారి ఉరేగింపు


కొత్తూరులో..

కందుకూరు, న్యూస్‌టుడే: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత నిమజ్జనోత్సవాలు ఆదివారం పలు గ్రామాల్లో వైభవంగా జరిగాయి. మీర్‌ఖాన్‌పేట, కందుకూరు, నేదునూరు, లేమూరు, రాచులూరు, దెబ్బడగూడ, ఆగర్‌మియాగూడ, కొత్తూరు, కటికపల్లి తదితర గ్రామాల్లో ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిమలను ఊరేగించి కుంటల్లో నిమజ్జనం చేశారు.

ఘనంగా బొడ్రాయి పండగ


అబ్దుల్లాపూర్‌మెట్‌లో బోనాలతో భక్తులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఆదివారం బొడ్రాయి పండగను వైభవంగా నిర్వహించారు. బొడ్రాయి అమ్మవారికి గ్రామస్థులు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు అబ్దుల్లాపూర్ గ్రామానికి తరలి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మాజీ ఎంపీపీ బుర్ర రేఖగౌడ్, మాజీ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ చెరుకు కావ్యగౌడ్, గ్రామస్థులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.


అబ్దుల్లాపూర్‌మెట్‌లో అమ్మవారు

మృతుని కుటుంబానికి నేతల పరామర్శ

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు శివ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. అతని కుటుంబాన్ని మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మాజీ ఎంపీపీ నిర్మల పరామర్శించారు. అతని కుటుంబానికి ఉప్పల వెంకటేశ్ రూ.1.16 లక్షల చెక్కు అందించారు. అతని ఇద్దరు పిల్లలను తన ట్రస్టు నుంచి చదివిస్తానని వెంకటేశ్ భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబాన్ని భాజపా నేత టి.ఆచారి పరామర్శించారు.

యువతి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం: ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రామకృష్ణ వివరాల ప్రకారం.. లచ్చిదేవరగూడేనికి చెందిన కప్పరి సాలమ్మ(30) దసరా సందర్భంగా ఖానాపూర్‌లోని వాళ్ల అక్క ఇంటికి వచ్చింది. ఆమె మానసిక పరిస్థితి బాగాలేదు. ఆదివారం ఖానాపూర్‌లోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: రోడ్డుప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన ఆదిభట్ల ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈనెల 11న సాగర్ రహదారి తుర్కయంజాల్ కూడలి తులిప్స్ హోటల్ ఎదురుగా ఓ డీసీఎం వాహనం గుర్తుతెలియని వ్యక్తి(45)ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన అతడిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు ఈనెల 12న మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలియరాలేదు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కానిస్టేబుల్ హఠాన్మరణం

నాగారం, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని పసునూరులో గుండెపోటుతో పోలీస్ కానిస్టేబుల్ మృతిచెందారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన **చిత్తలూరి హరీశ్**(40) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దసరా పండగకు సొంత గ్రామమైన పసునూరుకు వచ్చి కుటుంబసభ్యులు, మిత్రులతో కలిసి సంతోషంగా గడిపారు. ఆదివారం ఉదయం ఒక్కసారిగా గుండె దగ్గర నొప్పి వస్తుందని తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలోనే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

రెండు ఇళ్లల్లో చోరీ

పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: దసరాకు ఊరెళ్లిన పలువురి ఇళ్లల్లో చోరీలు జరిగాయి. బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ కథనం ప్రకారం.. సాదత్‌నగర్‌లో అద్దెకు ఉంటున్న కుస్రు మోహియుద్దీన్, మహమూద్.. స్వగ్రామాలకు వెళ్లారు. ఆదివారం వారు తిరిగి వచ్చేసరికి చోరీలు జరిగాయి. రూ.25వేల నగదు, 2 తులాల బంగారు నగలు చోరీకి గురయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గామాత ఊరేగింపులో అపశ్రుతి

ఆమనగల్లు, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత ఊరేగింపులో అపశ్రుతి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఆమనగల్లులోని వాసవీమాత ఆలయంలో దుర్గామాత ప్రతిమ ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి దుర్గామాత ఊరేగింపు చేపట్టారు. ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు ఊరేగింపు చేరుకునే సమయంలో ఓ కారు.. బికుమాండ్ల శ్రీనివాస్‌శెట్టిని ఢీకొట్టింది. అతనికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు


తొర్రూర్‌లో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు


ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి పండ్ల బుట్టను అందజేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి తదితరులు

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహకార కేంద్రం బ్యాంక్ ఉపాధ్యక్షుడు కొత్తకుర్మ సత్తయ్య, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, పుర ఉపాధ్యక్షురాలు గుండ్లపల్లి హరితగౌడ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో కేకు కోయించారు. ఎమ్మెల్యే తన పుట్టినరోజు సందర్భంగా మునగనూర్‌కు చెందిన ఓ వికలాంగుడికి చక్రాల కుర్చీ అందజేశారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

తలకొండపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకను దసరా పండగకు ముందురోజు నిర్వహిస్తారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో మాత్రం దసరా తర్వాత సద్దుల బతుకమ్మ నిర్వహించడం ఆనవాయితీ. ఆదివారం వెల్జాల్‌లో వివిధ రకాలుగా తయారు చేసిన బతుకమ్మల వద్ద మహిళలు, యువతులు ఆటపాటలతో సందడి చేశారు.


వెల్జాల్‌లో మహిళలు


వివిధ ఆకృతులలో బతుకమ్మలు

భక్తురాలిపై దాడికి వ్యతిరేకంగా ఆందోళన

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రం పరిధి జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో దుర్గామాత మండపం వద్ద భవానీమాత భక్తురాలికి మరోవర్గం మహిళకు మధ్య వివాదం ఆందోళనకు దారితీసింది. స్థానికుల కథనం ప్రకారం.. జేఎన్‌ఎన్‌యూఆర్ కాలనీలోని అమ్మవారి మండపం వద్ద శనివారం భవానీమాత దీక్షలో ఉన్న ఓ భక్తురాలు ఉండగా.. అక్కడికి స్థానికంగా ఉండే హరియాణాకు చెందిన మరో వర్గం మహిళ వచ్చి సౌండ్ విషయంలో వాగ్వాదానికి దిగి దాడి చేసింది. ఈ ఘటనలో భవానీ భక్తురాలు సొమ్మసిల్లి పడిపోయింది. ఈ విషయం తెలుసుకొని కాలనీవాసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. అమ్మవారి మండపంలోకి మరోవర్గం వారు చెప్పులతో రావడమే కాకుండా భక్తి గీతాలు పెట్టవద్దంటూ భక్తురాలిపై దాడికి పాల్పడినట్లు భవానీ భక్తులు ఆరోపించారు. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. భక్తుల ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న ఆర్ఎస్ఎస్, భాజపా నాయకులు పెద్ద ఎత్తున అబ్దుల్లాపూర్‌మెట్ ఠాణాకు చేరుకొని దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆగిన కారును ఢీకొట్టిన ఆటో.. ఒకరి మృతి

నందిగామ, న్యూస్‌టుడే: రహదారిపై నిలిపి ఉన్న కారును అదే మార్గంలో వస్తున్న ఆటో వెనకాల నుంచి ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన నందిగామ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు నుంచి హైదరాబాద్‌వైపు వెళ్తున్న కారు డ్రైవర్ రవిబాబు నీరు తాగేందుకు మార్గమధ్యలో నందిగామ బైపాస్ రోడ్డు పక్కన తన వాహనాన్ని నిలిపాడు. అదే మార్గంలో నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలానికి చెందిన వెంకటయ్య(45), భార్య రాధిక మరో ముగ్గురు కుటుంబసభ్యులతో కలిసి ఆటోలో వస్తూ కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందగా మిగతా నలుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి, క్షతగాత్రులను శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

విమానాశ్రయంలో నడుస్తున్న క్యాబ్‌లో మంటలు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఓ క్యాబ్‌లో మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన ఆదివారం రహదారిపై చోటు చేసుకుంది. మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం.. కె.మల్లికార్జున క్యాబ్ డ్రైవర్. తన వాహనంలో ప్రయాణించిన వారిని ఎయిర్‌పోర్ట్ పీటీబీ వద్ద వదిలేశాడు. తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా ఎయిర్‌పోర్ట్ సోలార్ పవర్ ప్రాజెక్టు వద్దకు రాగానే కారు ఇంజిన్‌లో పొగలను గమనించిన మల్లికార్జున వెంటనే వాహనాన్ని నిలిపాడు. కారులో నుంచి డ్రైవర్ దిగిన నిమిషాల్లోనే మంటలు ఎగిసిపడడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం	80085 73290
ఇబ్రహీంపట్నం	80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్	98481 98888

ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

యాచారం, ఆదిభట్ల, న్యూస్‌టుడే:

? ఇంజాపూర్ వద్ద బస్సులు ఆగే స్థలం అధ్వానంగా ఉంది. బాగు చేయించాలి. –వెంకటరమణ, యాచారం.

✓ అవి జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్నాయి. వారికి లేఖ రాస్తాం. – వెంకట నర్సప్ప, డీఎం ఇబ్రహీంపట్నం

? ఆదిభట్ల బొంగుళూరు రాఘవేంద్రనగర్ కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది. సమస్య పరిష్కరించండి. –విజయ్, రాఘవేంద్ర కాలనీ.

✓ ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – బాలకృష్ణ, కమిషనర్, ఆదిభట్ల

మల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని పూజ

ఆరుట్ల(మంచాల): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి దక్కాలని ఆరుట్ల పెద్దమ్మ దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ రెడ్డి, మాదగోని జంగయ్య, చంద్రయ్య, రమేష్, అశోక్, సలాం తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల ఆర్థికసాయం


తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పరిధిలోని రాంరెడ్డిపల్లికి చెందిన శివకోటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 1995-96లో వెల్జాల్ ఉన్నత పాఠశాలలో శివకోటి పదోతరగతి చదివాడు. అతనితో చదివిన స్నేహితులు.. ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. రూ.65 వేలు సాయం అందించారు.

ఉద్యమకారుడికి పరామర్శ

యాచారం: యాచారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు జోగు యాదయ్యను తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఆదివారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న యాదయ్యకు దుస్తులు అందజేశారు.

మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

మీర్‌పేట: మూడు చక్రాల బ్యాటరీ సైకిళ్లను మీర్‌పేటలోని కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దివ్యాంగులకు పంపిణీ చేశారు.



ప్రథమ వర్ధంతి


అనురాగం, ఆప్యాయతకు ప్రతీక అయిన మీరు లేక నేటికి ఒక సంవత్సరం గడిచినా మీ మధురస్మృతులు మరువలేకున్నాం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

రొక్కం క్రిష్ణారెడ్డి
మరణం: 14-10-2023

అశ్రునయనాలతో.. భార్య: రొక్కం అనసూయ
కుమారులు-కోడళ్ళు: రొక్కం రాజమల్లారెడ్డి-సరిత
రొక్కం బాల్‌రెడ్డి-అశ్విత
రొక్కం నరేందర్‌రెడ్డి-అనూష
కూతుళ్ళు-అల్లుళ్ళు: కొలను సువర్ణ (ధనమ్మ)- నారాయణరెడ్డి
జక్కిడి సంతోష - ఓంరెడ్డి
కీ॥శే॥ కల్యాణం క్రిష్ణవేణి, సునిత-పాండురంగారెడ్డి
దొంతుల ఉమారాణి-రామ్మోహన్‌రెడ్డి
దోనూరి ధనలక్ష్మి-రాజేష్‌రెడ్డి
మనుమరాళ్ళు: పల్లె రమాదేవి - శ్రీనివాస్‌రెడ్డి
కల్యాణం శ్వేత - శ్రీపాల్‌రెడ్డి, కొలను మౌనికరెడ్డి,
జక్కిడి సంధ్యారెడ్డి, జక్కిడి సింధురెడ్డి, రొక్కం స్నేహరెడ్డి
హన్సికరెడ్డి, లాస్యరెడ్డి, పూర్విత‌రెడ్డి
మనుమళ్ళు: కొలను శ్రీకాంత్‌రెడ్డి, రొక్కం అభినవ్‌రెడ్డి
రొక్కం శ్రేయాన్‌రెడ్డి, రొక్కం ధక్షిత్‌రెడ్డి, పల్లె రాఘవ
సాకేత్‌రెడ్డి, పల్లె కీర్తన్‌రెడ్డి, కల్యాణం లిషాన్‌రెడ్డి
మనుమళ్ళు, మనుమరాళ్ళు, రొక్కం కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

తమ్ముడు-మరదలు: రొక్కం భీంరెడ్డి-సావిత్రి
Ex. MPP, హయత్‌నగర్
కీ॥శే॥ రొక్కం వెంకట్‌రెడ్డి-కౌసల్య
బావమరుదులు - చెల్లెళ్ళు:
సామల బాల్‌రెడ్డి - కీ॥శే॥ లక్ష్మమ్మ
సామల మాధవరెడ్డి - నీళమ్మ
కుమారులు - కోడళ్ళు:
రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి - అనిత, కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ
రొక్కం జంగారెడ్డి - రాధిక
రొక్కం రామకృష్ణారెడ్డి - దివ్య
రొక్కం శ్రీనివాస్‌రెడ్డి - సరిత

(c) eenadu


ఆలయంలో కమిటీ సభ్యులు

సాయిబాబా సమాధి దివస్

వెంగళరావునగర్, న్యూస్‌టుడే: వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్ కృష్ణకాంత్‌పార్కు సమీపంలోని షిరిడీ సాయి ద్వారకామయి ట్రస్ట్ సాయిబాబా ఆలయంలో సాయిబాబా 107వ సమాధి దివస్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. బాబా విజయదశమి రోజున సమాధి అయినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కమిటీ ఛైర్మన్ బాలప్రకాష్, కమిటీ సభ్యులు మల్లారెడ్డి, లక్ష్మీవాణి పాల్గొన్నారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

ఆకట్టుకుంటున్న కళాఖండాలు

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: భన్వర్ రాథోడ్ డిజైన్ స్టూడియో (బీఆర్‌డీఎస్) ఆధ్వర్యంలో 'డిజైన్ ఎగ్జిబిషన్-2024' ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ప్లాటినం బిజినెస్ హోటల్‌లో ఏర్పాటు చేశారు. ఎన్ఐడీ, నిఫ్ట్, ఎన్ఏటీపీ, యూసీఈఈడీ తదితర విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు తీర్చిదిద్దిన కళాఖండాలు, త్రీడీ నమూనాలు, కాన్వాస్ పెయింటింగ్‌లు కొలువుదీరాయి. డిజైనింగ్ రంగంపై ఔత్సాహికులకు అవగాహన కల్పించడానికి ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు భన్వర్ తెలిపారు.




కృష్ణకాంత్‌పార్కు వద్ద రావణ దహన కార్యక్రమానికి రథంపై వస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్, కార్పొరేటర్ దేదీప్య


బంజారాహిల్స్ హరేకృష్ణ స్వర్ణదేవాలయంలో నగర మేయర్ విజయలక్ష్మి


ఎర్రగడ్డ హేమావతినగర్‌లో అమ్మవారి ఆలయంలో విద్యాశాఖ డైరెక్టర్ రాధారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి దంపతులు


జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న నారా బ్రాహ్మణి

కనులపండువగా దసరా సంబరం

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవరాల్లో శనివారం దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వివిధ ప్రాంతాల్లోని అమ్మవారి మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శమీ పూజలు, రాత్రి రావణదహనం సందడిగా నిర్వహించారు. షేక్‌పేటలోని గుట్ట పోచమ్మ దేవాలయం మైదానంలో వేడుకలు వైభంగా నిర్వహించారు. స్థానిక సీతారామాంజనేయ ఆలయం నుంచి మైదానం వరకు సీతారామలక్ష్మణ, ఆంజనేయ వేషధారణలో చిన్నారుల ఊరేగింపు శోభాయమానంగా సాగింది. అర గంటపాటు కాల్చిన బాణసంచ వెలుగులు ఆకట్టుకున్నాయి. బతుకమ్మ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య ఆధ్వర్యంలో కృష్ణకాంత్‌పార్కు వద్ద నిర్వహించిన రావణదహన కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిని ఝూంకీ రథంపై ఎమ్మెల్యే ఊరేగింపుగా వచ్చి ఈ కార్యక్రమం ప్రారంభించారు.


– న్యూస్‌టుడే, వెంగళ్‌రావునగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, షేక్‌పేట, ఖైరతాబాద్


బోరబండ బస్టాపు వద్ద రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేనారెడ్డి


జీటీఎస్ దేవస్థానంలో రాజరాజేశ్వరి దేవి అలంకరణలో సీతల భవానీ అమ్మవారు


బోరబండ బస్టాపువద్ద రావణ దహనం


షేక్‌పేట గుట్ట పోచమ్మ మైదానంలో జనసందోహం


వేడుకల్లో ఆకట్టుకున్న దశకంఠుడు, బతుకమ్మ ఆడుతున్న యువతి బొమ్మలు


దాండియా ఆడుతున్న జూబ్లీహిల్స్ సొసైటీ మహిళలు


వెంగళరావునగర్ రామాంజనేయస్వామి దేవస్థానం వద్ద భక్తులు, అర్చకులు


షేక్‌పేట వినోబానగర్‌లో ఆలయ గోపురంలా విద్యుత్‌దీపాలంకరణలో అమ్మవారి మండప ప్రవేశ ద్వారం



హుస్సేన్ సాగర్ వద్ద అమ్మవారికి హారతి, అనంతరం నిమజ్జనం



బోరబండ కార్మికనగర్ నిమ్స్‌మే మైదానం, షేక్‌పేట గుట్ట పోచమ్మ దేవాలయం వద్ద రావణ దహనం


ఖైరతాబాద్‌లో కార్పొరేటర్ విజయరెడ్డి, స్థానికులు


జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద భక్తుల రద్దీ

పెద్దమ్మతల్లిగా అమ్మవారి దర్శనం



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి శనివారం పెద్దమ్మ తల్లి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున వాహన పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలిరావడంతో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ● టీమిండియా క్రీడాకారులు తిలక్ వర్మ, నితీశ్ కుమార్‌రెడ్డి సైతం అమ్మవారిని దర్శించుకున్నారు.

ఇంద్రకీలాద్రిపై ప్రముఖుల సందడి


నటుడు చిరంజీవి సతీమణి సురేఖకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో రాంబాబు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకారంలో ఉన్న జగన్మాత దుర్గమ్మను శనివారం పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ప్రముఖ నటుడు చిరంజీవి సతీమణి సురేఖ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. నటుడు పృథ్వీరాజ్ అమ్మవారి సన్నిధిలో సందడి చేశారు. వేదపండితులు వారికి ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఖైరతాబాద్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం ఖైరతాబాద్‌లోని గ్రంథాలయం నుంచి మింట్‌కాంపౌండ్ వెళ్లే మార్గంలో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నట్లు సమాచారం అందింది. పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా ఆ వ్యక్తి అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. దాదాపు 65 ఏళ్ల వయసు, గ్రే కలర్ చొక్కా, షార్ట్ ధరించి ఉన్నాడని, అక్కడే దివ్యాంగులు వినియోగించే మూడు చక్రాల రిక్షా ఉంది. స్థానికంగా ఆరా తీయగా ఎవరూ గుర్తించలేదు. దీంతో మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు.

చరవాణి ఎత్తుకెళ్లిన ఆగంతుకుడు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ర్యాపిడో వాహనం బుక్ చేస్తున్న వ్యక్తి చేతిలోని చరవాణిని ఎత్తుకెళ్లిన ఘటన మధురానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన సాయికృష్ణ డ్రైవర్. ఈనెల 12న సాయంత్రం మైత్రీవనం వద్ద నిలబడి ఎల్లమ్మబండకు వెళ్లడానికి ర్యాపిడో వాహనం చేస్తున్నాడు. ఇంతలో ద్విచక్ర వాహనంపై నుంచి వచ్చిన ఆగంతుకుడు ఆయన చేతిలోని చరవాణి తీసుకుని ఉడాయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి అదృశ్యం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: వేర్వేరు ఘనటల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.... ఓంనగర్ ప్రాంతానికి చెందిన మాదారపు సత్యనారాయణ ఈనెల 11న రాత్రి కార్మికనగర్‌లోని బంధువుల ఇంటిలో వేడుకలకు వెళ్లాడు. అక్కడి బంధువులు, స్నేహితులతో కలిసి మద్యం తాగాడు. రాత్రి 1 గంట సమయంలో ఇంటికి వెళ్తున్నట్లు బంధువులకు చెప్పి బయలుదేరాడు. 2 గంటలు దాటినా వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ● మరో ఘటనలో ఆలయానికి వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఎల్లారెడ్డిగూడ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల యువతి దసరా పండుగ సందర్భంగా ఈనెల 12న సాయంత్రం 5గంటల సమయంలో గుడికి వెళ్తున్నట్లు తల్లికి చెప్పి వెళ్లింది. రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సమీపంలో వెతికినా ఆచూకీ లభించలేదు. ఓ యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.9వేల వస్తువులు కొంటే.. రూ.58వేలు మాయం

యూసుఫ్‌గూడ: క్రెడిట్ కార్డు నుంచి ఆన్‌లైనులో వస్తువులు కొనుగోలు చేస్తే రూ.58 వేలు నగదు బదిలీ జరిగినట్లు ఓ బాధితురాలు మధురానగర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్ ప్రాంతానికి చెందిన అనిత ప్రైవేట్ ఉద్యోగి. ఈనె 8న తన వద్ద గల హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్‌కార్డును వినియోగించి ఫ్లిప్‌కార్ట్‌లో రూ.9వేల వస్తువులు కొనుగోలు చేశారు. అయితే ఈనెల 10, 11 తేదీల్లో ఐదు విడతలుగా కార్డునుంచి రూ.58,460 నగదు బదిలీ అయినట్లు ఆమె చరవాణికి సందేశాలు వచ్చాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో నగదు బదిలీ పేరుతో మోసం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఏటీఎం వద్ద నగదు జమ చేయడానికి వచ్చిన ఓ యువకుడిని తనకు డబ్బులు ఇస్తే ఆన్‌లైనులో నగదు బదిలీ చేస్తానంటూ నమ్మించి మోసానికి పాల్పడిన ఘటన ఇది. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నెంబరు 12 ఎన్‌బీటీనగర్‌లో నివసించే కమల్‌నాయుడు ఎస్‌బీఐ ఏటిఎంలో డబ్బు జమచేసేందుకు వెళ్లారు. అదే సమయంలో ఏటీఎం వద్దకు వచ్చిన ఓ వ్యక్తి తనకు నగదు అవసరమని, నోట్లు ఇస్తే తాను ఆన్‌లైనులో బదిలీ చేస్తానంటూ నమ్మించాడు. రూ.18 వేలు తీసుకొని ఆ మొత్తం బదిలీ చేసినట్లు అతనికి నకిలీ సందేశాన్ని చూపించాడు. అనంతరం అక్కడి నుంచి జారుకున్నాడు. తనకు ఎంతకీ డబ్బులు రాకపోవడంతో అనుమానించిన కమల్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతి లేకుండా మద్యం సరఫరా.. కేఫ్‌పై కేసు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా మద్యం సరఫరా చేస్తున్న ఓ కేఫ్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 5లో 'ది 5 స్ట్రీట్ కేఫ్'లో ఎలాంటి అనుమతి లేకుండా మద్యం సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్సై వినోద్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో కలిసి కేఫ్‌పై దాడి చేశారు. నిర్వాహకుడు మాదాపూర్‌లోని కాకతీయ హిల్స్‌కు చెందిన నికిత్ రెడ్డి, మేనేజర్ డి.రాజులపై కేసు నమోదు చేశారు. వీరి నుంచి 78 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరిపై 34(ఏ) టీఎస్ ఈఏ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల వలయంలో ద్వారకాపురి కాలనీ


రోడ్డుపై నిలిచిన మురుగు

పంజాగుట్ట, న్యూస్‌టుడే: ద్వారకాపురి కాలనీలో నెల కొన్న సమస్యలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. నిత్యం పొంగి ప్రవహించే మురుగునీరు, గుంతలు పడిన రహదారులు, నరికి వదిలేసిన చెట్టు కొమ్మలు ఇలా పలు సమస్యలు ఉన్నాయి. సుప్రభాత్ హోటల్ రోడ్డులో గుంతల కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


రహదారి దుస్థితి

ఎర్రగడ్డ రైతుబజార్‌లో ధరలు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: (ఇవి ఆదివారం నాటివి.. కిలోకు రూపాయల్లో) టమాట 51, నల్ల వంకాయ 35, పొడుగు వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 55, క్యాప్సికం 60, పచ్చకాకర 38, పందిరిబీర 45, క్యాబేజి 23, క్యారెట్ 35, దొండ 28, గుండుబీన్స్ 95, గింజ చిక్కుడు 55, గోకరకాయ 28, కీర 18, దోస 40, బీట్‌రూట్ 38


స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: శ్రీనగర్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 4న ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. చివరిరోజు సుప్రభాతసేవ, భగవదారాధన, సేవాకాలం, ప్రాభోధకి, మంగళశాసనము, నివేదన, తీర్థప్రసాద వితరణ, మహాపూర్ణాహుతి, పంచవింశతి, చక్రస్నానం, కుంభప్రోక్షణ, బలిహరణ, నివేదన, పుష్పయాగము, ద్వాదశారాధనలు, మూగబలి, ధ్వజ అవరోహణము, సాయంత్రం అశ్వవాహన సేవ, సప్తావరణ ప్రదక్షిణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసాశర్మ, పాలకమండలి మాజీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

'త్రిలింగ' లఘుచిత్రం విడుదల


పోస్టర్ చూపుతున్న శంకరమ్మ, చిత్రంలో ప్రణయ్‌కుమార్, అశ్విని

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఉస్మానియా ఫిలిమ్ క్లబ్ నిర్మించిన 'త్రిలింగ' లఘుచిత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ విడుదల చేశారు. ఈ చిత్రంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల కష్టాలు, ఇబ్బందులను కళ్లకుకట్టినట్లు చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు ప్రణయ్‌కుమార్ తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చేలా నిర్మించిన ఈ చిత్రం ఆదివారం నుంచి యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కథ, సహ దర్శకుడిగా అశ్విని పల్లికొండ, డీఓపీగా విజయ్ తలపతి వ్యవహరించగా కిరణ్ సంగీతం అందించారు. వంశి కూర్పు, భీంవడాయ్ పాటలు, సుశోభన్ సౌండ్ డిజైన్ చేశారు. గాయకులు ఉజ్వల, సిరి, కిరణ్‌లు పాటలు పాడారు.

ఏఐఎస్‌సీసీ రాష్ట్ర కమిటీ నియామకం

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏర్పాటైంది. లక్డీకాపూల్‌లోని హోటల్ సాయి ప్రతాప్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు హిదాయత్ మిర్జా పాల్గొని రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ముస్తాక్ హుస్సేన్, మహిళా అధ్యక్షురాలిగా నిఘత్ ఫాతిమా అలీ వారిలో ఉన్నారు. అనంతరం హిదాయత్ మాట్లాడుతూ కౌన్సిల్ దేశంలోని షియా ముస్లిం మైనార్టీల సామాజిక న్యాయం కోసం కృషిచేస్తోందన్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ కమిటీలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ షబ్బీర్ అలీ మిర్జా, జాతీయ కన్వీనర్ సయ్యద్ హైదర్ రజా నఖ్వీ, జాతీయ ఉపాధ్యక్షుడు ఆబిద్ హుస్సేన్ సయ్యద్, జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ హైదర్, జాతీయ కార్యదర్శి సయ్యద్ షకీల్ హైదర్, జాతీయ మీడియా ఇన్‌ఛార్జి అక్బర్ అలీ మిర్జా, సంయుక్త కార్యదర్శులు సయ్యద్ అహ్మద్ హుస్సేని, అక్సారీ హుస్సేన్ పాల్గొన్నారు.


నూతన కమిటీతో జాతీయ నాయకులు

మద్యం మత్తులో నడిరోడ్డుపై నగ్నంగా మహిళ

కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్ లోటస్‌పాండ్ పార్కు వద్ద రహదారిపై మద్యం మత్తులో నగ్నంగా పడి ఉన్న ఓ మహిళను ఫిల్మ్‌నగర్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ ఫస్ట్‌లాన్సర్ ప్రాంతానికి చెందిన మహిళ(40) కొన్నాళ్లుగా మద్యానికి బానిసైంది. అతిగా తాగిన ఆమె శనివారం తెల్లవారుజామున నగ్నంగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 వాహనంలో ఆమెను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మద్యం మత్తులో ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులను పోలీసులు పిలిపించారు. కొన్నాళ్లుగా తాగిన మైకంలో ఇంట్లోంచి వెళ్లిపోతుందని వారు పోలీసులకు చెప్పారు. సదరు మహిళను పోలీసులు ప్రశ్నించగా, తన కున్న సమస్యల వల్ల మద్యానికి బానిసైనట్లు తెలిపింది.

మద్యం, గంజాయి పార్టీ

నలుగురు యువతులు, ఇద్దరు యువకుల అరెస్టు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: మద్యం, గంజాయితో పార్టీ చేసుకుంటున్నా నలుగురు యువతులు, ఇద్దరు యువకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నెంబరు 12 శ్రీరామ్ నగర్‌లో ఓ ఇంట్లో గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. మేఘాలయ రాష్ట్రానికి చెందిన నగరంలోని వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న సయాద్ అబ్దుల్ వహీద్ సయాద్ అల్సకోటి (29), బిడలిన్ పొష్ణ డియో ఫ్రాంక్లిన్ తబహ(27), లిలిమేరీ మార్బినియాంగ్(26), బిట్టు చెటియా(37), బాబిల ఖర్బిన(32), రాజ్‌దీప్ మలకొ(22) పట్టుబడ్డారు. వీరి నుంచి 13 గ్రాముల గంజాయి, 26 మద్యం సీసాలు, 8 చరవాణులు, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై ఎంబీబీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు వివరించారు.



(c) eenadu

కూకట్‌పల్లి

సాయిబాబా పుణ్యతిథి ఉత్సవం



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లిలోని సాయిబాబా దేవాలయంలో శనివారం పుణ్యతిథి ఉత్సవాన్ని నిర్వహించారు. ఆయన సమాధిలోకి వెళ్లిన రోజు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు సరేశ్ ఉదయం అభిషేకం, లక్ష పుష్పార్చన నిర్వహించారు. సమాధిని ప్రత్యేకంగా అలంకరించారు.

దేవాలయంలో లక్ష పుష్పార్చన చేస్తున్న అర్చకుడు

వేంకన్న కల్యాణం.. భక్తజనం పరవశం


బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్ సాయినగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం నాలుగో రోజు ఉదయం నిత్య హోమం, అభిషేకం, అర్చనలు జరిగాయి. అనంతరం స్వామి వారి కల్యాణం కనులపండువగా జరిగింది. సాయంత్రం గరుడ వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. ఆదివారం ఐదోరోజు మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం, చక్రస్నానం, రథోత్సవం జరిగింది. రంగనాథస్వామి అలంకరణలో రాత్రి ఏకాంతసేవ నిర్వహించారు. సోమవారంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ నిర్వాహకులు యాదగిరిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి తెలిపారు.



బాలానగర్ సాయినగర్‌లో..



కూకట్‌పల్లిలోని చిత్తారమ్మ దేవాలయంలో రాజరాజేశ్వరి అలంకరణ




ఫతేనగర్ జవహర్‌కాలనీలోని కనకదుర్గాదేవి




కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని కనకదుర్గాదేవి అమ్మవారు

దేవీ వైభవం.. శరన్నవరాత్రి వైభోగం

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, అల్లాపూర్, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. విజయదశమి శనివారం అమ్మవారు అన్ని ఆలయాల్లో రాజరాజేశ్వరి అలంకరణలో భక్తుల నుంచి పూజలు అందుకున్నారు. సామూహిక కుంకుమార్చన.. హోమం, అభిషేకం తదితర పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఆలయాల్లో ప్రతిష్ఠించిన, ప్రత్యేక మండపాల నిర్వాహకులు అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ప్రశాంత్‌నగర్ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఛైర్మన్ బి.డి.రామారావు నేతృత్వంలో ఆలయం ఆవరణలోని కొలనులో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు



ఫతేనగర్ నేతాజీకాలనీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు



మూడో రోడ్డులోని ఏకాంబరేశ్వర ఆలయంలో కామాక్షమ్మవారికి పుష్పాలంకరణ



పర్వత్‌నగర్‌లో పర్వతవర్ధిని అమ్మవారు



కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

దసరా ఉత్సవం.. రావణాసుర దహనం



రమ్య మైదానంలోని రాంలీలా కార్యక్రమంలో కేపీహెచ్‌బీ వాసులు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, అల్లాపూర్, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో ప్రజలు శనివారం దసరా పండగ పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. సాయంత్రం అన్ని ఆలయాల్లో శమీ వృక్ష పూజ నిర్వహించారు. జమ్మి చెట్టు ఆకులతో ప్రజలు ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. కూకట్‌పల్లి రామాలయం వద్ద ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ రావణాసురుడి బొమ్మను దహనం చేశారు. చెడుపై విజయం సాధించిన రోజుగా విజయదశమి నిర్వహించుకుంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కంచనపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి రామాలయం వద్ద రావణాసురుడి బొమ్మకు నిప్పు అంటిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్



శేషాద్రినగర్‌లో ఎమ్మెల్యే కృష్ణారావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కార్పొరేటర్లు



కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శమీ వృక్ష పూజలో కాలనీవాసులు



రామారావునగర్ ఆలయ ప్రాంగణంలో శమీ పూజ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, భక్తులు

పోలింగ్ కేంద్రాల పునర్విభజన..
మొదలైన కార్యాచరణ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ముసాయిదా సిద్ధం చేసేందుకు కసరత్తు ముమ్మరంగా కొనసాగుతుంది. ఇప్పటికే ఓటర్ల ఇంటింటి పరిశీలన.. కొత్త నమోదులకు దరఖాస్తుల స్వీకరణ పూర్తిచేసిన విషయం తెలిసిందే. తాజాగా ఓటర్లు కొంతమేర పెరగడంతో.. పోలింగ్ కేంద్రాల పునర్విభజనకు కసరత్తు ప్రారంభించారు. నిర్దేశిత ఓటర్ల సంఖ్య కంటే ఎక్కువగా ఉంటే వాటిని పక్క పోలింగ్ కేంద్రాలకు మార్చే దిశగా పరిశీలన చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాల పరిశీలన సమాచారం గురించి తెలుసుకుందాం..



ఇటీవల ఎన్నికల అధికారి నిర్వహించిన సమావేశం

ఓటరు జాబితా ముసాయిదాకు ఏర్పాట్లు

3,083మంది ఓటర్ల పెంపు

ఇటీవల సవరణలు.. దరఖాస్తుల స్వీకరణ తర్వాత మొత్తంగా 3,083మంది ఓటర్లు పెరగనున్నారు. ఏప్రిల్‌లో నియోజకవర్గం ఓటర్లు 4,82,056మంది ఉండగా. . ఇటీవల కొత్త దరఖాస్తుల తర్వాత 4,85,139కి చేరింది. ఈ నెల 31న ఓటరు జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. ఇప్పటికే అధికారులు ఇంటింటి పరిశీలన పూర్తిచేసి.. తప్పిదాల సవరణ క్రతువును ముగించారు. పరిశీలించిన వివరాలను రాజకీయ పార్టీలకు అందించిన ఈఆర్వో ఎ.రమేశ్ వారి నుంచి అభ్యంతరాలను ఆహ్వానించారు. ఏఏ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య పెరిగాయన్నదానిపై దృష్టి సారించారు. పునర్విభజన చేయాల్సిన అవసరం ఉందా..? లేదా..? అన్నది గుర్తించి చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎన్నికల విభాగం సిబ్బంది ఓటర్ల సంఖ్య పెరిగిన వాటిని గుర్తించారు.

14పోలింగ్ కేంద్రాల్లో స్వల్పంగా..

నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా ఓటర్ల సంఖ్య ఉన్న కేంద్రాలను రెండుగా మార్చి ఎన్నికల అధికారుల ఆమోదం తీసుకొని కొత్తవాటిని ఏర్పాటుచేశారు. గతంలో ఉన్న 403పీఎస్‌లు.. 417కు చేరాయి. తాజాగా ఓటర్ల సంఖ్య స్వల్పంగానే పెరిగిన నేపథ్యంలో మళ్లీ పెంచాల్సిన అవసరం లేదని తేల్చారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500మంది ఓటర్ల కంటే మించకూడదు. 1500మంది ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న కేంద్రాలు 14ఉన్నట్లు గుర్తించారు. ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని 89, 105, ఫతేనగర్‌లోని 143, భరత్‌నగర్‌లోని 175, మూసాపేట ప్రగతినగర్‌లోని 183, 206, రెయిన్‌బోవిస్టాస్‌లోని 207, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని 247, 249, 254, 259, 294, 295, 296 తదితర పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య 1500 దాటిందని గుర్తించారు. ఈ సంఖ్య 5నుంచి 40మధ్యలో ఉండడంతో 1500కంటే తక్కువగా ఉన్న పక్క పోలింగ్ కేంద్రాల్లోకి మార్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. తద్వారా పోలింగ్ కేంద్రాలను పెంచాల్సిన అవసరం ఉండదు. పక్క పీఎస్‌లలోకి ఓటర్లను బదలాయించిన నివేదికను ఎన్నికల సంఘానికి పంపారు. వారు ఆమోద ముద్ర వేయాల్సి ఉంది.

నేడు ప్రజావాణి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి జోన్, మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్ల కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. అధికారులు ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తారు.

మద్యం, గంజాయి పార్టీ.. ఆరుగురి అరెస్టు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: మద్యం, గంజాయితో పార్టీ చేసుకుంటున్న నలుగురు యువతులు, ఇద్దరు యువకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 శ్రీరామ్‌నగర్‌లో ఇంట్లో గంజాయి తాగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. మేఘాలయ రాష్ట్రానికి చెంది నగరంలోని వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న సయీద్ అబ్దుల్ వహీద్ సయీద్ అల్సుకోటి (29), బిడలిన్ పౌష్ణ డియో ఫ్రాంక్లిన్ తబహ(27), లిలిమేరీ మార్బినియాంగ్(26), బిట్టు చెటియా(37), బాబిల ఖర్బిన(32), రాజ్‌దీప్ మలకొ(22) పట్టుబడ్డారు. వీరి నుంచి 13 గ్రాముల గంజాయి, 26 మద్యం సీసాలు, 8 చరవాణులు, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై ఎంబీబీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418

కేపీ హెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

గుంతలకు సీసీతో మరమ్మతులు



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి డివిజన్ శాంతినగర్ నుంచి వెంకట్రావునగర్‌కాలనీకి వెళ్లే రహదారిలో చింతపట్ల వెంకయ్య పార్కు సమీపంలో గుంతలు తేలాయి. సీసీ ధ్వంసం కావడంతో రోడ్డు మధ్యలో గుంతలతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతూ వస్తున్నారు. ఈ విషయాన్ని కూకట్‌పల్లి సర్కిల్ అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా వారు సత్వరమే స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేసి గుంతలు పూడ్చించి సమస్యను పరిష్కరించారు.

బస్టాపులో ఇలా.. బస్సులు ఆగేదెలా?



బస్టాపులను ఆటోవాలాలు పార్కింగ్‌కు అడ్డాలుగా మార్చుకోవడంతో ఇటు ప్రయాణికులు.. అటు ఆర్టీసీ బస్సులకు ఇబ్బంది కలుగుతుంది. కూకట్‌పల్లి జాతీయ రహదారిపై జేఎన్‌టీయూ మెట్రోస్టేషన్ దాటగానే ఉన్న వసంత్‌నగర్ బస్టాపులో ఆటోలు, ఇతర వాహనాలను పార్కింగ్ చేసి ఆక్రమిస్తున్నారు. దీంతో ప్రయాణికులు కూర్చోవడానికి జాగా లేక రోడ్లపై వేచి ఉండాల్సి వస్తుంది. ఆర్టీసీ అధికారులు ఇక్కడ అక్రమ పార్కింగ్‌ను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కూకట్‌పల్లి,

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



ఫిరోజ్‌ఖాన్

బాలానగర్: వాహనం కడుగుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఓ బాలుడు మృతి చెందిన ఘటన బాలానగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఫిరోజ్‌గూడకు చెందిన భర్తలేని ఫాతిమా ఉన్నీసా తన కుమారుడు మొహమ్మద్ ఫిరోజ్‌ఖాన్(16)ను చదివించే స్థోమత లేక ఇక్కడి నవదుర్గా బైక్ మెకానిక్ పాయింట్‌లో పనికి పెట్టింది. మెకానిక్‌గా పనిచేస్తున్న ఈ బాలుడు శనివారం మోటార్ వేసి ఓ బైక్‌ను పైపుతో కడుగుతున్నాడు. ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. తోటివారు సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయం తెలుసుకున్న తల్లి అండగా ఉంటాడనుకుంటే.. అకస్మాత్తుగా తనువు చాలించాడని కన్నీరుమున్నీరుగా విలపించింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కేపీహెచ్‌బీలో మలక్‌పేట వాసి ..

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: మలక్‌పేటకు చెందిన ఓ వృద్ధుడు కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు, బాధితుడి బంధువుల వివరాల ప్రకారం.. మలక్‌పేటకు చెందిన కేవన్ శర్మ(85) రోజూ అమీర్‌పేటలో ఉంటున్న తన మనుమరాలు దగ్గరికి వస్తుంటాడు. ఆదివారం కూడా వచ్చాడు. మలక్‌పేటకు వెళ్తున్నానని చెప్పిన శర్మ కేపీహెచ్‌బీలోని నెక్సస్ మాల్‌కు వచ్చి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. హైటెక్ సిటీలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మాల్ సర్కిల్‌లో శర్మ ఆర్టీసీ బస్సులోని రోడ్డుపై కిందపడిపోయాడా? లేక బస్సు ఢీకొట్టిందా తెలుసుకోవడానికి పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలిస్తున్నారు.

తల్లి, కుమారుడి అదృశ్యం

బాలానగర్: భర్తతో గొడవల నేపథ్యంలో డీమార్ట్‌కు వచ్చిన ఓ మహిళ కుమారుడితో సహా అదృశ్యమైంది. బాలానగర్ సీఐ నరసింహరాజు కథనం ప్రకారం.. ఆస్‌బెస్టాస్‌కాలనీకి చెందిన లక్ష్మి(32) తన ఇద్దరు కుమారులతో కలిసి ద్విచక్ర వాహనంపై ఆదివారం సాయంత్రం ఐడీపీఎల్‌కాలనీ సమీపంలోని డీ మార్ట్‌కు వెళ్లింది. అక్కడ సరుకులు తీసుకొని పెద్దకుమారుడికిచ్చి వాహనంపై వెళ్లి ఇంట్లో పెట్టాలని చెప్పింది. తర్వాత ఆమె తన సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఎనిమిదేళ్ల చిన్న కుమారుడితో సహా అదృశ్యమైంది. ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆమె భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. భర్తతో గొడవ జరగడంతో ఇంటి నుంచి వెళ్లిందని పోలీసులు వివరించారు.

దివ్యాంగులకు అండగా నిలుద్దాం



కళాకారులను సన్మానిస్తున్న గోపీనాథ్ ముత్తుకడ్

బాలానగర్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అండగా నిలిచి దేశాభివృద్ధిలో వారిని సైతం భాగస్వాములు చేయాలని సంగీతకారుడు గోపీనాథ్ ముత్తుకడ్ అన్నారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, వారిలో చైతన్యం, సమాజాభివృద్ధిలో పాలుపంచుకునేలా చేసేందుకు ఈయన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన ఇంక్లూజివ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మార్గమధ్యలో బాలానగర్ ఎన్ఎస్‌కేకే స్కూల్‌లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత కచేరి నిర్వహించి దివ్యాంగులను ఉత్సాహపరిచారు. తెలంగాణ కల్చరల్ అండ్ లాంగ్వేజ్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఎన్ఎస్‌కేకే కార్యదర్శి బాబు ఉన్నున్ని, మలయాళం మిషన్ అధ్యక్షుడు ప్రదీప్, కేరళ శాసనమండలి సభ్యుడు కన్నత్ సురేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

'త్రిలింగ' లఘుచిత్రం విడుదల



పోస్టర్ చూపుతున్న శంకరమ్మ, చిత్రంలో ప్రణయ్‌కుమార్, అశ్విని పల్లికొండ తదితరులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఉస్మానియా ఫిలిమ్ క్లబ్ నిర్మించిన 'త్రిలింగ' లఘుచిత్రాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ విడుదల చేశారు. ఈ చిత్రంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల కష్టాలు, ఇబ్బందులను కళ్లకుకట్టినట్లు చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు ప్రణయ్‌కుమార్ తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చేలా నిర్మించిన ఈ చిత్రం ఆదివారం నుంచి యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కథ, సహ దర్శకుడిగా అశ్విని పల్లికొండ, డీఓపీగా విజయ్ తలపతి వ్యవహరించగా కిరణ్ సంగీతం అందించారు. వంశి కూర్పు, భీంవ డాయ్ పాటలు, సుశోభన్ సౌండ్ డిజైన్ చేశారు. గాయకులు ఉజ్వల, సిరి, కిరణ్‌లు పాటలు పాడారు.

దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలి



జస్టిస్ కె.జి.బాలకృష్ణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత క్రైస్తవ సంఘం ప్రతినిధులు

సనత్‌నగర్, న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ పలువురు దళిత క్రైస్తవ సంఘం ప్రతినిధులు జాతీయ మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను శనివారం కలిశారు. సనత్‌నగర్‌కు చెందిన సీనియర్ హైకోర్టు న్యాయవాది సి. హెచ్. సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఫాదర్ జోస్ డానియల్, విశ్రాంత అదనపు డీజీపీ కె.బాబురావు, బిషన్ వీరాజి, జి.సొలమన్, ప్రభాకర్, మధు తదితరులు దిల్లీలో జస్టిస్ కె.జి.బాలకృష్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. చట్టపరంగా దళిత క్రైస్తవులకు వచ్చే రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని కోరారు.

మత్తులో నగ్నంగా మహిళ.. కుటుంబసభ్యులకు అప్పగించిన పోలీసులు

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్ లోటస్‌పాండ్ పార్కు వద్ద రహదారిపై మద్యం మత్తులో నగ్నంగా పడి ఉన్న ఓ మహిళను ఫిల్మ్‌నగర్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ ఫస్ట్‌లాన్సర్ ప్రాంతానికి చెందిన మహిళ(40) కొన్నాళ్లుగా మద్యానికి బానిసైంది. అతిగా తాగిన ఆమె శనివారం తెల్లవారుజామున నగ్నంగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 వాహనంలో ఆమెను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మద్యం మత్తులో ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులను పోలీసులు పిలిపించారు. కొన్నాళ్లుగా తాగిన మైకంలో ఇంట్లోంచి వెళ్లిపోతుందని వారు పోలీసులకు చెప్పారు. సదరు మహిళను పోలీసులు ప్రశ్నించగా, తనకున్న సమస్యల వల్ల మద్యానికి బానిసైనట్లు తెలిపింది.



(c) eenadu


ఎల్లమ్మబండలో రావణ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

శేరిలింగంపల్లి

• శేరిలింగంపల్లి • పటాన్‌చెరు


పటాన్‌చెరు మైత్రీమైదానంలో పాలపిట్టను వదిలిపెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రావణ సంహారం.. విజయ విహారం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు నియోజకవర్గంలో దసరా సంబరాలు వైభవంగా నిర్వహించారు. అమీన్‌పూర్ గ్రామ చెరువు కట్టపై నిర్వహించిన రావణ దహనం కార్యక్రమంలో గాయకులు మంగ్లీ, ఇంద్రావతిలు సంప్రదాయ పాటలు ఆలపిస్తూ గ్రామస్థులను మైమరిపించారు. కళాకారుడు బిత్తిరి సత్తి తెలంగాణ యాసలో హాస్యాన్ని కురిపించారు. అనంతరం రావణ దహనం కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణ గుట్టపై మున్సిపల్ ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహనం కార్యక్రమంలో మధుప్రియ పాటలు ఆలపిస్తూ ఉర్రూతలూగించారు. తెల్లాపూర్‌లో నిర్వహించిన రావణ దహనం కార్యక్రమానికి కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి టపాసులు పేలుతున్న దృశ్యాలు తిలకించారు.

శేరిలింగంపల్లి, మియాపూర్: శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో దసరా వేడుకల్లో భాగంగా తారానగర్ తుల్జా భవాని ఆలయం, బీహెచ్‌ఈఎల్ కనకదుర్గమ్మ ఆలయాలతో పాటు పలు దేవాలయాల్లో పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. శనివారం సాయంత్రం లింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో రావణ దహనం చేశారు. ఆదివారం బీహెచ్‌ఈఎల్ కనకదుర్గమ్మ ఆలయం దగ్గర మహా అన్న సమారాధన చేపట్టారు. పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. హఫీజ్‌పేట గ్రామంలో రావణ దహనం సాగింది.

ఆల్విన్ కాలనీ: దసరా సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అంబీర్ చెరువు కట్టపై నిర్వహించిన రావణ దహనం కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. జమ్మి చెట్టుకు పూజల అనంతరం రావణ దహనం నిర్వహించారు.

● హైదర్ నగర్ డివిజన్ సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావుతో కలిసి పాల్గొన్నారు.

రాయదుర్గం, గచ్చిబౌలి: రాయదుర్గంతో పాటు ఖాజాగూడ, నానక్‌రాంగూడ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, టీఎన్‌జీఓస్ కాలనీ తదితర ప్రాంతాల్లో దసరా సమ్మేళనాలకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. శమీపూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవరాత్రుల్లో పూజించిన అమ్మవారి ప్రతిమలను రాయదుర్గం మల్కం చెరువులో నిమజ్జనం చేశారు.


లింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ రామాలయం ఆవరణలో రావణ దహనం


రాయదుర్గంలో..


హఫీజ్‌పేట గ్రామంలో


బీరంగూడలో ఉర్రూతలూగిస్తున్న గాయని మధు ప్రియ




అమీన్‌పూర్ చెరువు కట్టపై పాటలు ఆలపిస్తున్న మంగ్లీ, ఇంద్రావతి


హాస్యంతో అలరించిన కళాకారుడు బిత్తిరి సత్తి


షేక్‌పేట దత్తాత్రేయనగర్‌లో అమ్మవార్ల శోభాయాత్ర


ఏఎస్‌రాజునగర్ సామాజిక భవనంలో అమ్మవారికి పూజలు


పటాన్‌చెరు మైత్రీమైదానంలో రావణాసుర దహనం వీక్షిస్తున్న ప్రజలు


రాయదుర్గంలో దసరా సమ్మేళనంలో శమీపూజ


టెలికాంనగర్ కాలనీలో సాయిబాబా పల్లకి సేవ


రాయదుర్గం వేంకటేశ్వర స్వామి ఊరేగింపు


రామచంద్రాపురం రూరల్: మల్లికార్జున్ నగర్ కాలనీలో అమ్మవారి నిమజ్జన ఊరేగింపు


షేక్‌పేట కనకదుర్గ ఆలయం వద్ద అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు


గచ్చిబౌలి: టెలికాంనగర్‌లోని సాయి దత్త గణపతి ఆలయంలో జమ్మిపూజ

దసరా, దీపావళి శుభాకాంక్షలతో

వాసిరెడ్డి స్వగృహాఫుడ్స్

బీరంగూడ, అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ దగ్గర

అన్ని శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును

స్వచ్ఛమైన నేతితో తయారుచేసిన అన్నిరకములైన పిండివంటలు మా వద్ద లభించును.

స్వీట్స్ బల్క్ ఆర్డర్స్ స్వీకరించబడును

92462 13050
83748 75733

రుచికరమైన పచ్చళ్ళు, కారప్పొడులు లభించును.

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414
మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201
రాయదుర్గం - 9848990352,
పటాన్‌చెరు(రూ) - 8008573228
చందానగర్ - 8008555322

పటాన్‌చెరు, మాదాపూర్, మియాపూర్, న్యూస్‌టుడే

? పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ నుంచి నందిగామ వెళ్లే దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. పంట పొలాల దారి కావడం వల్ల చీకట్లో ప్రయాణం చేయలేకపోతున్నాం. – యాదగిరి ఇస్నాపూర్

✓ బహిరంగ సభలో బడ్జెట్ ప్రతిపాదన ప్రవేశపెట్టి వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.
– శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఇస్నాపూర్

? కొండాపూర్ మసీద్‌బండ హనుమాన్ గుడి ఎదురుగా ప్రధాన రోడ్డుపై మ్యాన్‌హోల్ ధ్వంసమైంది. నడిరోడ్డు మీద పైకప్పు విరిగిపోయి ప్రమాదకరంగా తయారైన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలి.
– రాజేష్‌యాదవ్, మసీద్‌బండ

✓ ధ్వంసమైన మ్యాన్‌హోల్ పైకప్పును తొలగించి కొత్తది ఏర్పాటు చేయిస్తాం.
– జగదీశ్వర్, ఏఈ ఇంజినీరింగ్ విభాగం, శేరిలింగంపల్లి సర్కిల్

? మంజీరా రోడ్డు బాగా లేక హుడాకాలనీ నుంచి హఫీజ్‌పేట్ వైపు వెళ్లాలంటే ఇబ్బందిపడుతున్నాం. –బీఆర్సీ రెడ్డి, ఇంజినీర్స్ ఎన్‌క్లేవ్

✓ నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు మొదలవుతాయి
– దుర్గాప్రసాద్, డీఈ ఇంజినీరింగ్ విభాగం చందానగర్ సర్కిల్

రామచంద్రాపురం రూరల్, శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే

? తెల్లాపూర్ పురపాలక పరిధి మున్సిపల్ కార్యాలయం చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. – శశిధర్, తెల్లాపూర్

✓ పూర్తిస్థాయి సిబ్బంది లేక ట్రాఫిక్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేయడం లేదు. అధ్యయనం చేస్తున్నాం.
– పవన్, సీఐ, ట్రాఫిక్ విభాగం రామచంద్రాపురం

? మియాపూర్ ఎఫ్‌సీఎల్ కాలనీ ప్రాంతంలో పలుచోట్ల చెత్త కుప్పలు పేరుకుపోయాయి. – సుబ్రహ్మణ్యం, మియాపూర్

✓ సిబ్బందికి ఆదేశాలిచ్చి చర్యలు తీసుకుంటాం.
– మోహన్‌రెడ్డి, ఉపకమిషనర్, శేరిలింగంపల్లి సర్కిల్



ఆదివారం.. ఆటవిడుపు

దసరా సెలవులు ముగుస్తుండటం, పైగా ఆదివారం కావడంతో మాదాపూర్ దుర్గంచెరువు పార్కుకు సందర్శకులు బారులు తీరారు. పలువురు కుటుంబ సమేతంగా తరలివచ్చి రోజంతా ఉల్లాసంగా గడిపారు.

ఆకట్టుకుంటున్న చిత్తరువులు


చిత్రాన్ని తిలకిస్తున్న అంజు పొద్దారు, లక్ష్మి తదితరులు

మాదాపూర్, న్యూస్‌టుడే: దేశంలోని వివిధ నగరాలకు చెందిన 24 మంది చిత్రకారులు మలిచిన అందమైన చిత్తరువులు, శిల్పాలు మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కొలువుదీరాయి. రచయిత్రి అంజు పొద్దార్, ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె.లక్ష్మి ముఖ్యఅతిథులుగా విచ్చేసి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. చిత్రకారులు తమ మదిలోని భావాలను చూడముచ్చటగా ఆవిష్కరించారు. ప్రకృతి అందాలు, దేవతామూర్తుల చిత్రాలు, చారిత్రక కట్టడాలు ఇలా విభిన్న అంశాలను కళాకృతుల్లో ప్రతిబింబింపజేశారు. ఈ నెల 16 వరకు ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు.

కూడలి మూసి.. పార్కింగ్‌కు దారిచ్చి

ఐటీ కారిడర్‌లకు వెళ్లే కీలక దారిలోని రాయదుర్గం బయో డైవర్సిటీ పార్కు కూడలి మూసివేతతో ఆ ప్రాంతం పార్కింగ్ స్థలంగా మారింది. ఈ కూడలి మీదుగా.. మెహిదీపట్నం వైపు నుంచి మాదాపూర్, మరోవైపు గచ్చిబౌలి నుంచి మెహిదీపట్నం, మాదాపూర్ నుంచి గచ్చిబౌలి వైపునకూ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మూడు వైపుల నుంచి వాహనాలు ఒక్కసారిగా చేరుతుండడంతో ట్రాఫిక్ జాం అవుతోంది. గచ్చిబౌలి నుంచి మెహిదీపట్నం వైపునకు వాహనాలు రాకుండా సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేసి కూడలి మూసివేశారు. మెహిదీపట్నం వైపు వెళ్లేందుకు బయోడైవర్సిటీ లెవెల్ 1 వంతెన అందుబాటులోకి వచ్చింది. దిమ్మెలు ఉంచిన చోట నడిరోడ్డుపై వాహనాలు పార్క్ చేస్తున్నారు. మూసివేతతో గచ్చిబౌలి నుంచి మెహిదీపట్నం వైపునకు ఆర్టీసీ బస్సులు వచ్చే పరిస్థితి లేక బస్టాపులు అలంకారప్రాయంగా మారాయి. – న్యూస్‌టుడే, రాయదుర్గం


పార్కింగ్ స్థలం కాదు.. ఇది రాయదుర్గం బయోడైవర్సిటీ చౌరస్తా

జన్మదిన శుభాకాంక్షలు

మా ఆత్మీయులు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ నార్నే శ్రీనివాసరావు గార్కి జన్మదిన శుభాకాంక్షలు.

అధ్యక్షులు: పి.రత్నప్రసాద్
వైస్ ప్రెసిడెంట్: యం.బాబురావు
జనరల్ సెక్రటరీ: యం.యాదిరెడ్డి
జాయింట్ సెక్రటరీ: సిహెచ్.వెంకట్రామిరెడ్డి
ట్రెజరర్: టి.మదన్‌మోహన్
ఆర్గనైజింగ్ సెక్రటరీ: వి.వెంకటరావు
ఆర్గనైజింగ్ సెక్రటరీ (స్పోర్ట్స్ & కల్చర్): యస్.రామనాథం
ఎగ్జిక్యూటివ్ మెంబర్స్: కె.యస్.ఆర్ చౌదరి, కె.బసవలింగయ్య, బి.శంకర్‌రావు, ఎ.ప్రకాష్

HMT SATHAVAHANA NAGAR WELFARE ASSOCIATION
(Regd.No.1611/1990)
Opp.KPHB Colony, HMT Sathavahana Nagar, Kukatpally, HYD.

జన్మదిన శుభాకాంక్షలు

అందరికీ అందుబాటులో వుంటూ డివిజన్ అభివృద్ధికి పాటుపడుతున్న శ్రీ నార్నే శ్రీనివాసరావు గార్కి జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ నార్నే శ్రీనివాసరావు గారు
కార్పొరేటర్, హైదర్‌నగర్ డివిజన్

ఆదిత్య నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్
ఆదిత్యనగర్ వాటర్ ట్యాంక్, జెఎన్‌టీయూ ఎదురుగా

జన్మదిన శుభాకాంక్షలు

మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషి నార్నె శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు

S.M. బాబు - అధ్యక్షులు
S. సంజీవరావు - ఉపాధ్యక్షులు
P. నాగేశ్వరరావు - కార్యదర్శి
ఆంజనేయ రాజు - కార్యదర్శి
S. శ్రీకాంత్ - కోశాధికారి
M. గోపాలకృష్ణ - సంయుక్త కార్యదర్శి
G. అంజయ్య - సంయుక్త కార్యదర్శి
G. మనోహర్ - అడ్వైజర్
T. శ్రీనివాసరావు - అడ్వైజర్
K. జనార్ధన్‌రెడ్డి - అడ్వైజర్

గౌ॥ శ్రీ నార్నె శ్రీనివాసరావు గారు
కార్పొరేటర్, హైదర్‌నగర్ డివిజన్

TULASINAGAR RESIDENTS WELFARE ASSOCIATION
Regd.No 1862/04
Beside HMT Hills, Opp.JNTU, Kukatpally, HYD-072

GENERAL NOTICE

This is to inform the general public that my client i.e., Vemulapalli Venkateswara Rao, S/o. Sri V. Sita Ramaiah, had previously executed a General Power of Attorney (G.P.A.) on Indian Non Judicial Hundred Rupees Stamp Paper bearing Certificate No. IN-AP26527273231456V dated 09.09.2023 in favour of Kandagatla Srinivas, S/o. Late Sri Yellaiah, with respect to the land admeasuring Ac. 8-13 Gts. or 40,293.00 Square Yards, situated in Survey No. 17 at Guttala Begumpet Village, Serilingampalli Mandal, Ranga Reddy District, Telangana State. This G.P.A. was granted for contesting O.S.No. 916 of 2022 before the Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy at Kukatpally, and further, to file a writ petition before the Hon'ble High Court of Telangana, To sign and Submit Police Complaints, submit Evidence and Necessary documents before the SHO Madhapur, Deputy Commissioner of Police and Commissioner of Police office of Cyberabad and further to safeguard the physical possession of the said land.

Please be advised that the aforementioned G.P.A. dated 09.09.2023 has now been cancelled by me. Consequently, from the date of this notice, Kandagatla Srinivas, S/o. Late Sri Yellaiah, no longer holds any rights or interest to deal with the said property i.e., land admeasuring Ac. 8-13 Gts. in Survey No. 17, Guttala Begumpet Village, Serilingampally Mandal, Ranga Reddy District, Telangana State.

SCHEDULE OF PROPERTY

All that the parcel of open land of an extent of Ac. 8-13 Gts. or 40,293 Sq.Yds in Sy.No. 17, Guttala Begumpet Village, Serilingampally Mandal, Ranga Reddy District, Telangana State and bounded as follows:

NORTH: Land in Sy.No. 16, **SOUTH:** Part of Land in Sy.No.35/1, **EAST:** Part of Land in Sy.No. 63, **WEST:** Land in Sy.No. 18 & 19

Sd/- **ROHIT PUTTAKOTA (Adv)**
O/o 31/B, First Floor, Water Tank Lane, Near Shenoy Nursing Home, East Marredpally, Secunderabad-26.

వివాహం ఆలస్యమవుతుందని యువకుడి బలవన్మరణం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ఓ యువకుడు పెళ్లి ఆలస్యం అవుతుందని మనస్తాపంతో వాట్సప్‌లో స్టేటస్ పెట్టి ఆత్మహత్య చేసుకున్న ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం. . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు గ్రామానికి నాగమణి పదేళ్ల క్రితం భర్త నుంచి విడిపోయింది. పటాన్‌చెరు రామమందిర్ రహదారిలో కుమారుడు ఫణివర్మ(29)తో కలిసి ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. తన కుమారుడు ఫణివర్మ చుట్టాల అమ్మాయిని ప్రేమించడంతో వారి తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్లి కుదిర్చింది. ఏడాది తర్వాత వివాహం చేద్దామని అందరూ అనుకున్నారు. దీనికి మనస్తాపం చెందిన ఫణివర్మ ఈనెల 12న తల్లి ఉద్యోగానికి వెళ్లిన సమయంలో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వాట్సప్ స్టేటస్‌లో పెట్టి ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. లోపల గడియపెట్టుకుని ఉండటంతో వెనక నుంచి లోపలికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. తల్లి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: బీటెక్ విద్యార్థి బైక్‌పై వెళుతూ అదుపుతప్పి కిందపడి తీవ్రగాయాలై మృతిచెందిన ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై వెంకటరెడ్డి వివరాల ప్రకారం.. రామచంద్రాపురం బొంబాయి కాలనీకి చెందిన భెల్ గుత్తేదారు భూపాల్ తన కుటుంబంతో కలిసి ఈనెల 12న దసరాను పురస్కరించుకుని స్వగ్రామమైన పటాన్‌చెరు మండలం చినకంజర్ల గ్రామానికి వెళ్లారు. బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అతడి కుమారుడు జశ్వంత్ (19) శనివారం సాయంత్రం బుల్లెట్ వాహనంపై నానమ్మ, పెదనాన్నలను కలిసి వస్తానని చెప్పి రామచంద్రాపురానికి వెళ్లాడు. అక్కడ నుంచి బంధువు రోషన్‌కు చెందిన ద్విచక్రవాహనాన్ని తీసుకుని చినకంజర్ల వెళుతున్నానని చెప్పి బయలుదేరాడు. రోషన్, అతడి స్నేహితుడు నరేష్‌కుమార్‌లు కలిసి దారిలో ముత్తంగి స్వీట్‌హోట్ వద్ద టీ తాగేందుకు వస్తున్నామని.. బుల్లెట్ తీసుకుని వస్తున్నామని, బైక్ తిరిగి ఇద్దువు గాని అని చెప్పారు. జశ్వంత్ అక్కడకు రాకపోవడంతో ఎదురుచూసి తిరిగి వెళ్లిపోయారు. తెల్లవారు జామున పోచారం గ్రామ శివారులో జశ్వంత్ బైక్‌పై నుంచి అదుపుతప్పి పడి చనిపోయి ఉండటాన్ని గుర్తించారు. అతడి తండ్రి భూపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని వ్యక్తి మద్యం తాగి చనిపోయిన ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పటాన్‌చెరు మండలం ఐనోల్ గ్రామానికి చెందిన మహిపాల్ (55) దాదాపు 14 సంవత్సరాలుగా మతిస్థిమితం లేకుండా ఉండేవాడు. అప్పుడప్పుడు పటాన్‌చెరు కిందబస్తీలో ఉన్న వాళ్ల అమ్మ ఇంటికి వచ్చి వెళుతుండేవాడు. మతిస్థిమితం లేక తిరుగుతూ భిక్షాటన చేసుకుని మద్యం తాగుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం పటాన్‌చెరు శివారులో రహదారి పక్కన పడి ఉన్నాడు. కుటుంబ సభ్యులు చూసి అతడిని పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషి శ్రీ నార్నె శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు

గౌ॥ శ్రీ నార్నె శ్రీనివాసరావు గారు
కార్పొరేటర్, హైదర్‌నగర్ డివిజన్

KSR మూర్తి - అధ్యక్షులు
S. వెంకటేశ్వర్లు - చీఫ్ వైస్ ప్రెసిడెంట్
K. చక్రపాణి - ఉపాధ్యక్షులు
S. గోపిచంద్ - కార్యదర్శి
S. శ్రావణ్ కుమార్ - సంయుక్త కార్యదర్శి
N. రామచంద్రారెడ్డి - కార్యనిర్వాహక కార్యదర్శి
P. ప్రసాద్ - ట్రెజరర్

HMT HILLS RESIDENTS WELFARE ASSOCIATION
Regd No.1468/90, HMT HILLS COLONY, OPP: JNTUC, KUKATPALLY, HYD

(c) eenadu

కుత్బుల్లాపూర్



సభ్యుడిని సత్కరిస్తున్న శ్రీశైలంగౌడ్

మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం

షాపూర్‌నగర్: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ ఛైర్మన్‌గా నర్సింహులు, వైస్ ఛైర్మన్‌గా గుల్‌గోత్‌నాయక్, సభ్యులుగా వై.విజయ, వై.నాగేశ్వర్, టి.బిక్షపతి, కొలన్‌మాధవరెడ్డి, ఇ.స్వేత, డి.శివశంకర్, ఎ.పూర్ణచంద్ర, నాగిళ్ల బాల్‌రెడ్డి, బి.వేణుగోపాల్, ఆర్.రాజు, పి.శ్రీనివాస్, జి.వినోద్‌లతోపాటు దూలపల్లి పీఏసీఎస్ ఛైర్మన్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఛైర్మన్, సభ్యులు నియమితులయ్యారు. వారు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను కలిశారు.

ఆదమరిస్తే.. అపాయం

జీడిమెట్ల సుచిత్ర కూడలి వెంకటేశ్వరనగర్ నాయకి స్కూల్‌కు వెళ్లే దారిలో మ్యాన్‌హోల్ మూత పగిలింది. రాత్రి వేళల్లో దాన్ని గమనించని ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి మ్యానుహోల్ కొత్త మూత బిగించాలని స్థానికులు కోరుతున్నారు
–న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్



సాయిబాబా మరణం బాధాకరం



జగద్గిరిగుట్టలో నివాళులు అర్పిస్తున్న సీపీఐ నేతలు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: మానవ హక్కుల కార్యకర్త, డిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, వికలాంగుడైన సాయిబాబా మరణం బాధాకరమని సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. షాపూర్‌నగర్‌లో సాయిబాబా మృతికి సంతాపం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కమిటీ నాయకులు అంజయ్య, సత్యం, స్వాతి, దేవదానం, శంకర్, జకీర్ పాల్గొన్నారు.

షాపూర్‌నగర్: ప్రొఫెసర్ సాయిబాబా మృతికి భాజపా ప్రభుత్వం బాధ్యత వహించాలని సీపీఐ మండల కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్ చేశారు. జగద్గిరిగుట్టలో సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదకుటుంబంలో పుట్టిన ఆయన ప్రొఫెసర్‌గా ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేశారని, రైతుకూలీ మహాసభలను నిర్వహించారని గుర్తు చేశారు. తప్పుడు అభియోగాలతో అతడిని జైలుకు పంపి మానసికంగా హింసించారని పేర్కొన్నారు. నాయకులు హరినాథ్, బాబు, వెంకట్, దక్షిణమూర్తి, సోమన్న, ప్రభాకర్, సుందర్ పాల్గొన్నారు.

రహదారులు అధ్వానం.. వాహనదారులకు కష్టం

నిర్మించిన కొన్ని నెలలకే దెబ్బతిన్న రోడ్లు



మల్లంపేటలో దారిపై గుంతలు



బౌరంపేటలో కంకర తేలి..

దుండిగల్, న్యూస్‌టుడే: రహదారుల నిర్మాణంతోనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుంది. నిధులు వెచ్చించి నిర్మించిన, నిర్మాణంలో ఉన్న రోడ్లు కొన్ని నెలలకే గుంతలు పడి ధ్వంసమవుతున్నాయి. దుండిగల్ పురపాలికలోని బౌరంపేట బొడ్రాయి నుంచి బాచుపల్లి వీఎన్‌ఆర్ విజ్ఞాన్ జ్యోతి రోడ్డు అధ్వానంగా మారింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మల్లంపేట ప్రధాన రహదారిలోనూ గుంతలు పడ్డాయి. రోడ్లను నిర్మించిన కొన్ని నెలలకే ఇలా మారడంతో స్థానికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వాహనాల రాకపోకలకు ఇబ్బందులు..

బాచుపల్లి చౌరస్తా నుంచి మల్లంపేట, శంభీపూర్ మీదుగా బౌరంపేట బొడ్రాయి వరకు హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో రహదారి విస్తరణ చేపట్టారు. ప్రస్తుతం రహదారి నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. మల్లంపేట యూనియన్ బ్యాంక్ వద్ద కొంత భాగం గుంతలు పడి రోడ్డు ధ్వంసమైంది. పనులు పూర్తికాకముందే రోడ్డు ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకలకు ఇబ్బంతులు తలెత్తుతున్నాయి. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గంలో ఈ పరిస్థితి నెలకొనడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. బౌరంపేట బొడ్రాయి నుంచి బాచుపల్లి వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాల వరకు గత సంవత్సరం సుమారు రూ.60 లక్షలతో రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం రోడ్డుపై మూడు చోట్ల గుంతలు పడ్డాయి. ఆ రోడ్డు చివర పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రహదారులు కొద్ది రోజులకే ధ్వంసం కావడంతో స్థానికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపించారు.

మరమ్మతులు చేయిస్తాం: సత్యనారాయణ, కమిషనర్, దుండిగల్ పురపాలిక

హెచ్‌ఎండీఏ అధికారులతో మాట్లాడి మల్లంపేట వద్ద ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. బౌరంపేట రోడ్డుకు సైతం త్వరలో మరమ్మతులు చేయించి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

కుత్బుల్లాపూర్ - 80085 73403, దుండిగల్ - 80085 73410
షాపూర్‌నగర్: 8008573404, పేట్‌బషీరాబాద్: 8008573405
నిజాంపేట: 8008573423, జీడిమెట్ల: 8008574405

న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్

? రాజీవ్‌గాంధీనగర్ ప్రధాన రహదారిలో శ్మశాన వాటిక పక్కన చెత్త పేరుకుపోయింది. తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. – కృష్ణకౌశిక్, స్కందానగర్

✓ పారిశుద్ధ సిబ్బందిని పంపించి చెత్త తొలగింపజేస్తాం.
– మమత, వైద్యాధికారి గాజుల రామారం సర్కిల్

? సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ ఎదురుగా ప్రధాన రహదారిలో మ్యాన్‌హోల్ మూత సగం తెరచి ఉంచడం వల్ల రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మ్యాన్‌హోల్ మూతను సక్రమంగా అమర్చేలా చర్యలు తీసుకుంటా. – రాజ్యలక్ష్మి, హనుమాన్‌నగర్

✓ సమస్యను మెట్రో వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– తిరుపతి, ఇన్‌ఛార్జి ఏఈ, సూరారం డివిజన్

కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ

దుండిగల్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో భారాస వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిశారు. దసరాశుభాకాంక్షలు తెలిపారు.



మాజీ మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



రాజరాజేశ్వరిగా చిత్తారమ్మ



మాణిక్యనగర్‌లో జమ్మి చెట్టుకు ఎమ్మెల్యే వివేకానంద్ పూజలు



గండిమైసమ్మ కూడలి కృష్ణానగర్‌లో..



కుత్బుల్లాపూర్‌లో పావురాలను ఎగురవేస్తున్న ప్రతాప్, విశాల్

శమీ పూజ.. రావణ దహనం



గాంధీనగర్‌లో ..





శంభీపూర్‌లో జమ్మి పూజలో కౌన్సిలర్ కృష్ణ, స్థానికులు

దూలపల్లిలో జాతీయ జెండా ఎగరవేస్తున్న స్థానికులు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా శనివారం అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. చిత్తారమ్మదేవాలయంలో శనివారం భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయప్రాంగణంలో జరిగిన శమీపూజలో పాల్గొన్నారు. వాహనాల పూజకు భక్తులు క్యూకట్టడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. బస్తీల కూడళ్లలో అమ్మవారిని మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.

చెడుపై విజయానికి ప్రతీక దసరా

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్యనగర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని జమ్మిచెట్టుకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండగ అని అన్నారు. పద్మానగర్, చింతల్, అంబేడ్కర్‌నగర్, రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఆదర్శనగర్, రంగారెడ్డినగర్, గాంధీనగర్, గురుమూర్తినగర్‌లలో జరిగిన శమీపూజలకు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీగా తరలి వచ్చారు. నిర్వహకులు నాటిన జమ్మి చెట్టు కొమ్మల నుంచి ఆకులను తెంచుకుని పరస్పరం పంచుకుని దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

షాపూర్‌నగర్, దుండిగల్: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే వివేకానంద్ ప్రత్యేక పూజలు చేశారు. దేవమ్మబస్తీ, సంజయ్‌పురికాలనీ, రాజస్థానీ మార్వాడీ మిత్రమండలి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలు ముగింపు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

పేట్‌బషీరాబాద్: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని నివాసంలో ఆయుధ, వాహన పూజలు చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, భారాస నేతలు, పలు సంక్షేమ సంఘాల నేతలు ఎమ్మెల్యేను ఆయన నివాసం, క్యాంపు కార్యాలయంలో కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్, యువనేస్తం పౌండేషన్ వ్యవస్థాపకులు కె.పి.విశాల్, రామాంజనేయ యువజన సంఘం నేతలు పాల్గొన్నారు. వారు గాలిలోకి పావురాలను ఎగుర వేసి ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం జమ్మిచెట్టుకు పూజ చేశారు. కొంపల్లిలో 40 అడుగుల ఎత్తైన రావణుడి ప్రతిమను మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ బాణం సంధించి కాల్చారు. ఎన్సీఎల్ కాలనీ సౌత్‌లో శ్రీవారి కల్యాణం నిర్వహించారు. భూమిరెడ్డినగర్‌లో నిర్వహించిన దుర్గామాత శోభాయాత్రలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొన్నారు.

షాపూర్‌నగర్: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఆయన గాజులరామారంలోని చిత్తారమ్మదేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో శమీ పూజ చేసి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



రావినారాయణరెడ్డినగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



కొంపల్లిలో రావణ దహనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, గ్రామస్థులు



బౌరంపేట కీర్తి హోమ్స్‌లో ..



ఎన్సీఎల్‌కాలనీ సౌత్‌లో శ్రీవారి కల్యాణం



దుర్గాఎస్టేట్స్‌లోని దుర్గాదేవి అలంకరణ..



దూలపల్లిలో ఉత్సవమూర్తుల విగ్రహాల ఊరేగింపు



దూలపల్లిలో..

కొత్తవి బిగించారు.. పాతవి తొలగించలేదు



కొంపల్లి సెంట్రల్ పార్కులో ఒకేచోట స్తంభాలు

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: విద్యుత్తు అధికారులు గతంలో 8 మీటర్ల స్తంభాలను మాత్రమే వినియోగించేవారు. ఎత్తు తగ్గడం వల్ల ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికితోడు కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్తంభాలు పనికి రాకుండాపోయి ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఈ నేపథ్యంలో విద్యుత్తు అధికారులు 8 మీటర్ల ఎత్తు ఉన్న పురాతన స్తంభాలు తొలగించి. వాటి స్థానంలో 9.1 మీటర్ల ఎత్తున్న పోల్స్‌ను చాలా చోట్ల ఏర్పాటు చేశారు. గుత్తేదారు కొత్తవి ఏర్పాటు చేసి పాతవి తొలగించకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కుత్బుల్లాపూర్ ఏడీఈ కార్యాలయం పరిధిలోని హెచ్ఎంటీ, పేట్‌బషీరాబాద్, కొంపల్లి సెక్షన్ల పరిధిలో చాలా చోట్ల రెండేసి విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. విద్యుత్తు ఉన్నతాధికారులు స్పందించి పాత స్తంభాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై కొంపల్లి సెక్షన్ ఏఈ వినాయక్ రాథోడ్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా తన దృష్టికి రాలేదన్నారు. ఒక్కోచోట రెండేసి ఉంటే పాత స్తంభాన్ని తొలగిస్తామన్నారు.

సంప్రదాయాల పరిరక్షణకు యువత కృషి చేయాలి



అహోబిల మఠంలో జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి

విద్యానగర్, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు సేవాభావాన్నీ యువత అలవర్చుకోవాలని బిహార్ రాష్ట్ర మాజీ చీఫ్ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కోరారు. దసరా పండగను పురస్కరించుకుని బాగ్ అంబర్‌పేట డీడీ కాలనీలోని అహోబిల మఠంలో శనివారం జరిగిన జమ్మి పూజలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

● జమ్మి పూజలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పద్మ దంపతులతోపాటు కార్పొరేటర్ బి.పద్మ, మాజీ కార్పొరేటర్లు వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, కె.పద్మావతి, నేతలు పి.గోవర్ధన్‌రెడ్డి, పాండురంగయ్య, రమేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చంద్రమోహన్, రమేశ్‌నాయక్, ఆర్.రాంరెడ్డి, మల్కిరెడ్డి మల్లారెడ్డి, అచ్చిని రమేశ్‌లు కూడా పాల్గొన్నారు.

పద్య నాటకోత్సవాలు 14 నుంచి

గాంధీనగర్: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్య నాటకోత్సవాలను జరుపుతున్నామని నిర్వాహకులు లోకం కృష్ణయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలోభాగంగా ఈ నెల 14న ద్వారక మయసభల ఘట్టం, 15న చింతామణి భవానీశంకరుల ప్రణయ సన్నివేశం, 16న యుద్ధం తథ్యం నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు. సంబంధిత కార్యక్రమాలు ఆయా రోజుల్లో సాయంత్రం 5 గంటల నుంచి త్యాగరాయ గానసభలో ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపికచేసిన పలువురు ప్రముఖులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని వివరించారు.

శ్రీకోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: జవహర్‌నగర్ బాలాజీనగర్‌లో శ్రీకోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేందర్‌యాదవ్, శంకర్, వెంకటేష్, మీనాక్షీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య విద్యుత్తు స్తంభాలు



జగద్గిరిగుట్ట డివిజన్ మఖ్దూం నగర్‌లో పోల్

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: ఇళ్ల మధ్య విద్యుత్తు స్తంభాలు ఉండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మఖ్దూం నగర్, సూరారం డివిజన్ పరిధిలోని కళావతినగర్‌లో స్థానికులు విద్యుత్తు స్తంభాల వరకు స్థలాలను కలిపి ఇళ్లను నిర్మించారు. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడంలేదు. ఇళ్ల ముందు రోడ్లపైకి బాల్కనీలను నిర్మించుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వాపోయారు.

పనులు ప్రారంభించి.. మధ్యలో నిలిపివేసి

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: జీడిమెట్ల డివిజన్ భోళాశంకర్‌నగర్ నుంచి వెంకన్నహిల్స్ నగర్‌కు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణ పనులను ఆరు నెలల క్రితం ప్రారంభించారు. స్థానికులు అభ్యంతరం తెలుపడంతో పనులు నిలిచిపోయాయి. ఇంజినీరింగ్ అధికారులు కల్వర్టు నిర్మాణ ప్రతిపాదనలు సక్రమంగా లేవని స్థానికులు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన కాలనీ అసోసియేషన్ నేతలు ఇటీవల కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహను కలిసి కల్వర్టు ఎత్తు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కల్వర్టు ఎత్తు నాలుగు అడుగులు పెంచాలని కోరారు. ఎత్తు పెంచడం వల్ల నీరు సాఫీగా వెళుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పనులు నిలిచిపోవడం వల్ల ఇరువైపుల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో చుట్టూ ఉన్న కాలనీలకు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కల్వర్టు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




భోళాశంకర్‌నగర్ నుంచి వెంకన్నహిల్స్ వెళ్లే దారిలో..

కల్వర్టు రీడిజైన్ చేశాం: మహదేవ్ అనురాగ్, ఏఈ, జీడిమెట్ల డివిజన్

స్థానికుల అభిప్రాయం మేరకు కల్వర్టు రీడిజైన్ చేశాం. వారం రోజుల్లో పనులు చేపడతాం.







(c) eenadu